
www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 17 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ మాఘ బహుళ అష్టమి
13-19 ఫిబ్రవరి 2023
వెల : ₹15/-



## 2023-24 బడ్జెట్:
# 'సప్త'పథం.. ప్రగతి రథం...




కళాతపస్వి



గాత్ర మనస్వి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు.. చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.




## రండి..
## జాతీయభావాల వేదిక
## జాగృతి చందాదారులుగా
## చేరుదాం.. చేర్పిద్దాం!

### పాఠకులకు విజ్ఞప్తి!

75 ఏళ్ల జాగృతి జాతీయభావ జైత్రయాత్రలో మీరందిస్తున్న సహకారం మాకెంతో అమూల్యమైనది. పత్రిక విస్తరణలోనూ మీ పాత్ర మరువలేనిది.

75 ఏళ్ల ఈ ప్రయాణంలో ఎన్ని ఒడిదుడుకులు, కష్టాలు ఎదురైనా ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా, హిందూ సంస్కృతీ, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ జాతీయభావాలే పరమావధిగా నిత్యనూతనంగా మిమ్మల్ని వారం వారం పలకరిస్తోంది, జాగృతి.

ఈ ఏడాది వజ్రోత్సవాల సందర్భంగా జాగృతిని మరింత మందికి చేరువ చేయాలని భావించి అనేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా తెలంగాణలో ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మీ సహకారమే మాకు కీలకం.

మీ అమూల్యమైన సమయాన్ని జాగృతి కోసం కొంత కేటాయించి, మీ మిత్రులు, బంధువులు, తెలిసిన వారందరికీ జాగృతిని పరిచయం చేసి, వారిని చందాదారులుగా చేర్పిస్తారని,ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకుంటారని ఆశిస్తూ...

సర్క్యులేషన్ మేనేజర్
సెల్: 9959997013


**జాగృతి చందాను ఆన్‌లైన్‌లో పంపుటకు కిందనున్న క్యు.ఆర్. కోడ్‌లను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి.. లేదా లింక్ ద్వారా చందా చెల్లించండి!**

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com



రాష్ట్ర ప్రజలకు,
బిజెపి నాయకులకు, కార్యకర్తలకు
మహా శివరాత్రి
శుభాకాంక్షలు
అర్వింద్ ధర్మపురి
( పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్)

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్

**అ**రుణాచల్‌ప్రదేశ్‌లో భారత ప్రభుత్వం తరపున ఎవరు అడుగుపెట్టినా ‘ఉల్లంఘన’ అంటూ గగ్గోలు పెట్టడం చైనా నేతలకు రివాజే. టిబెట్ బౌద్ధుల గురించీ, వారి హక్కుల గురించీ ఎవరు నోరెత్తడానికి యత్నించినా శివాలెత్తిపోవడం కూడా ఆ పొరుగుదేశం మాటలలో మనం లెక్కలేనన్ని పర్యాయాలు చూశాం. మరి, అమెరికా నెత్తిమీద, అందునా రక్షణ వ్యవహారాలు, వాటి రహస్యాలు దండిగా ఉండే ప్రాంతాల మీద ‘చైనా బుడగ’ షికారుకొస్తే ఆ దేశం చేతులు కట్టుకుని కూర్చుంటుందా? కూర్చోవాలన్నదే తెంపరి, తుంటరి చైనా సిద్ధాంతం. అలా మహాకుడ్యం మీదుగా అమెరికాకీ, ఎలాగూ ఇంతదూరం వచ్చాం కదా అని ఇంకాస్త దూరంలోని కెనడాకు వెళ్లివచ్చిన చైనా ఎయిర్‌షిప్‌ను ఫిబ్రవరి 4న ఫైటర్ జెట్ ఎఫ్ 22తో అమెరికా కూల్చివేసింది. అట్లాంటిక్ సాగరతీరంలో మర్టల్ బీచ్‌లో పది కిలోమీటర్ల మేర ఆ ఎయిర్‌షిప్ శకలాలు పడ్డాయి. వీటితో వచ్చే ప్రమాదం ఏదీ లేదని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు గానీ, అసలే ఉప్పూ నిప్పూలా ఉన్న అమెరికా, చైనా సంబంధాలు బుడగ పేలుడుతో మరింత క్షీణించి, ప్రపంచం నెత్తిన కొత్త తంపులు తేవచ్చునని రక్షణ వ్యవహారాల నిపుణులు మాత్రం కలత పడుతున్నారు.

దక్షిణ చైనా సాగరాల మీద సర్వాధిపత్యం కోసం చైనా ఎలా వీర విహారం చేస్తున్నదో ప్రపంచానికి తెలుసు. భారతదేశం చుట్టూ ఉన్న చిన్న చిన్న దేశాలనే కాకుండా, కొన్ని ఆఫ్రికా దేశాలను కూడా కబళించాలన్న యత్నం చైనా ప్రతి అడుగులోను కనిపిస్తుంది. ఈ వ్యూహంలో చైనా పోకడలు చూస్తే మన గ్రామీణ ప్రాంత వడ్డీవ్యాపారులు కూడా నిర్ఘాంతపోవలసిందే. దానికే కమ్యూనిజమని ముద్దు పేరు. వీటి తరువాత తాజాగా గగనమంతా తనదేనన్నట్టు డ్రాగన్ హుంకరిస్తున్నది. నిజానికి ఈ బెలూన్ గొడవ వివాదం తాజా అంశం కాదు. కొన్ని రోజులుగా గాలిపోసుకుంటున్నదే. ఇది చైనా మా దేశం మీదకు పంపిన నిఘా బెలూన్ అంటున్నది అమెరికా. అదేంకాదు, పర్యావరణపు కుశలం కనుక్కోవడానికి విడిచిపెట్టామే తప్ప, దురుద్దేశమే లేదని చైనా వాదిస్తోంది. ఒక వాదన వినిపించడంతోనే ఆగిపోతే అది చైనా

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ మాఘ బహుళ అష్టమి**


### లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
**2023-24 బడ్జెట్:**
**‘సప్త’పథం.. ప్రగతి రథం..**
6లో



ధారావాహిక నవల
**వరాహమిహిర**
- పాలంకి సత్య
8
20లో



జాతీయం
**ప్రతిపక్షాల రహస్య ఎజెండా అదేనా?**
34లో

# జాగృతి

## సంపాదకీయం

# చైనా 'బుడగ'

ఇది గింగిర్లు కొట్టాలని సరదా పడడం వింతేమరి! ఇంతదూరం వచ్చింది కాబట్టే మేం దాన్ని ధ్వంసం చేశామని అమెరికా చెప్పింది. అది గగనతలంలో కనిపించిన సంగతి తెలియగానే, వీలైనంత త్వరలో కూల్చేయమని అధ్యక్షుడు జో బైడెన్ ఆలస్యం లేకుండా ఆదేశాలు ఇచ్చేశారు. కానీ దాన్ని అలా పేల్చేస్తే, అది కాస్తా జనావాసాల మీద పడితే కొత్త సమస్య ఎదురుకావచ్చునని ఆలోచించిన నిపుణులు సముద్రం మీదకి చేరాక తపీమనిపించేశారు. అయినా ఇదేం విడ్డూరం? వాతావరణం మీద పరిశోధన అంటే గోడ వెనకాల, స్వదేశంలో చేసుకోవాలి కానీ, అమెరికా మీద, కెనడా మీద షిప్‌ని బలాదూర్ తిప్పడమేమిటి? అక్కడి వాతావరణంతో చైనాకు ఏం పని? మీ దేశంలో వాతావరణం గురించి తెలుసుకోవాలని మాక్కూడా ఉబలాటంగా ఉంది అంటూ ఇతర దేశాలు ఇలా ఎయిర్‌షిప్‌లని అచ్చోసి వదిలేస్తే చైనా అనే దేశం ఊరుకుంటుందా? ఎందుకవుతుంది? దీనికి గుణపాఠం నేర్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉండమని అమెరికా మీద రంకెలు వేసింది.

బెలూన్ లేదా బుడగ అంటే ఏదో ప్రాచీనకాలపు ఇత్తడి గుండిగ అంత ఉంటుందని అనుకోవద్దు. దీని పరిమాణం అక్షరాల మూడు బస్సులంత. జనవరి 28న అలాస్కాలోని అలుషన్ దీవులలో, అంటే అమెరికా గగనతల రక్షణ జోన్‌లో చొరబడింది. 30వ తేదీన కెనడా వెళ్లి, మళ్లీ తిరిగివచ్చేసింది. కరోనా లాగే ఈ ఎయిర్‌షిప్ కూడా గోడ దాటాక చైనా మాటను లెక్క చేయలేదు కాబోలు. సున్నితమైన సైనిక స్థావరాలు, అణు క్షిపణులను భద్రపరిచిన మోంటానాపైననే పర్యావరణం, దాని పరిరక్షణ చైనా ఆశయాలే అయితే, సెన్సార్ల కన్నుకూడా కప్పేటంత సాంకేతిక సామర్థ్యం దీనిలో ఎందుకు పొదిగినట్టు అన్న ప్రశ్న కూడా వచ్చింది. ఇది అమెరికాలో అలా సెన్సార్ల బారిన పడకుండా దూరి కూర్చుంది. దీనిని నిఘా వ్యవహారాల కోసమే ఉపయోగించినట్టు తేలితే, దానినీ దాని పరిశోధనలనీ శాస్త్రరంగ పరిధిలో, ప్రయోగదృష్టితో చూడడం సాధ్యం కాదని నిపుణులూ తేల్చారు.

ఇక్కడ అమెరికా వారి వైఖరి కూడా శంకించే తీరులోనే ఉంది. 2022 సంవత్సరంలో ఇలాంటి బెలూన్ ఆకృతులు 163 వరకు ప్రపంచ వ్యాప్తంగా కనిపించాయని అమెరికా రక్షణ వ్యవహారాల కేంద్రం పెంటగాన్ వెల్లడించింది. ఆ సంవత్సరమే జపాన్‌లోను, మన అండమాన్ నికోబార్ దీవుల మీద కూడా ఇలాంటి బెలూన్లు చక్కర్లు కొట్టిన సంగతి కూడా చెప్పింది. అప్పుడేమీ చప్పుడు చేయని అమెరికా, తన దేశం మీద బెలూన్ ఎగిరేసరికి అది ప్రపంచ సమస్యగా చూడడం, చిత్రించడం ఏమిటో! అండమాన్ నికోబార్ దీవులు వ్యూహాత్మకంగా భారత్‌కు ఎంత కీలకమో అమెరికాకు తెలియనదీ కాదు. ఇంతకీ ఇతర దేశాల వ్యవహారాలను కూపీ లాగే పనికి బెలూన్లనే కాదు, నీటి అడుగు నుంచి మానవ రహితంగా నడిచే ప్రత్యేక వాహనాలను కూడా చైనా ఉపయోగించినట్టు ఇటీవలే బయటపడింది. 2019, 2020లోనే ఇండోనేసియా జాలర్లు కనుగొన్న వింత వాహనాలను బట్టి అది బయటపడింది. ఇలా నీళ్ల కింద ఉండి పనిచేసే ఒక వాహనం 2019లో మన తీరానికి వచ్చి చూసి వెళ్లిన సంగతీ బయటపడింది.

చైనా నేతల కుక్కతోక బుద్ధిని మార్చడం ఎవరి తరం? దేశమంతా కరోనాతో అతలాకుతలమవుతూ ఉంటే, లద్ధాక్‌లో ఆక్రమణలకు పూనుకున్న దేశమది. ఇప్పుడు విశ్వాన్ని కూడా అదే తీరులో వశం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. చాపకింద నీరులా భూగోళం కింద సాగిస్తున్న గూఢచర్యం గురించి ప్రపంచం ఆలోచించవలసిందే. గాలి నింపుకునేకొద్దీ బుడగ చేరుకొనేది విస్ఫోటన దశకే. ★

13 ఫిబ్రవరి 2023, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

**ప్రయాణం**

– గన్నవరపు నరసింహమూర్తి





| | | |
|---|---|---|
| బడ్జెట్ 2023-24: కొత్త పథకాల ఊసు లేదు.. (తెలంగాణ) | – | 14 |
| వైసీపీలో 'ట్యాపింగ్' చిచ్చు (ఆంధ్రప్రదేశ్) | – | 16 |
| మతమార్పిళ్లతో అస్థిరత (వేదిక) | – | 23 |
| ఆదిభిక్షువు.. అతి దయాళువు (ప్రత్యేక వ్యాసం) | – | 26 |
| కళాతపస్వి (నివాళి) | – | 28 |
| గాత్ర మనస్వి (మహిళ / నివాళి) | – | 32 |
| 'ఖో-ఖో'కు ఊతం! (క్రీడ) | – | 43 |
| 'రైటర్ పద్మభూషణ్' (సినిమా) | – | 50 |

# 2023-24 బడ్జెట్: 'సప్త'పథం..

'సప్తర్షి' పేరుతో ఏడు ప్రాధాన్యాంశాలతో భారత్‌ను హరిత నమూనా దేశంగా 'అమృత్‌కాల్'లోకి ప్రవేశింపజేసే లక్ష్యంతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న 2023-24 బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదే మొట్టమొదటి 'అమృత్‌కాల్' బడ్జెట్‌గా పేర్కొన్నారు. అమృత్‌కాల్ అంటే సాధికార, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ అని అర్థం. ఇంకా వివరంగా చెప్పాలంటే సాంకేతిక పరిజ్ఞానం చోదకశక్తిగా ప్రతిభ ఆధారిత, బలీయమైన ఆర్థికరంగమని చెప్పాలి. ఇందుకోసం 'సప్తర్షి' పేరుతో ఏడు అంశాలకు ప్రాధాన్యమివ్వడం గమనార్హం. అవి వరుసగా 1. సమ్మిళిత అభివృద్ధి, 2. చిట్టచివరి వారికి కూడా ప్రయోజనాలు అందేలా చూడటం, 3. యువజన శక్తి, 4. ఆర్థిక రంగం, 5. హరిత అభివృద్ధి, 6. సంభావ్యతలను వెలికి తీయడం, 7. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు. వీటితో పాటు భారత్‌ను అగ్రస్థానంలో నిలబెట్టడానికి ఈ బడ్జెట్ నాలుగు పరిణామాత్మక అవకాశాలను గుర్తించింది. మొదటిది స్వయంసహాయక గ్రూపులు (ఎస్‌హెచ్‌జీ)ల ద్వారా మహిళల్లో ఆర్థిక సాధికారత సాధన. రెండవది ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ (పీఎం వికాస్), మూడవది పర్యాటకాన్ని మిషన్‌మోడ్‌లో చేపట్టడం, నాల్గవది హరిత అభివృద్ధి.

2023-24 కేంద్ర బడ్జెట్ ప్రధానంగా 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' పేరుతో సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేసేవిధంగా రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లో 9 కోట్ల నల్లా కనెక్షన్లు అందించడం, పీఎం కిసాన్ కింద 11.4 కోట్ల మంది రైతులకు రూ. 2.2 లక్షల కోట్ల నగదు బదిలీ, పీఎంఎస్‌బీవై& పీఎంజేజేవై కింద రూ. 44.6 కోట్ల మేర బీమా సదుపాయం. రూ.47.8 కోట్ల పీఎం జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు, 102 కోట్ల మందికి 220 కొవిడ్ వ్యాక్సిన్‌ల అందజేత, ఉజ్వల పథకం కింద 9.6 కోట్ల ఎల్‌పీజీ కనెక్షన్ల అందజేత, ఎస్‌బీఎం కింద 11.7 కోట్ల కుటుంబాలకు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి.. ఇవన్నీ విజయవంతమైన నేపథ్యంలో ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధికే అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. ఇదే సమయంలో రైతులు, మహిళలు, యువత, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనుకబడిన వర్గాలు (ఓబీసీలు), దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఈ బడ్జెట్ విశిష్టత.

వీటితో పాటు జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఈశాన్య ప్రాంతాలకు ఈ బడ్జెట్‌లో సముచిత ప్రాధాన్యం లభించింది. మరో ముఖ్య విశేషమేంటంటే 2019లో తొలిసారిగా అమల్లోకి తెచ్చిన రెండు మార్గాల అభివృద్ధి వ్యూహానికి ఇందులో ప్రాధాన్యమివ్వడం. మొదటిది ప్రైవేటు రంగానికి తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం. రెండవది 'ప్రభుత్వ తక్కువ ప్రమేయంతో అధిక పాలన'కు దోహదం చెయ్యడం. అంటే పెట్టుబడి వ్యయాన్ని తగ్గించడంతో పాటు పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా మరింత ఆదాయాన్ని సమకూర్చుకోవడం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ, మౌలిక సదుపాయాలకు అత్యధిక కేటాయింపులు జరపడం పెట్టుబడులను ఆకర్షించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని తెలియజేస్తున్నది. దీంతోపాటు వ్యవసాయం, విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలు, కృత్రిమ మేధ, రైల్వేలకు ఈ బడ్జెట్ ఎంతో ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వానికి ఇంతటి దూరదృష్టి ఉండటం వల్లనే జనవరి 31న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక ప్రగతి 6 నుంచి 6.8% ఉండగలదని అంచనా వేసింది.



## ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడాన్ని ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో రాబోయే మూడేళ్ల కాలంలో దేశంలో కోటి మంది రైతులతో ఈ తరహా వ్యవసాయాన్ని నిర్వహింపచేయాలన్న లక్ష్యంలో భాగంగా పది వేల 'భారతీయ ప్రాకృతిక్ ఖేతీ బయో ఇన్‌పుట్' కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. వ్యవసాయ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వం 'అగ్రికల్చరల్ యాక్సిలరేటరీ ఫండ్'ను ఏర్పాటు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ యువ ఔత్సాహికులు 'అగ్రి-స్టార్టప్'లను నెలకొల్పేలా వారిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిధి ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న సంగతి తెలిసిందే. దీన్ని



# ప్రగతి రథం...

దృష్టిలో ఉంచుకొని 'శ్రీఅన్న' కార్యక్రమానికి భారత్‌ను గ్లోబల్ హబ్‌ను చేయాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌లోని 'భారత చిరుధాన్య పరిశోధనా సంస్థ' (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్)ను శ్రేష్ఠతా కేంద్రంగా మలిచేందుకు కేంద్రం తగిన చేయూతను ఇస్తుంది. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, చిరుధాన్యాల ఉత్పత్తికి సంబంధించిన మరిన్ని ఉత్తమ విధానాలను అనుసరించే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయడానికి కేంద్రం తోడ్పాటునిస్తుంది. సమ్మిళిత రైతు ప్రాధాన్య పరిష్కారాలను సాధించడంతో పాటు వ్యవసాయ-సాంకేతిక పరిశ్రమ, స్టార్టప్‌లకు మరింత దన్నునివ్వడమే ప్రధాన లక్ష్యంగా వ్యవసాయానికి డిజిటల్ మౌలిక సదుపాయాలను ఓపెన్ సోర్స్‌లు, నిజ ప్రమాణాలతో కల్పిస్తుంది. పశువుల పెంపకం, పాడిపరిశ్రమ రంగాలకు వ్యవసాయ రుణాలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం రూ.20 లక్షల కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనకు సంబంధించి రూ.6 వేల కోట్ల పెట్టుబడి లక్ష్యంతో ఒక ఉప-పథకాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానున్నది. ముఖ్యంగా మత్స్యకారులు, చేపల అమ్మకందార్లు, సూక్ష్మ,చిన్న సంస్థల కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం కల్పించడం ద్వారా విలువల సామర్థ్యాలతో పాటు మార్కెట్‌ను మరింత విస్తరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. దేశంలోని 63 వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను కంప్యూటరీకరించేందుకు రూ.2,516 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. 'సహకార్ సే సమృద్ధి' విజన్ కింద రైతులు తమ పంట ఉత్పత్తులను నిల్వచేసుకునేందుకు వీలుగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున వికేంద్రీకణ పద్ధతిలో వచ్చే ఐదేళ్ల కాలంలో కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తారు. ముఖ్యంగా సహకార సంఘాలు లేని గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. అయితే చాలాకాలంగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెర దించుతూ, వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ స్పష్టం చేయడం గమనార్హం.

సముద్ర తీర ప్రాంతాల్లో అడవుల విస్తీర్ణాన్ని పెంచే ప్రక్రియలో భాగంగా, మడ అడవుల వృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. ఎంజీఎన్ఆర్ఈజీఏ, 'కాంపా' నిధులను ఇందుకోసం వినియోగించడం ద్వారా ఆయా ప్రాంతాల వాసులకు జీవనోపాధి కల్పిస్తారు. తేమ నేలల పరిరక్షణ, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు 'అమృత్ ధరోహర్' పథకం కింద ప్రభుత్వం దేశవ్యాప్తంగా సూక్ష్మ రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల తయారీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది.

### మౌలిక సదుపాయాలకు పెద్దపీట

ఈసారి బడ్జెట్‌లో విశేషమేంటంటే ప్రభుత్వం మౌలిక సదుపాయాల కోసం రూ. 10 ట్రిలియన్లు ఖర్చు చేయనుండటం. నిజంగా ఇది తలలు పండిన ఆర్థికవేత్తలను కూడా ఆశ్చర్యపరచిన అంశం. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో మారిన ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిస్థితులు, చైనాలో కొవిడ్ విలయం, జీరో కొవిడ్ పాలసీ వల్ల కుప్పకూలిన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో.. భారత్ తన విశిష్ట విదేశాంగ విధానంతో ప్రపంచ రాజకీయ క్షేత్రంలో ఎంతో కీలక స్థానానికి ఎదిగింది. ఈ నేపథ్యంలో మౌలిక వసతుల కల్పనే విదేశీ పెట్టుబడులకు రాచబాట వేస్తాయన్న దృఢనిశ్చయానికి ప్రభుత్వం రావడమే ఈ రంగానికి అత్యధిక నిధులను కేటాయించడానికి ప్రధాన

కారణం. ఇప్పటికే ప్రైవేటు రంగ దిగ్గజాల నుంచి ఈ నిర్ణయానికి సానుకూలత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా లార్సెన్&టుబ్రో, సీమెన్స్, థర్మాక్స్, హెచ్‌సీసీ, టాటా సంస్థలు తమకు ఆర్డర్లు మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో మూలధన పెట్టుబడులను ఒక్కసారిగా పెంచడం వల్ల ఊపందుకునే డిమాండ్‌కు అనుగుణంగా ప్రైవేటు సంస్థలు తమ సామర్థ్యాలను పెంచుకోక తప్పదు. ఇప్పటికే ఆయా సంస్థల సామర్థ్య వినియోగ స్థాయి 75 శాతానికి చేరుకుంటుండగా, ప్రభుత్వ నిర్ణయం కారణంగా రైల్వేలు, మౌలిక సదుపాయాల రంగాల నుంచి డిమాండ్లు ఒక్కసారిగా పెరిగిపోతాయని ఆయా దిగ్గజ కంపెనీల నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సామర్థ్య వినియోగ స్థాయిని ప్రైవేటు రంగ సంస్థలు మరింత పెంచుకుంటేనే డిమాండ్‌ను తట్టుకోగలవు. సిమెంట్, స్టీలు, రైల్వే వ్యాగన్లు, ట్రక్కులు, ట్రాక్టర్ల డిమాండ్ పెరుగుతుందని అంచనా.

గత ఏడాది బడ్జెట్‌లో మౌలిక సదుపాయాలకు రూ. 7.5 ట్రిలియన్లు కేటాయించగా ఈసారి 30శాతం పెంచి రూ. 10 ట్రిలియన్లను ప్రభుత్వం ఈ రంగానికి కేటాయించడం అందరినీ ఆశ్చర్య పరచింది. గత ఏడాది ఈ రంగానికి కేటాయించిన రూ. 7.5 ట్రిలియన్లు అంతకుముందు ఏడాది కంటే 35% అధికం. ఈ పరిణామ క్రమాన్ని పరిశీలిస్తే ప్రభుత్వం మౌలిక వసతులకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నదీ అర్థమవుతుంది. అంతేకాదు ఈ రంగానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) పెరుగుదల గణనీయంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే మౌలిక సదుపాయాల కోసం తమ బడ్జెట్‌లో 20-25 శాతం కేటాయిస్తున్న వివిధ రాష్ట్రాల అభివృద్ధికి, కేంద్రం ఈసారి 30 శాతం అధిక నిధుల కేటాయింపు మరింత ఊతమివ్వగలదు.

### బడ్జెట్ ఆమోదానికి పార్లమెంట్‌లో ఆరు దశలు!

- బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం.
- బడ్జెట్‌పై సాధారణ చర్చ
- డిపార్ట్‌మెంటల్ కమిటీల స్క్రూటినీ
- డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై ఓటింగ్
- అప్రాప్రియేషన్ బిల్లు (వినియోగాధికారమిచ్చే చిత్తు చట్టం) ఆమోదం.
- ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం తెలపడం.

ఆర్థిక మంత్రిత్వశాఖ కింద పనిచేసే, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అఫైర్స్‌కు చెందిన బడ్జెట్ డివిజన్.. బడ్జెట్ తయారీకి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

**విద్యారంగానికి..**

విద్యారంగానికి 2023-24వ బడ్జెట్‌లో రూ. 1,12,899.47 కోట్లు కేటాయించారు. డిజిటల్ అభ్యసనానికి ప్రభుత్వం ఒక్కసారిగా ప్రాధాన్యం ఇవ్వడంతో వచ్చే ఏడాది ఈ దిశగా డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంటుందని నిపుణుల అభిప్రాయం. సమగ్ర శిక్షా అభియాన్, మధ్యాహ్న భోజన పథకానికి నిధులను పెంచారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0ను నిర్మలా సీతారామన్ ప్రకటిస్తూ ఈ పథకం కింద రాబోయే మూడేళ్ల కాలంలో దేశంలోని లక్షలాది యువతకు ఆధునిక కృత్రిమ మేధస్సు రంగంలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధిపై, ముఖ్యంగా పరిశ్రమలకు అవసరమైన కోర్సులను ప్రవేశపెట్టడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. కోడింగ్, కృత్రిమ మేధ, రోబోటిక్స్, మెకట్రానిక్స్, ఐఓటీ, 3డి ప్రింటింగ్, డ్రోన్స్, సాఫ్ట్ స్కిల్స్ వంటి అంశాల్లో యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు లభించేలా చేయాలన్నది లక్ష్యం. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో 30 స్కిల్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం నడుస్తున్న మూడు ప్రముఖ విద్యాసంస్థల్లో కృత్రిమ మేధకు సంబంధించిన కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

**రక్షణ, శాస్త్ర-సాంకేతిక రంగాలకు..**

2023-24 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగానికి రూ. 5.94 లక్షల కోట్లు కేటాయించారు. ఇది గత కేటాయింపులు (రూ. 5.25 లక్షల కోట్లు)




రాజ్యాంగంలోని 112వ అధికరణ కింద కేంద్ర ప్రభుత్వం ఏటా బడ్జెట్‌ను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860, ఫిబ్రవరి 18న స్కాటిష్ ఆర్థికవేత్త జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టాడు. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి బడ్జెట్‌ను 1947, నవంబర్ 26న అప్పటి ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముగం చెట్టి ప్రవేశపెట్టారు. 1950లో బడ్జెట్ లీక్ కావడంతో దీని ప్రింటింగ్‌ను రాష్ట్రపతి భవన్ నుంచి మింటో రోడ్‌లోని ప్రెస్‌కు మార్చారు. తర్వాత 1980 నుంచి నార్త్ బ్లాక్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లో ప్రచురిస్తున్నారు. 1955-56 నుంచి బడ్జెట్ ప్రతులను ఇంగ్లిష్, హిందీ భాషల్లో ప్రచురించడం మొదలైంది. అప్పటివరకు ఇంగ్లిష్‌లో మాత్రమే ప్రచురితమయ్యేది.

- బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికమంత్రి లోక్‌సభలో ప్రవేశపెడతారు.
- బడ్జెట్‌కు ఫ్రెంచ్ భాషకు చెందిన 'బౌగెట్టి' (ఎఠీబస్రవ్వ) అనేది మూలపదం. బౌగెట్టి అంటే 'చిన్న సంచి' అని అర్థం. బ్రిటన్ ఆర్థికమంత్రి బడ్జెట్ పేపర్లను ఈ చిన్న సంచిలోనే తీసుకొస్తారు.
- కేంద్ర బడ్జెట్ ప్రధానంగా రెండు భాగాలుగా

కంటే 13% అధికం. 2021-22తో పోలిస్తే 2023-24లో రెవెన్యూ వ్యయం కింద ప్రభుత్వం దాదాపు రెట్టింపు మొత్తం కేటాయింపులు జరపడం సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన మరింత ఊపందుకోగలదు. ఈ ఏడాది ఇందుకోసం కేటాయించింది రూ. 2,39,000 కోట్లు. దీంతో వ్యూహాత్మకంగా కీలకమైన సేలా సొరంగం, నిఛిపు సొరంగం, సెలా-ఛబ్రెల్లా టన్నెల్ వంటి నిర్మాణాలకు మరింత ప్రోత్సాహం లభించగలదు. పాకిస్తాన్, చైనాల నుంచి పొంచి ఉన్న ప్రమాదం నేపథ్యంలో రక్షణ రంగంలో చేపట్టే పెట్టుబడి వ్యయం స్వావలంబన సాధనకు అత్యంత కీలకం. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం రక్షణ పరికరాల దిగుమతులను తగ్గించి, దేశీయంగా వీటి తయారీని ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా 2015-16లో రక్షణ రంగ పరికరాల ఎగుమతులు కేవలం రూ. 1521 కోట్లు కాగా, 2021-22 నాటికి ఏకంగా రూ. 12,815 కోట్లకు పెరిగాయి. ఇదిలా ఉండగా డ్రోన్‌లు, వాటికి సంబంధించిన పరికరాల్లో దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో 2022 సెప్టెంబర్‌లో కేంద్రం పీఎల్ఐ (ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు)ను ప్రకటించింది.

ఈ బడ్జెట్‌లో శాస్త్ర-సాంకేతిక రంగాలకు రూ. 16, 361 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. గత ఏడాది బడ్జెట్ కంటే ఈసారి రూ.2 వేల కోట్లు అదనంగా కేటాయించడం గమనార్హం. గత ఏడాది ఈ మంత్రిత్వశాఖకు అందిన నిధులు రూ.14,217.16 కోట్లు. కృత్రిమ మేధకు సంబంధించి కొత్త కేంద్రాల ఏర్పాటుతో పాటు పలు పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్న లక్ష్యం కారణంగా ఈ కేటాయింపులు పెరిగాయి.



**రైల్వేల ఆధునీకరణ కోసం..**

2023-24 బడ్జెట్ భారత రైల్వేల ఆధునీకరణకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. రైల్వేలకు ఈ ఏడాది కేటాయించిన మొత్తం రూ.2,41,267.21 కోట్లు. 2013-14 నాటి కేటాయింపుతో పోలిస్తే ఇది తొమ్మిది రెట్లు అధికం. ఈ మొత్తంతో రైల్వే మంత్రిత్వ శాఖ కొత్త లైన్ల నిర్మాణం, నేరోగేజ్ లైన్లను బ్రాడ్‌గేజ్‌గా మార్చడం, కొత్త వంతెనలు, టన్నెల్స్ నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించనుంది. ఈ నేపథ్యంలో అమృత్ భారత్ పథకం కింద దేశంలోని 1275 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ విజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ మరిన్ని వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను ఉత్పత్తి చేయడానికి ముందడుగు వేస్తోంది. హర్యానాలోని సోనేపట్, మహారాష్ట్రలోని లాతూర్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలిలో వీటి ఉత్పత్తిని చేపడతారు. ప్రస్తుతం చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో మాత్రమే వీటి ఉత్పత్తి జరుగుతోంది. 2023 డిసెంబర్ నాటికి దేశంలో హైడ్రోజన్‌తో నడిచే రైళ్లు పట్టాలపై పరుగులు పెట్టనున్నాయి. వీటి డిజైన్, ఉత్పత్తి పూర్తిగా దేశీయంగా చేపడతారు. మొట్టమొదటి హైడ్రోజన్ రైలు కల్కా-సిమ్లా హెరిటేజ్ మార్గంలో పరుగులు పెట్టనుంది. ఇదే సమయంలో

---

ఉంటుంది. 1. యాన్యువల్ ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్ (వార్షిక ఆర్థిక నివేదిక), 2. డిమాండ్ ఫర్ గ్రాంట్స్. రాబోయే సంవత్సరంలో ప్రభుత్వ ఆదాయ, వ్యయాలపై ఇచ్చే స్థూల వివరణే వార్షిక ఆర్థిక నివేదిక. ఇక డిమాండ్ ఫర్ గ్రాంట్స్... దీన్ని ఓట్ ఆన్ అకౌంట్ రూపంలో ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదం పొందే వరకు ప్రభుత్వం సంచిత నిధి నుంచి నగదును విత్‌డ్రా చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది.

- ☞ ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం చేసిన తర్వాత, దీనిపై లోక్‌సభలో చర్చ, ఓటింగ్ జరుగుతాయి.
- ☞ కేంద్ర బడ్జెట్‌లో 'మధ్య సంవత్సర సమీక్ష' కూడా భాగంగా ఉంటుంది. అర్ధవార్షిక నివేదిక రూపంలో దీనిని ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఆర్థిక పనితీరు ఎలా ఉన్నదనేది ఇది వెల్లడిస్తుంది.
- ☞ కేంద్ర బడ్జెట్‌లో 'ఆర్థిక సర్వే' కూడా భాగం. దీన్ని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్య ఆర్థిక సలహాదారు రూపొందిస్తారు. ఇది భారత ఆర్థిక వ్యవస్థ స్థూల రూపాన్ని తెలియజేస్తుంది.
- ☞ ఆర్థిక బిల్లు కూడా కేంద్ర బడ్జెట్‌లో భాగంగా ఉంటుంది. బడ్జెట్ అమలుకు శాసనపరమైన ప్రతిపాదనలు ఇందులో ఉంటాయి.
- ☞ ఇప్పటివరకు సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన ఘనత ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు దక్కుతుంది. ఆమె రెండు గంటల 42 నిమిషాల పాటు ఏకబిగిన ప్రసంగించారు.
- ☞ 2019లో నిర్మలా సీతారామన్ అప్పటివరకు బడ్జెట్ పేపర్లను తీసుకు వచ్చే బ్రీఫ్‌కేస్‌ల స్థానంలో 'బాహి ఖాతా' (క్లాత్ లెడ్జర్)ను ఉపయోగించడం మొదలుపెట్టారు. దీనిపై భారత చిహ్నం ఉంటుంది. బ్రిటిష్‌వారి కాలంలో అప్పటి ఆర్థిక మంత్రులు 'గ్లాడ్‌స్టోన్ బాక్స్'ను ఉపయోగించేవారు. తర్వాతి కాలంలో దీని స్థానాన్ని బ్రీఫ్‌కేస్ ఆక్రమించింది.
- ☞ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండో మహిళగా నిర్మలా సీతారామన్ గుర్తింపు పొందారు. అలాగే పూర్తిస్థాయి ఆర్థికమంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళ నిర్మలా సీతారామన్.
- ☞ 1970-71 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళ ఇందిరాగాంధీ.
- ☞ సాధారణంగా బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి ప్రవేశపెడతారు. కానీ 1958-59లో తొలిసారి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారు. తర్వాతి కాలంలో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రధాని హోదాలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం గమనార్హం.
- ☞ మాజీ ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ అత్యధికంగా పది సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, తర్వాతి స్థానాల్లో వరుసగా చిదంబరం (9 సార్లు), ప్రణబ్ ముఖర్జీ (8 సార్లు), యశ్వంత్ సిన్హా (8 సార్లు), మన్మోహన్ సింగ్ (6 సార్లు) ఉన్నారు.
- ☞ 1973-74లో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత రావ్ బి. చవాన్ ఏకంగా రూ.550 కోట్ల లోటుతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతో దానికి 'బ్లాక్ బడ్జెట్' అనే పేరు స్థిరపడిపోయింది.
- ☞ 2017 నుంచి రైల్వే బడ్జెట్‌ను, ఆర్థిక బడ్జెట్‌లో కలిపి ప్రవేశపెట్టడం మొదలైంది. అదేవిధంగా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టడం కూడా అదే ఏడాది నుంచి ప్రారంభం కావడం గమనార్హం. వీటన్నింటికి కారకుడు అప్పటి ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ. ★



ప్రభుత్వం పూర్తిగా విద్యుత్‌పై ఆధార పడటాన్ని తగ్గించే ప్రక్రియలో భాగంగా 'అల్ట్రా మెగా సోలార్ ప్లాంట్లను' నిర్మించనుంది. ఇదిలా ఉండగా దేశంలో 85 శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ పూర్తికావడం గమనార్హం. ముంబయి–అహమ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు పనులు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఇదే సమయంలో కేంద్రం ఆర్థిక, సామాజిక కారిడార్‌లను అనుసంధానించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పర్వత, గిరిజన ప్రాంతాలను కలిపే విధంగా 'జనజాతి గౌరవ్' కారిడార్, అదేవిధంగా సిమెంట్, పోర్టుల కోసం ఎనర్జీ కారిడార్, సాగరమాల కారిడార్‌లను నిర్మించనుంది. పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు భారత్ గౌరవ్ కింద మరిన్ని సర్క్యూట్ రైళ్లను ప్రవేశపెడతారు. ఇక దక్షిణ రైల్వేకు కేటాయించిన నిధుల్లో సింహభాగం తమిళనాడుకే దక్కడం గమనార్హం. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో కొంతభాగం ఈ రైల్వే విభాగం కిందికి వస్తాయి.

**తెలుగు రాష్ట్రాలకు...**

తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్‌లో రూ. 12,824 కోట్లు కేటాయించగా ఇందులో తెలంగాణకు రూ. 4,418 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 8,406 కోట్లు కేటాయించారు. తెలంగాణకు కేటాయింపు గత ఏడాదితో పోలిస్తే 45% అధికం. భూసేకరణ, ఇతర విషయాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి మంచి సహకారం లభిస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్రానికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ వివరించారు. విశాఖపట్నం రైల్వే జోన్ కార్యాలయ భవనం డిజైన్ పూర్తిచేసి త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. ఇదే సమయంలో తెలంగాణలోని కాజీపేటకు ఓవర్‌హాలింగ్, మరమ్మతుల ఫ్యాక్టరీ మంజూరైంది. ఓవర్‌హాలింగ్, వేగన్‌ల తయారీకి పెద్ద తేడా లేనందువల్ల ఇక్కడ వేగన్ల తయారీ ఫ్యాక్టరీ వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్టుకు రూ. 600 కోట్లు కేటాయించడం హైదరాబాద్ వాసులకు ఊరట కలిగించే అంశం. ఈ ప్రాజెక్టు ఈ ఏడాది అందుబాటులోకి రానుంది. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 185 కోట్లు కేటాయించిన మనోహరాబాద్–కొత్తపల్లి 151 కిలో మీటర్ల రైల్వే మార్గానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా భూమి ఇచ్చి మూడోవంతు ఖర్చు భరిస్తోంది. ఈ ప్రాజెక్టు వ్యయం అంచనా రూ. 1160 కోట్లు. ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం మనోహరాబాద్–కొడగండ్ల మధ్య 44 కి.మీ. దూరం రైల్వేలైన్ పనులు పూర్తయ్యాయి. మహబూబ్‌నగర్–మునీరాబాద్ మధ్య 244 కి.మీ. రైల్వే మార్గానికి రూ. 345 కోట్లు కేటాయించారు. ఈ మార్గం తెలంగాణలో 68 కి.మీ., మహారాష్ట్రలో 178 కి.మీ. ఉన్నది. ప్రస్తుతం 54 కి.మీ. దూరం పూర్తి కావడంతో మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రైళ్లు నడిచేందుకు మార్గం సుగమం అయింది.

భద్రాచలం–కొవ్వూరు 151 కి.మీ. మార్గానికి రూ. 20 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ ప్రాజెక్టు వ్యయం ఏకంగా రూ. 2,154.83 కోట్లకు చేరుకున్న నేపథ్యంలో ఈ కేటాయింపులు ఏ మాత్రం సరిపోవని విమర్శలు వినిపిస్తున్నాయి. మణుగూరు–రామగుండం మధ్య 200 కి. మీ. మార్గానికి అంచనా వ్యయం రూ. 1,112 కోట్ల నుంచి ఏకంగా రూ. 2,911 కోట్లకు పెరిగింది. మరి ఈ ప్రాజెక్టుకు కేటాయించింది కేవలం రూ. 10 కోట్లు! అదే విధంగా విజయవాడ–కాజీపేట, కాజీపేట–బలార్షా, మూడోలైను పనులకు రూ. 337.52 కోట్లు, రూ. 450.86 కోట్లు నిధులు కేటాయించారు. ఇక బీబీనగర్–గుంటూరు మధ్య డబ్లింగ్ పనులకు రూ. 60 కోట్లు కేటాయించారు.




## పెరగనున్న భారతీయ కంపెనీల పెట్టుబడులు

రానున్న కాలంలో భారతీయ కంపెనీలు వివిధ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలన్న ఉద్దేశంతో ఉన్నాయి. టాటా కంపెనీలు రాబోయే ఐదేళ్ల కాలంలో సెమీ కండక్టర్లు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 90 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టాలని యోచిస్తున్నాయి. అదేవిధంగా ఆదానీ గ్రూపు 2023 నాటికి 107 బిలియన్ డాలర్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 76 బిలియన్ డాలర్లు క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు చేసిన కేటాయింపులు ఆయా కంపెనీలకు ప్రయోజనకరం కాగలవు. ఆదిత్య బిర్లా గ్రూపు కూడా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల వైపు దృష్టిపెడుతోంది. దీనికి తోడు రైల్వేలకు రూ. 2.4 ట్రిలియన్‌ల కేటాయింపు ద్వారా రైల్వే వ్యవస్థలో మరిన్ని ఆధునిక, మౌలిక సదుపాయాల కల్పన సాధ్యం కాగలదు. దీంతో రైల్వే వ్యవస్థ కూడా గణనీయమైన మార్పులకు లోనుకావడం తథ్యం.

## హరిత ఇంధనాలకు ప్రోత్సాహం

రాబోయే కాలంలో కార్బన్ రహిత, హరిత ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా దేశంలో పరిణామాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం ఈ బడ్జెట్‌లో ప్రధానాంశం. ఈ నేపథ్యంలో శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ ఇంధనాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ఇందులో భాగంగా ప్రత్యామ్నాయ ఇంధన అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 35వేల కోట్లు కేటాయించడమే కాదు, 5 మిలియన్ మెట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆ విధంగా దేశంలో వాహన కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అంతేకాకుండా ప్రధాని నరేంద్ర మోదీ 'పంచామృతం' పేరుతో ప్రకటించిన పర్యావరణహిత చర్యలు చేపట్టడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలన్నది బడ్జెట్‌లోని మరో ముఖ్య విషయం. ముఖ్యంగా 2070 నాటికి దేశం 'కర్బన ఉద్గార రహితం'గా మారడానికి అనువైన పర్యావరణ హిత జీవనశైలిని ప్రోత్సహించడం కూడా ప్రభుత్వ లక్ష్యం. తీర ప్రాంత షిప్పింగ్‌లో ఇంధన సామర్థ్యాన్ని పెంచడంపై కూడా ఈ బడ్జెట్ దృష్టి పెట్టింది. అంతేకాదు హరిత



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్



# చిరుధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు 'శ్రీఅన్న'

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 45.03 లక్షల కోట్ల రూపాయలతో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌ను స్వదేశీ జాగరణ్ మంచ్ స్వాగతిస్తోంది. ఇది భారతదేశ ఆర్థిక స్థిరత్వాన్ని, సమ్మిళిత అభివృద్ధిని సూచించే విధంగా ఉంది. కరోనా మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్నప్పటికీ భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6.8% వృద్ధిని సాధిస్తుందని ఆర్థిక సర్వేలో పేర్కొనడం భారతదేశ దృఢమైన ఆర్థిక నిర్మాణానికి చిహ్నం. ఈ బడ్జెట్‌ను భారతదేశం వచ్చే 25 సంవత్సరాలలో పయనించే అమృతకాల మార్గానికి పునాదిగా భావించవచ్చు. సమ్మిళిత, ఆర్థిక అభివృద్ధితో భారతీయుల జీవన విధాన నాణ్యతను మెరుగుపరచడం ఈ 'అమృత కాలం' లక్ష్యం. ఈ బడ్జెట్‌తో అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ చేరువవుతాయి.

అంతేకాదు, ఈ బడ్జెట్ సమతుల్యంగా, నిర్మాణాత్మకంగా భారతదేశ భవిష్యత్‌కు ఆశాజనకంగా ఉందని స్వదేశీ జాగరణ్ మంచ్ అభిప్రాయ పడుతోంది. యువత సామర్థ్యాన్ని వెలికితీయడం, బలమైన, స్థిరమైన స్థూల-ఆర్థిక మూలాలను కలిగి ఉండడం ద్వారా ఉద్యోగాల సృష్టికి, ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది. ఆర్థిక వ్యవస్థలో చివరి వ్యక్తినీ చేరుకోవడానికి ఏడు ప్రాధాన్యతల (సప్తరుషి)తో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధానమంత్రి విశ్వకర్మను ఉటంకిస్తూ జ్ఞానసమాజాన్ని తయారు చేసేందుకు, కులవృత్తులను ప్రోత్సహించడానికి 'యువశక్తి'ని లక్ష్యంగా చేసుకుని నూతన పథకాలను ప్రవేశ పెట్టనున్నామని చెప్పడం ప్రశంసనీయం. కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావడానికి, పర్యావరణ అనుకూల ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడానికి గ్రీన్ గ్రోత్‌పై ఇది దృష్టి సారించింది.

బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా విస్తరించిన సంచార జాతులను ప్రధాన ఆర్థిక స్రవంతిలోకి తీసుకురావడానికి తొలిసారిగా ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్ (PMTGs) కోసం రూ. 15,000 కోట్లు కేటాయించారు. ఐక్యరాజ్య సమితి 2023 సంవత్సరాన్ని మిల్లెట్స్ (చిరుధాన్యాలు) సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన 'శ్రీఅన్న' పథకం ద్వారా చిరుధాన్యాల ఉత్పత్తిని మరింత ప్రోత్సహించనున్నారు. ఇప్పటికే భారతదేశం చిరుధాన్యాల అతిపెద్ద ఉత్పత్తిదారుగా, రెండవ అతిపెద్ద ఎగుమతిదారుగా ఉండటం తెలిసిందే. నూతన పథకంతో దేశవ్యాప్తంగా చిరుధాన్యాలు పండిస్తున్న రైతులందరూ లబ్ధి పొందనున్నారు. అలాగే ప్రజలకు అత్యంత పోషకాహారం లభించనున్నది.

దేశంలోని MSMEలకు ఉపశమనం కలిగించే వివాద్ సే విశ్వాస్-1, వివాద్ సే విశ్వాస్-2ని ప్రవేశపెట్టడం ద్వారా ఈ బడ్జెట్ MSMEల వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. స్టార్టప్‌లపైనా దృష్టి సారించింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపును సంవత్సరానికి రూ. 5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచడాన్ని కూడా స్వదేశీ జాగరణ్ మంచ్ స్వాగతిస్తోంది. ఇది దేశంలోని నిమ్న-మధ్య ఆదాయ వర్గాలకు, వేతనజీవులకు ఉపశమనం కలిగిస్తుంది. ఈ నిర్ణయం ఆయా వర్గాల జీవననాణ్యత, జీవనశైలి మెరుగుదలకు దోహద పడుతుంది. మూలధన వ్యయాన్ని రూ. 13.7 లక్షల కోట్ల వరకు పెంచడాన్ని కూడా స్వదేశీ జాగరణ్ మంచ్ అభినందిస్తోంది. ఇది సమీప భవిష్యత్తులో రెట్టింపు ప్రభావాన్ని చూపుతుంది. మౌలిక సదుపాయాల కల్పన, ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు మొదలైన వాటి విస్తరణ వల్ల యువతరం ఉపాధి, ఆర్థిక ప్రయోజనాలను పొందుతారని చెప్పడంలో సందేహం లేదు.

**డాక్టర్ సత్తులింగమూర్తి, స్వదేశీజాగరణ్ మంచ్**
**దక్షిణ మధ్య క్షేత్ర సహ సంయోజక్**







సాధనలో భాగంగా కాలం చెల్లిన వాహనాలను తొలగించేందుకు 'వెహికిల్ స్క్రాపింగ్ పాలసీ'ని కూడా ఈ బడ్జెట్‌లో నిర్మలమ్మ ప్రవేశపెట్టారు. ఆర్థిక వ్యవస్థలో కీలకమైన మార్పులకు 'జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్' ఒక ఉత్ప్రేరకంగా పని చేయ గలదు. ఈ రంగంలో భారత్‌ను మార్కెట్ లీడర్‌గా నిలిపే లక్ష్యంతో ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.19, 700 కోట్లు (2.4 బిలియన్ డాలర్లు) కేటా యించింది. ఇంధన మార్పును దృష్టిలో ఉంచుకొని దేశంలో చేపట్టాల్సిన వివిధ ప్రాజెక్టుల కోసం రూ.35 వేల కోట్లు కేటాయించడం విశేషం. ఇందుకోసం దేశవ్యాప్తంగా పట్టణాల్లో సంస్కరణల అమలు ప్రణాళికను ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తుంది. ముఖ్యంగా భూవనరుల సమర్థ వినియోగం, పట్టణ ప్రాంతాల్లో స్థితిస్థాపక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తోంది.

**ఇంధన నిల్వ సామర్థ్యం పెంపుపై దృష్టి**

ఇంధన రంగంలో మరింత సుస్థిరత సాధించా లంటే ఇంధన నిల్వ సామర్థ్యం గల బ్యాటరీల ఉత్పత్తి అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఇందులో భాగంగా 4 వేల మెగావాట్ పవర్ బ్యాటరీ ఇంధన నిల్వను సాధించే ప్రక్రియకు మద్దతుగా ప్రభుత్వం తగిన నిధులను కేటాయించింది. ప్రస్తుతం ఉన్న డ్రైవింగ్ అలవాట్లలో మార్పు, 'గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్' వంటివి ప్రస్తుత పర్యావరణ (పరిరక్షణ) చట్టం కింద నోటిఫై చేస్తారు. తద్వారా బాధ్యతాయుతమైన రీతిలో పర్యావరణ హిత కార్యక్రమాలను చేపట్టే కంపెనీలు, వ్యక్తులు, స్థానిక సంస్థలకు తగిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది. 'పీఎం ప్రణామ్' (పీఎం ప్రోగ్రామ్ ఫర్ రిస్టోరేషన్, అవేర్‌నెస్, నరిష్‌మెంట్ అండ్ ఎమిలియోరేషన్ ఆఫ్ మదర్ ఎర్త్) పథకం ద్వారా ప్రత్యామ్నాయ ఎరువుల వాడకాన్ని , రసాయన ఎరువుల సమతుల్య వాడకాన్ని ప్రోత్సహిం చడం ప్రభుత్వం లక్ష్యం. 'గోబర్ధన్' పథకం కింద సర్క్యులర్ ఎకానమీ నమూనా సాధన కోసం దేశంలో 500 సరికొత్త 'వేస్ట్ టు వెల్త్' ప్లాంట్లను నెలకొల్పు తారు. వీటిల్లో పట్టణ ప్రాంతాల్లో 75 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లతో కలుపుకొని మొత్తం 200 ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. మరో 300 ప్లాంట్లను క్లస్టర్ల వారీగా నెలకొల్పుతారు. ఇందుకోసం రూ.10 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. దీనివల్ల వ్యర్థాలు లూప్‌లో చాలాకాలం కొనసాగ దంతో వ్యర్థాల ఉత్పత్తి తగ్గిపోయి, పర్యావరణ మార్పులను కనిష్ఠస్థాయికి కుదించవచ్చు.




**తాలిబన్ హర్షం**

బడ్జెట్‌లో మరో విశేషమేమంటే, ఆఫ్ఘానిస్తాన్‌కు 25 మిలియన్ యూఎస్ డాలర్ల సహాయాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం. ఆఫ్ఘానిస్తాన్ అభివృద్ధికి రూ.200 కోట్లు అభివృద్ధి సహాయం అందించేందుకు భారత్ నిర్ణయించింది. తాలిబన్లు ఆఫ్ఘానిస్తాన్‌లో అధికారాన్ని చేపట్టిన తర్వాత భారత్ ఆ దేశానికి ఆర్థిక సహాయం అందించడం ఇది రెండోసారి. భారత్ అందిస్తున్న ఈ సహాయాన్ని తాలిబన్ స్వాగతించడం సహజ పరిణామమే. భారత్ అందిస్తున్న ఈ మద్దతు వల్ల రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసం మరింత బలోపేతం కాగలవని తాలిబన్ సంప్రదింపుల ప్రతినిధి బృందం మాజీ సభ్యుడు సుహైల్ షాహీన్ పేర్కొన్నాడు. ఆఫ్ఘానిస్తాన్‌లో భారత్ చేపట్టిన వివిధ ప్రాజెక్టులు ప్రస్తుతం ఎక్కడివక్కడ నిలిచిపోవడంతో, వాటి పనులను తిరిగి చేపట్టాలంటూ తాలిబన్లు భారత్‌ను కోరుతున్నారు.

**ఉపసంహారం**

2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నప్పటికీ, ఏ విధమైన జనాకర్షక పథకాల జోలికి పోకుండా కేవలం అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తూ కొనసాగిన బడ్జెట్ ఇది. ముఖ్యంగా మారుతున్న ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిణామాల క్రమంలో పెట్టుబడు లను ఆకర్షించేందుకు తీసుకునే తక్షణ చర్యల్లో భాగంగా మౌలిక సదుపాయాలకు అత్యధిక కేటాయిం పులు జరపడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. అయితే మైనారిటీలకు కేటాయింపులు తగ్గాయంటూ కొన్ని రాజకీయ పార్టీలు రగడ చేయడంలో ఆశ్చర్య పడాల్సిందేమీ లేదు. లబ్ధిదారులకు నేరుగా ప్రయోజ నాలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో ఎన్నో ఏళ్లుగా వీటిని అడ్డంపెట్టుకొని పబ్బం గడుపు కుంటున్న దళారీలకు దెబ్బతగిలింది. దీన్ని గమనించకుండా ఏదోవిధంగా ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమంలో భాగమే ఈ విమర్శలని గుర్తించాలి. రైల్వేలు, విద్య, రక్షణ, శాస్త్ర సాంకేతిక, తయారీ, సేవల రంగాల్లో భారత్ మరింత ముందుకు దూసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ దోహదం చేస్తుందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ★

# జనాభా లెక్కలలో మనల్ని మనం హిందువులుగా నమోదు చేయించుకోవాలి!



'కొద్దిరోజులలో జనాభా లెక్కల సేకరణ ఆరంభం కాబోతుంది. మనం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇస్లాం మతస్థులు అబద్ధపు లెక్కలు ఇచ్చి తమ జనసంఖ్యను ఉన్నదాని కన్నా ఎక్కువగా నమోదు చేయించుకోవడం గతంలో చేశారు. కొద్ది సంవత్సరాల ముందు హిందువుల కన్నా తక్కువ సంఖ్యలో ముస్లింల జనాభా ఉండేది. ఏడేళ్ల తరువాత జరిగిన జనాభా సేకరణలో హిందువుల సంఖ్య తక్కువగా నమోదయింది. ఇలా ఎందుకు నమోదు అయిందంటే, జనాభా లెక్కలలో నమోదు పట్ల వారికి గల ఉపేక్ష వల్ల, అప్పటి రాజకీయ పరిస్థితులను బట్టి మన నాయకులు జనాభా లెక్కలను బహిష్కరించ మని పిలుపు ఇచ్చారు. అందువల్ల తమ పేర్లను, సంఖ్యను హిందువులు వ్రాయించుకోకుండా ఊరుకున్నారు. కాని మహమ్మదీయులు మాత్రం తమ ఇళ్లలో నలుగురు ఉంటే పద్నాలుగా మంది ఉన్నట్లుగా నమోదు చేయించుకుని తమ సంఖ్యను అధికం చేసుకున్నారు. వాళ్లకు ఇది సహజంగానే వీలు పడింది. ఎందుకంటే వేరు వేరు రంగుల బురఖాలు ధరించి వాళ్లలో పురుషులు కూడా ఆడపేర్లు పెట్టుకొని పది పది సార్లు వచ్చి పేర్లు వ్రాయించగలరు. అప్పుడు ప్రజలను 'జాగ్రత్తగా ఉండండి' అని మనం హెచ్చరించడం జరిగింది. పెద్ద పెద్ద గెడ్డాలు ఉన్నవాళ్లు కూడా బురఖాలు ధరించి ఆడవాళ్ల పేర్లతో వచ్చి దొంగపేర్లు వ్రాయించు కొంటూ పట్టుబడ్డారు. ఇది కట్టు కథ కాదు. జరిగిన వాస్తవం. ఆ విధంగానే మళ్లీ జరగవచ్చు. మనం జాగరూకులమై ఉండాలి.

జాగ్రత్త వహించవలసిన రెండవ విషయం – మనని మనం 'హిందువులు' అనే పేరుతో నమోదు చేయించుకోవాలి. వేరు వేరు సంప్రదాయాల, కొండజాతుల పేర్లతో జనాభా లెక్కలలోకి ఎక్కకూడదు. ఖాశీలు, జయంతీయులు, ఉఫనాలు, మికిరులు, నాగాలు ఎవరైనా సరే, అందరూ కూడా తమను హిందువులు అనే వ్రాయించండి. ఏ పంథాను, మతాన్ని, శాఖను అనుసరించే వారికైనా అందరికీ మూలధర్మం హిందుత్వమే. ఈ విధంగా చాలా జాగరూకులమై ఉండి మనం ఒక సంఘటిత రూపంలో నిలబడాలి.

నేను ఇటీవల బొంబాయి వెళ్లాను. అప్పుడు జైనులందరినీ జనాభా లెక్కలలో జైనులుగానే నమోదు చేయించుకోవలసిందని, హిందువులుగా వ్రాయించుకోవద్దని కోరుతూ ఒక లేఖ ప్రచురించ బడింది. హిందూ ధర్మంలో బ్రాహ్మణుల పెత్తనం వచ్చి కూర్చుంటుందని అందుకు కారణంగా వివరించబడింది. ఈ లేఖ విషయం ప్రచురించిన ఆ నాయకుడి దృష్టికి తెచ్చాను. ఆ జైన నాయకుడు నాతో 'జైనులను హిందువులు అని చెప్పడానికి ప్రయత్నించేవారంతా నిజానికి సమాజమంతటికీ వినాశనం తెచ్చిపెట్టే మాటలు చెబుతున్నారు' అని అన్నారు.

కాస్త ఎక్కువ తక్కువలో ఇటువంటి విభేదాలకు ప్రోద్బలమిచ్చే ప్రవృత్తులు హిందూ సమాజంలోని వేరు వేరు సాంప్రదాయాలలోను, ఉప సాంప్రదాయా లలోను కనిపిస్తున్నాయి. ఈ విశాల హిందూదేశంలో జైనులు, శిక్కులు, బౌద్ధులు, శైవులు, శాక్తేయులు, లింగాయతులు, వైష్ణవులు మొదలైన అనేక పంథాల అనుయాయులు ఉన్నారు. వారందరూ ఆయా పంథాలను, ప్రాంతీయ భేదాలను బట్టి వేరువేరయి పోతే మన జాతీయ జీవనం ఆపదలో పడుతుందన్న విషయాన్ని ఈ విభేదాలను సృష్టించేవారు గమనించటం లేదు.

భారతదేశపు జాతీయ జీవనం హిందూ జీవనం. ఈ వాస్తవాన్ని మరచిపోయి మనం చిన్న చిన్న వర్గాలుగా విడిపోయామంటే ఆ వర్గాలన్నీ కలిసి జాతీయ భావనను నిలబెట్టుకొనడంలో విఫలమౌ తాయి. అలా జరిగితే ఆ చిన్న చిన్న వర్గాల మధ్య క్రైస్తవ, ముస్లిం వర్గాలే పెద్ద వర్గాలైపోయి దేశ మంతటా తమ ఆధిపత్యాన్ని స్థాపించుకోగల స్థితికి వస్తారు.

కొత్తగా ఏర్పాటైన ఈ మేఘాలయ రాష్ట్రంలో కొండ ప్రాంతాలలోను, అటవీ ప్రాంతాలలోను నివసిస్తున్న మన బంధువులందరూ హిందువులమనే భావనతో ఒక్కటై తమ ఆధిపత్యాన్ని స్థాపించుకో వలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను. హిందువులనే హిందువులకు వ్యతిరేకంగా నిలబెట్టి, మనలో విభజనలు కల్పించి, అసంఖ్యాకులైన క్రైస్తవులు కూడా తమ మాట చెల్లించుకునే పరిస్థితిని ఏర్పరచడానికి ఇంగ్లీషువారి కాలం నుంచీ జరుగుతున్న కుట్రను భగ్నంచేసి ఈ రాష్ట్రపు పగ్గాలను మీ చేతుల్లోకి తెచ్చుకోవలసిందని కోరుతున్నాను. ఈ పర్వత క్షేత్రంలో బుద్ధి నైపుణ్యం గలవారు, విశుద్ధ ప్రవర్తన గలవారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారు పగ్గాలను తమ చేతిలోకి తెచ్చుకునేందుకై ఒకటి కావాలి.

మనమంతా వేరు వేరు క్షేత్రాల నుంచి ఇక్కడకు ప్రతినిధులుగా వచ్చాం. పర్వత క్షేత్రాల నుంచి కూడా బుద్ధి సంపన్నులైన ప్రతినిధులు వచ్చారు. వివిధ రకాలుగా ధర్మజాగరణ కార్యక్రమాలను నిర్వహిస్తూ, సకల విధాల ప్రతికూల పరిస్థితులలోనూ ప్రజా హృదయాలలో విశుద్ధ హిందూ భావనను బలంగా నిలబెట్టి ఉంచగల శ్రేష్ఠులైన కార్యకర్తలు ఇక్కడకు వచ్చి ఉన్నారు. వీరందరి కృషి వల్ల ఈ క్షేత్రమంతటా ఏక సూత్రబద్ధత నిర్మాణమైతే, ప్రస్తుతం పూర్తిగా జటిలమై ఉన్న పరిస్థితిలో మార్పు తెచ్చి మనను ఇక్కడ ఒక శక్తి సంపన్నమైన సమాజంగా నిలబెట్టగలరు. ఆ హైందవేతర శక్తులు పరాభవం పొందక తప్పదు. ఈ ప్రాంతం భరతభూమిలో ఒక బలిష్ఠ భాగమై సగర్వంగా విరాజిల్లుతుంది.'

**'శ్రీ గురూజీ సమగ్ర గ్రంథావళి– దిశానిర్దేశనము–5' నుంచి**

**రూ. 2 లక్షల 90వేల 396 కోట్లతో 2023-24 రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి హరీశ్‌రావు ఫిబ్రవరి 6న శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం 2 లక్షల 11 వేల 685 కోట్ల రూపాయలు కాగా, పెట్టుబడి వ్యయం రూ. 37,524 కోట్లు, ద్రవ్యలోటు రూ. 38,234 కోట్లు, రెవెన్యూ మిగులు రూ. 4,881 కోట్లుగా పేర్కొన్నారు. హరీశ్ తన బడ్జెట్ ప్రసంగంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. కానీ కేటాయింపులు మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి.**

## బడ్జెట్ 2023-24:

# కొత్త పథకాల పాత పథకాల



కొత్త పథకాల ఊసు లేదు.. గిరిజనబంధు, బీసీ బంధు జాడ లేదు.. కనిపించని నిరుద్యోగ భృతి.. మన ఊరు-మన బడి కార్యక్రమానికి కేటాయింపులే లేవు.. ఇక రైతు రుణమాఫీ, దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, మహిళా వర్సిటీ, కేసీఆర్ కిట్, రీజినల్ రింగ్ రోడ్డు, ఆర్టీసీ, ఆయిల్ ఫామ్, హైదరాబాద్ మెట్రో, వడ్డీలేని రుణాలు, హరితహారం వంటి పథకాలకు గతేడాది ఎన్ని నిధులు కేటాయించారో ఈసారి కూడా అంతే మొత్తం కేటాయించడం గమనార్హం.

ఎన్నికల బడ్జెట్ అయినా కొత్త పథకాలను ప్రకటించలేదు. సరికదా, పాత పథకాల్లో కొన్నిటి ప్రస్తావన కూడా లేదు. గిరిజనులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో గిరిజనబంధు పథకాన్ని ప్రకటిస్తామని సీఎం కేసీఆర్ చెప్పారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ పథకానికి బడ్జెట్‌లో తప్పకుండా నిధులు కేటాయిస్తారని గిరిజనులు ఆశించారు. కానీ దాని ప్రస్తావనే లేదు. ఇక గతంలో బడ్జెట్‌లలో కనిపించిన నిరుద్యోగ భృతి ప్రస్తావన కూడా ఈ బడ్జెట్‌లో లేదు. 2018 ఎన్నికల సందర్భంగా ఒక్కో నిరుద్యోగికి నెలకు రూ. 3,016 చొప్పున భృతిని అందజేస్తామని సర్కారు ప్రకటించింది. ఎనిమిది నెలల్లో ఎన్నికలు రానున్నాయి. ఈ పథకం అమలు ఊసు లేదు. ఈ బడ్జెట్‌లో దానికి అసలు చోటు లేదు. నాలుగేళ్లుగా లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని రైతుల్ని ఊరిస్తున్న సర్కారు.. ఐదో వార్షిక బడ్జెట్‌లోనూ అన్నదాతకు నిరాశే మిగిల్చింది. రుణమాఫీకి రూ. 6,385 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన నేపథ్యంలో, ఈసారి రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తారని రైతులు ఆశించారు. కానీ ఈ బడ్జెట్‌లో దాని ప్రస్తావన కూడా లేదు.

ఇక కేసీఆర్ మానస పుత్రిక 'మన ఊరు-మన బడి'. పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ఈ పథకం బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 26,065 పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఇందుకు మూడు దశల్లో రూ. 7,289 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసింది. గత బడ్జెట్‌లో మొదటి దశ కింద రూ. 3,497 కోట్లను కేటాయించింది. ఇటీవలే ఈ పథకాన్ని ప్రారంభించింది కూడా. కానీ తాజా బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదు. నీటి పారుదల శాఖ ప్రతిపాదనలకు, ప్రభుత్వ కేటాయింపులకు మధ్య భారీ వ్యత్యాసం ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, రుణాల చెల్లింపులకు రూ. 37 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని ఆ శాఖ ప్రభుత్వాన్ని కోరింది. కానీ సర్కారు 26,868 కోట్లు కేటాయించింది. అంతేకాదు, ఎంఎంటీఎస్‌కు కూడా ఈ బడ్జెట్‌లో మొక్కుబడిగానే నిధులు కేటాయించింది. తన వాటా కింద చెల్లించాల్సిన దాంట్లో కేవలం రూ. 50 కోట్లు ఇచ్చింది. ఎన్నికల ఏడాది కారణంగా ఈసారి సమాచార, పౌర సంబంధాల శాఖకు భారీగా నిధులను కేటాయించింది. ఏకంగా రూ. 1000 కోట్లను కేటాయించింది. వృద్ధాప్య ఫించన్ల అర్హత వయసును 61 నుంచి 57 ఏళ్లకు తగ్గించడంతో అదనంగా 8 లక్షల మంది అర్హత సాధించనున్నారు. వీరికి గత ఏడాది నిధులు కేటాయించలేదు. ఈసారి అదనంగా రూ. 271 కోట్లను కేటాయించినందున కొత్తగా ఎంతమందికి 'ఆసరా' లభిస్తుందో వేచి చూడాల్సిందే.

తెలంగాణ రాష్ట్ర సమితి.. భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి



సుజాత గోపగోని, 6302164068

బడ్జెట్ ఇది. అంటే, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను పక్కన బెట్టి.. జాతీయ స్థాయి రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన బడ్జెట్ ఇది. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న యోచనలో ఉన్న కేసీఆర్.. 'జాతీయ ప్రయోజనాలు' అంటూ కొత్తరాగం అందుకోవడం అనివార్యమైంది. ఫలితంగా ఈ బడ్జెట్‌లో కూడా ఆ మార్క్ కనిపించిం దని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.

**బడ్జెట్ ప్రసంగమా, రాజకీయ ప్రసంగమా?**

బడ్జెట్ ప్రసంగం కూడా సాంప్రదాయానికి విరుద్ధంగా కొనసాగిందంటున్నారు విశ్లేషకులు. గత సంస్కృతిని పక్కనబెట్టి బీఆర్ఎస్ పార్టీ వ్యాఖ్యానంగా కనిపించిందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వాస్తవానికి బడ్జెట్ ప్రసంగం కేవలం రాష్ట్ర ప్రయో

# ఊసు లేదు..
# కు నిధుల్లేవు..

జనాలు, లెక్కా పద్దులు, ప్రభుత్వం గత అంచనాలను ఏమేరకు అందుకుంది. కొత్త అంచనాలను ఎలా అందుకోబోతుందన్న అంశాలపైనే సాగుతుంది. కానీ, ఈసారి హరీష్ సాగించిన బడ్జెట్ ప్రసంగం అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రసంగం కాస్తా రాజకీయ ప్రసంగంగా మారిపోయింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందన్న వ్యాఖ్యానాలతో హరీష్‌రావు బడ్జెట్ ప్రసంగం మొదలుపెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టిస్తున్నా అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. అంతేకాదు, కేంద్రం



సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర నిధులకు కోత పెడుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తోందన్నారు. ఏదో బడ్జెట్ లెక్కా పద్దులు చెబుతున్న క్రమంలో కేంద్రం, రాష్ట్రం మధ్య నెలకొన్న అంతరాలు, గతేడాది ఎదురైన అనుభవా లను గురించి ప్రస్తావించడం కాస్త ఆమోదయోగ్యమే అయినా.. ఈసారి బడ్జెట్ ప్రసంగం మొదలుపెట్టడమే కేంద్రాన్ని విమర్శిస్తూ మొదలుపెట్టారు. ఫలితంగా ప్రజల్లో ఒకరకమైన భావనను ముందుగానే చొప్పించేలా చేశారన్న విమర్శలు కూడా వచ్చాయి.

మరో ముఖ్య విషయం.. అసలు ఈ యేడాది తెలంగాణ బడ్జెట్ సమావేశాలే వివాదాస్పదంగా మొదలయ్యాయి. అసలు సమావేశాలు ఉంటాయా? ఉండవా? బడ్జెట్ ఆమోదం పొందుతుందా? లేదా? అలా అయితే, ప్రభుత్వ పాలన ఎలా సాగించాలన్న సందిగ్ధం ప్రభుత్వాన్ని వెంటాడింది. ఒక దశలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అయోమయానికి, ఒకరకమైన భయాందోళనకు గురైందని చెప్పాలి. ఎందుకంటే గవర్నర్ రాష్ట్ర బడ్జెట్‌ను ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలని ఏకంగా న్యాయస్థానం మెట్లు ఎక్కింది ప్రభుత్వం.

చివరకు గవర్నర్‌ను స్వయంగా కలిసి బడ్జెట్‌కు ఆమోదం వేయించుకొని అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉండేలా చూసుకున్నారు. ఇక, గవర్నర్ ప్రసంగంలో కేంద్రానికి ఏమాత్రం వ్యతిరేకంగా వ్యాఖ్యానాలు లేకుండా ప్రభుత్వం జాగ్రత్తపడింది. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పథకాలు, బడ్జెట్ అంచనాలను నెరవేర్చుకుంటున్న తీరును మాత్రమే చేర్చింది. దీంతో, గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కూడా ప్రభుత్వ బడ్జెట్ ప్రసంగ ప్రతిని ఉన్నది ఉన్నట్లు సభలో చదివి వినిపించారు. కానీ, బీఆర్ఎస్ కోణం, ఆ పార్టీ ఆలోచన అంతా ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రసంగంలో ప్రస్ఫుటించింది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



## ఏ రంగానికి ఎంత?

ఇక, బడ్జెట్ కేటాయింపులు చూస్తే.. వ్యవసాయ రంగానికి రూ. 26,831 కోట్లు, నీటిపారుదల రంగానికి రూ. 26,885 కోట్లు కేటాయించారు. కీలకమైన దళితబంధు పథకానికి రూ. 17,700 కోట్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రూ. 12వేల కోట్ల కేటాయింపులు జరిపారు. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులకు శుభవార్త చెప్పారు. ఏప్రిల్ నుంచి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పేర్కొన్నారు.

- విద్యుత్ రంగం రూ. 12,727 కోట్లు
- ప్రజా పంపిణీ వ్యవస్థకు రూ. 3,117 కోట్లు
- ఆసరా పింఛన్లకు రూ. 12,000 కోట్లు
- గిరిజన సంక్షేమం, షెడ్యూల్ తెగల ప్రత్యేక ప్రగతి నిధికి రూ. 15,233 కోట్లు
- బీసీ సంక్షేమానికి రూ. 6,229 కోట్లు
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ రూ. 3,210 కోట్లు
- మహిళా శిశు సంక్షేమానికి రూ. 2,131 కోట్లు
- మైనార్టీ సంక్షేమానికి రూ. 2,200 కోట్లు
- హరితహారానికి రూ. 1,471 కోట్లు
- విద్యారంగానికి రూ. 19,093 కోట్లు
- వైద్య, ఆరోగ్యరంగానికి రూ. 12,161 కోట్లు
- పల్లె ప్రగతి, పంచాయతీరాజ్ శాఖకు రూ. 31,426 కోట్లు
- పురపాలక శాఖకు రూ. 11, 372 కోట్లు
- రోడ్లు భవనాలకు రూ. 2,500 కోట్లు
- పరిశ్రమల శాఖకు రూ. 4,037 కోట్లు
- హోం శాఖకు రూ. 9,599 కోట్లు
- కేసీఆర్ కిట్ కోసం రూ. 200 కోట్లు
- కొత్తగా నియమించే ఉద్యోగుల జీతభత్యాలకు రూ. 1000 కోట్లు

# వైసీపీలో ‘ట్రా

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్లో ఏర్పడిన అసంతృప్తి రగులుతున్న అగ్నిపర్వతంలా కనిపిస్తోంది. ఏ క్షణాన్నైనా భళ్లున బద్దలై అధిష్టానంపై తిరుగుబాటు చేయవచ్చని జరుగుతున్న పరిణామాలనుబట్టి తెలుస్తోంది. ఇందుకు బోలెడు కారణాలు. పాలనలో అధికారపార్టీ పూర్తిగా విఫలమైంది. అవినీతి, వనరుల దోపిడీ, రౌడీయిజం, గూండాయిజం, అభివృద్ధి చేయకపోవడం, సమస్యలు పరిష్కరించక పోవడం, పెరుగుతున్న ధరలను అదుపు చేయక పోవడం వంటివి ప్రభుత్వం ఎదుర్కొంటోంది. సొంత మనుషులు తయారుచేస్తున్న నాసిరకం మద్యాన్ని రెండు రెట్లు అధిక ధరలకు అమ్ముతున్నట్లు, ఇసుక సరఫరాలో అవినీతి ఆరోపణలు కూడా ప్రభుత్వంపై వచ్చాయి. సంక్షేమ పథకాల కోసం అప్పులు చేసి నగదు పంపిణీ చేయడం, ఆదాయం కోసం పన్నులు భారీగా వడ్డించడం, కరెంటు, బస్సు ఛార్జీల పెంపు వంటి ఆర్థిక భారాలతో ప్రజలు ప్రభుత్వంపై మండి పడుతున్నారు. రైతులు, యువత, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రైస్తవులు, ముస్లింలు, హిందువులు.. ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలలో ఏర్పడిన వ్యతిరేకతతో ఇక ఈ ప్రభుత్వం ఓడిపోనుందని అందరికీ అర్థం అయిపోయింది.**

అభివృద్ధి పనులకు దూరంగా ఉండటం, అధికారం కేంద్రీకృతం కావడం, సంక్షేమ జపం లోనూ గ్రామ సచివాలయాలకే ప్రాధాన్యం ఇవ్వడంతో ఎమ్మెల్యేలకు పనిలేకుండా పోయింది. దానికి తోడు జిల్లా ఇన్‌ఛార్జులు, రీజినల్ ఇన్‌ఛార్జుల పెత్తనంతో తమ ఆదాయానికి అడ్డుపడుతున్నారని కొందరు ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. ఆదాయం రాని వారంతా తీవ్ర అసంతృప్తి చెంది తిరుగుబాటుకు సిద్ధంగా వున్నారు. అక్కడక్కడ నిరసన గళం విప్పుతు న్నారు. దీంతో తమకు వ్యతిరేకంగా ఉన్న ఎమ్మెల్యే లపై అధిష్టానం నిఘా పెట్టినట్లు కూడా ఆరోపణలు వింటున్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం నివురు గప్పిన నిప్పులా ఉన్నా నెల్లూరు జిల్లాలో మాత్రం అసంతృప్తి భగ్గుమంది. తమపై నిఘా పెట్టినట్లు ఇద్దరు ఎమ్మెల్యేలు ఆరోపిస్తూ మీడియా ముందు మాట్లాడి పార్టీ పట్ల తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. తమతమ నియోజకవర్గాలలో ఒక్క పనీ జరగకపోగా, మూడేళ్లుగా సమస్యలను కూడా పరిష్కరించ లేని తాము ఉండి ప్రయోజనం ఏమిటని మరికొందరు ఎమ్మెల్యేలు మథనపడుతున్నారు. గడప గడపకూ కార్యక్రమంలో ప్రజలు తమను విమర్శించినా ఏం చేయలేక వెను తిరిగిపోతున్నారు. కొందరైతే ఈ కార్యక్రమానికి వెళ్లడం మానేశారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

**కోల్పోయిన ప్రాధాన్యం**

వైసీపీ ప్రభుత్వానికి 151 మంది ఎమ్మెల్యే లున్నారు. వీరిలో పార్టీకి వీరాభిమానులు సగం మందికి పైగా ఉండగా, కొందరు కాంగ్రెస్ నాయకులు, కొత్తగా ఎన్నికైనవారు మరికొందరు. కాని తమ వల్లే ఈ 150 మంది గెలిచారనే అభిప్రాయం అధిష్టానానికి ఉన్నట్లు ఈ మూడున్నరేళ్ల ప్రస్థానంలో తమకు అర్థం అయినట్లు ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఎమ్మెల్యేలకు సీఎంకు మధ్య ఎన్నో అడ్డుగోడలు ఏర్పడ్డాయి. మూడు ప్రాంతాలకు ముగ్గురు ఇన్‌ఛార్జులు, సలహాదారులు, ఆ తర్వాత జిల్లా ఇన్‌ఛార్జులున్నారు. వీరంతా ఒకరిపై ఒకరు పెత్తనంచేస్తారు. చివరగా మిగిలింది మాత్రం ఎమ్మెల్యేలు. సమస్యలు వస్తే ఇన్‌ఛార్జికే చెప్పాలి. ముఖ్యమంత్రిని కలవడం అనేది అసాధ్యం అయి పోయిందని ఎమ్మెల్యేలు వాపోతున్నారు. అభివృద్ధి పనులు ఒక్కటీ ప్రారంభించ లేదనుకుంటే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కూడా ఒట్టిమాటగానే మిగిలి పోయింది. దాదాపు అన్ని నియోజక వర్గాల్లో రోడ్ల సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ధ్వంసమైన రోడ్లు వేయడం అటుంచి కనీసం మరమ్మతులు కూడా లేవు. 2019 సమయంలో ప్రారంభమైన కొత్త రోడ్ల పనులు ఇప్పటికీ పూర్తికాకుండా వదిలేసినవి ప్రతి నియోజకవర్గంలో నాలుగైదు కనిపిస్తున్నాయి. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీ ప్రాంతాల్లో పాత బిల్లులు చెల్లించక పోవడంతో కొత్త రోడ్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. వైసీపీకి చెందిన కొందరు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చినా వారికీ బిల్లులు సరిగా చెల్లించక పోవడంతో వెనక్కి పోతున్నారని ఆరోపణలు వస్తు న్నాయి. పలు ప్రాంతాల్లో అవసరమైన వంతెనలు, రోడ్డు అండర్ బ్రిడ్జిల పనులు ఆగిపోయాయి. ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైపోయాయి. అద్దెకుంటున్నవారు రోడ్ల సమస్య ఉన్న ప్రాంతాల నుంచి ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. మంచినీటి సదుపాయం, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు వేధిస్తున్నాయి. దోమల సమస్యను ఈ ప్రభుత్వం పరిష్కరించడం లేదు. ఇవి కాక సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేసే నగదు పంపిణీలో గ్రామ సచివాలయాలు కేంద్ర బిందు వయ్యాయి. పథకాల అమలుకే వీటిని ఏర్పాటు చేయడంతో గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్ మాత్రమే పనిచేస్తున్నారు. ఎమ్మెల్యేల అవసరం లేకుండా పోయింది. గ్రామాల్లో కూడా సర్పంచ్



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

పరిస్థితి ఎమ్మెల్యేల మాదిరిగానే ఉంది. పథకాలు అందని వారు, తెల్లరేషన్ కార్డులు తీసేసిన వారంతా ఆయా ప్రాంతాల్లోని సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలను తిట్టిపోస్తున్నారు.

**ఆదాయానికి అడ్డుగా**

గతంలో ఎమ్మెల్యేలకు బార్లు, వైన్‌షాపులు, ఇతర ఆదాయం వచ్చే కార్యక్రమాల్లో భాగస్వామ్యం ఉండేది. బార్లు, వైన్ షాపులే ప్రధాన ఆదాయ వనరు. కాని మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించడం, బార్లు ఉన్నా మద్యంపై అధిక ధరల భారం వేయడంతో వీరి ఆదాయానికి గండి పడింది. కేవలం కాలువలు, నదీ తీరాలు, ఏరులు ఉన్న ప్రాంతాల్లోని ప్రజా ప్రతినిధులు మాత్రమే ఇసుకను అమ్ముకుంటూ సంపాదించుకుంటున్నారని, తమకు అలాంటి అవకాశం లేదని మిగతా ప్రాంత ఎమ్మెల్యేలు

# ...పింగ్' చిచ్చు

**సొంత ఎమ్మెల్యేల ఫోన్‌లనే ట్యాపింగ్ చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు రాష్ట్రంలో కలకలం రేపాయి. తాము కుట్ర పన్నుతున్నామనే అనుమానంతో అధిష్టానం ఇలా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యేలో అసంతృప్తి రేగడం తీవ్రమైన విషయం. ఇప్పటికే సీనియర్ నేత ఆనం రామ నారాయణ రెడ్డి ప్రభుత్వంపై బహిరంగంగా విమర్శలు చేయడం, అధిష్టానం వెంటనే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి మరో నేతను ఇన్‌చార్జిగా నియమించడం తెలిసిందే.**

అంటున్నారు. ఇంటి స్థలాల పంపిణీ పథకానికి స్థల సేకరణ కోసం భూములు కొనుగోళ్లలో కొందరు ఎమ్మెల్యేలు బాగా సంపాదించారని అన్ని పార్టీలు ఆరోపించాయి. ఈ అవకాశం రాని వారు మాత్రం తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలు అధిష్టానానికి చెప్పు కుందామంటే మధ్యలో ఇన్‌ఛార్జిలు, సలహాదారులు, ఆపై రీజినల్ ఇన్‌ఛార్జులను దాటుకుని వెళ్లాలి. మూడున్నరేళ్లుగా ఈ తరహా విధానం అమలులో ఉండటంతో ఎమ్మెల్యేలు విసిగిపోయారు. సమస్యలు



ఆనం రామనారాయణ రెడ్డి

పరిష్కరించక, అభివృద్ధి పనులు చేయక, తమకు అధికారం ఉందో లేదో తెలీక చివరికి అధిష్టానం అంటే ఏవగింపు స్థితికి వచ్చేశారు.

**అంతర్గత కుమ్ములాటలు**

ఇక పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరిగి పోయాయి. పలు నియోజకవర్గాల్లో ఆదాయం, అధికారం కోసం ద్వితీయ స్థాయి నేతలు కుమ్ములాడు కుంటున్నారు. తమదే పైచేయి కావాలని రౌడీయిజం చేస్తున్నారు. కొందరు ఎమ్మెల్యేలు కలెక్షన్లు, కమిషన్ల కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారని, కొందరు ఎమ్మెల్యేల భార్యలు ఈ విషయంలో చురుగ్గా ఉన్నారని వైసీపీ ప్రభుత్వం నియమించిన సర్వే సంస్థ పేర్కొన్నట్లు మీడియాలో ప్రచారం జరుగుతోంది. 52 మంది ఎమ్మెల్యేలు అవినీతి రొచ్చులో కూరుకు పోయారనేది ఆరోపణ. ఈ నేపథ్యంలో 135 నియోజకవర్గాల్లో ఈ కుమ్ములాటలు, గొడవలు తార స్థాయికి చేరాయంటున్నారు. డబ్బు అందనివారు, సొంత పార్టీలోనే దెబ్బతిన్నవారంతా గ్రూపులుగా మారిపోయి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. తమకు సన్నిహిత స్నేహితులు, తమలా ఆదాయం పొందని ప్రజా ప్రతినిధులతో తమ గోడు వెళ్లబోసు కుంటున్నారు. ఈ వ్యవహారం అధిష్టానం చెవిన బడింది. వారి తీరుతో ప్రతిపక్షాలు బలపడే అవకాశం ఉండడంతో తమకు వ్యతిరేకంగా ఉన్న ఎమ్మెల్యేలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించి వారిపై నిఘా పెట్టినట్లు రాజకీయపార్టీలు ఆరోపిస్తు న్నాయి. ఈ నిఘాలో ఒకటైన టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని స్వయంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలే మీడియా ముందుకు తెచ్చారు.

**అసంతృప్తి వెల్లువ**

సొంత ఎమ్మెల్యేల ఫోన్‌లనే ట్యాపింగ్ చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు రాష్ట్రంలో కలకలం రేపాయి. తాము కుట్ర పన్నుతున్నామనే అనుమానంతో అధిష్టానం ఇలా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రేగడం తీవ్రమైన విషయం. ఇప్పటికే సీనియర్ నేత ఆనం రామనారాయణ రెడ్డి ప్రభుత్వంపై బహిరంగంగా విమర్శలు చేయడం, అధిష్టానం వెంటనే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గానికి మరో నేతను ఇన్‌ఛార్జిగా నియమించడం తెలిసిందే. ఇదిలా ఉంటే, కొద్దికాలంగా అసంతృప్తితో రగిలిపోతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా ఆనం బాటపట్టారు. ఆయనైతే తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని నేరుగా ప్రభుత్వ పెద్దలనే వేలెత్తి చూపారు. ప్రభుత్వ సలహాదారు పేరు ప్రస్తావిస్తూ విమర్శిం చారు. పర్యవసానంగా తనపై కిడ్నాప్ కేసు నమోదు చేయడంతోపాటు చంపుతా మని బెదిరించారంటూ, సంబంధిత ఆధారాలను కోటంరెడ్డి మీడియా ముందు బయటపెట్టారు. పోలీస్ డీఐజీ తనకు నేరుగా ఫోన్ ట్యాపింగ్‌పై బెదిరింపు కాల్ చేశారని ఆరోపించడం ప్రజలను ఆందోళనకు గురిచేసింది. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు మరో 30 మంది కూడా ఆరోపించడంతో ఆ జాబితాలో తామూ ఉన్నామా? అని కొందరు భుజాలు తడుముకుంటు న్నారు. ఇక ప్రభుత్వానికి ఎదురుతిరిగితే ఎలా ఉంటుందో తెలియజేయడానికి వైసీపీ అధిష్టానం చేసిన ఈ ప్రయత్నాన్ని లెక్కచేయకుండా, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి కోటంరెడ్డికి తన బహిరంగ మద్దతునిస్తూ, 'కోటంరెడ్డి మా ఊపిరి, ఆయనతోనే మా ప్రయాణం. ఆయన కోసం అవసరమైతే మేయర్ పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధం. ఆయనతోనే మా రాజకీయ ప్రయాణం' అని స్పష్టం చేశారు.

ఈ వరుస పరిణామాలు వైసీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ప్రతీ జిల్లాలోనూ అసంతృప్తి నివురు గప్పిన నిప్పులా ఉందని, నెల్లూరు జిల్లా తరహాలో ఏ రోజైనా భగ్గుమనే అవకాశం ఉందని వైసీపీ నేతల్లోనే చర్చ సాగుతోంది. ప్రజలు, రాజకీయ పార్టీలు తమపై తీవ్రంగా విరుచుకు పడడం, మరోవైపు ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే సొంత పార్టీ నేతలే ఎదురు తిరగడంతో వైసీపీ ఆత్మరక్షణలో పడింది. ★



❋ రామాయణంలోని పాత్రలు ❋

# సేతు నిర్మాణ సారథి... మహావీరుడు నీలుడు

రామాయణంలో మనకు సుగ్రీవుడు, హనుమంతుడు, జాంబవంతుడు, నలుడు వంటి పాత్రలు మాత్రమే ప్రధానంగా తెలుసు. కానీ మరో ముఖ్యమైన వానరుడు 'నీలుడు'. ఇతని వల్లే రామసేతు నిర్మాణం సాధ్యమైందంటే నమ్మగలరా? నమ్మినా నమ్మకున్నా అది నిజమని వాల్మీకి రామాయణాన్ని బట్టి తెలుస్తోంది. అదెలాగో చూద్దాం.

సీతమ్మ లంకలో ఉందని హనుమ ద్వారా జాడ తెలియగానే, సుగ్రీవుడి ఆజ్ఞమేరకు వానరసేనంతా దక్షిణ దిక్కుగా కదిలింది. రాముని అదుపాజ్ఞలతో, సుగ్రీవుని అధికారంతో కదిలిన ఆ సేనకు నీలుడు అనే వానరవీరుడు నాయకత్వం వహించాడు. అతడు అగ్నిదేవుని కుమారుడు, మహాబల సంపన్నుడు. ఆయన ఆధ్వర్యంలో వానరసేన సముద్రతీరానికి వచ్చి నిల్చొంది. అక్కడి నుంచి లంకకు చేరడం ఎలా? అన్న మీమాంస మొదలైంది. ఆంజనేయునితో సమానంగా నీలుడు కూడా లంక వరకు ఆ సముద్రాన్ని లంఘించగలడు. కానీ మిగతా వానరుల పరిస్థితో! అందుకోసం సముద్రం మీద వారధి నిర్మించడం తప్ప మరో పరిష్కారం లేదు. దాంతో సాగరం మీద సేతువు నిర్మించాలని పెద్దలంతా నిశ్చయించారు.

సేతువు నిర్మించాలన్న ఆలోచన బాగానే ఉంది. కానీ అది అంత సులభంగా సాధ్యమయ్యే విషయమేనా? పోనీ సాధ్యమవుతుందనుకుంటే అందుకు సారథ్యం వహించేదెవరు? దానిని సాధించేది ఎలా? అన్న ప్రశ్నలు మొదలయ్యాయి. అలా ఆలోచించగా నలుడు అనే వానరునితో కలిసి నీలుడు ముందుకు వచ్చాడు. కొన్ని రామాయణ గాథలు నల, నీలుల బాల్యానికి సంబంధించి ఒక కథను పేర్కొంటాయి. అది ఇంచుమించు హనుమకు మునులు శాపం పెట్టిన లాంటి ఇతివృత్తమే. హనుమలాగే ఈ నల,నీలులు ఇద్దరూ చిన్నప్పుడు మహా అల్లరి చేసేవారట.

రుషులు తపస్సు చేసుకుంటూ ఉంటే వారి వస్తువులన్నింటినీ ఎత్తుకు వెళ్లి నీటిలో పడవేసేవారట. అందుకని నల,నీలులు నీటిలో ఏం వేసినా అవి మునిగిపోవంటూ రుషులు శపించారు. ఇప్పుడు ఆ శాపాన్నే వరంగా మార్చుకుని సముద్రం మీద వారధిని నిర్మించేందుకు వారిద్దరు సిద్ధమయ్యారన్నమాట! అలా వారి ఆధ్వర్యంలో రామసేతు నిర్మాణం మొదలైంది. నలుడు, నీలుడు సముద్రంలోకి రాళ్లను విసరడం, అవి తామరపూల మాదిరి నీళ్ల మీద తేలడం... అలా రాళ్లను విడిచేముందు వాటి మీద రామనామాన్ని లిఖించడంతో... అవన్నీ ఒక్క దరికి చేరి సముద్రం మీద వారధి నిర్మితమయ్యింది.

కేవలం వారధి నిర్మాణం వరకే కాదు, ఆ వారధిని దాటి లంకలోకి అడుగు పెట్టిన తరువాతైతే నీలుని పరాక్రమం వర్ణింప శక్యం కాదు. తూర్పువైపు సేనలకు నాయకత్వం వహిస్తూ లంకలో ప్రళయమే సృష్టించాడు. కుంభకర్ణుని కుమారుడైన నికుంభుని నిలువరించాడు. రావణాసురుని సేనానాయకుడైన ప్రహస్తునితో తలపడ్డాడు. శరీరమంతా రక్తం ఏరులై

❋ 'మొక్క'బడి ❋

# శుభప్రదం... సానుకూల ఫలితాలనిచ్చే పసుపు మొక్క

సుగంధ ద్రవ్య పంటలలో పసుపు ప్రధానమైనది. మన దేశంలో సగానికి పైగా పసుపు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోనే ఉత్పత్తి అవుతోంది. పసుపు దుంపల్లోని పచ్చదనం, సుగంధతైలం ఆహార పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను కలిగిస్తుంది. చర్మసౌందర్యానికి ఔషధంగా, రంగుల పరిశ్రమలలో కూడా దీనిని వాడతారు. మనం ఏ శుభకార్యం, పూజ తలపెట్టినా ముందుగా కావలసింది పసుపు. ఆ తర్వాత కుంకుమ. అలాంటి పసుపుమొక్కలను ఇంటి లోపల కుండీలో నాటవచ్చా? వాస్తు శాస్త్రం, మతగ్రంథాలు దీని గురించి ఏమి చెబుతున్నాయి? అనే విషయాలు తెలుసుకుందాం.



**శుభప్రదం**

జ్యోతిషశాస్త్రం ప్రకారం, పసుపు మొక్క ఆరోగ్యానికి, గురుబలానికి చాలా మంచిది. ఇంట్లో కుండీలో పసుపు మొక్కను నాటవచ్చు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఆర్థిక సమస్యల నుంచి బయటపడవచ్చు. దుష్టశక్తులు, ప్రతికూల ఫలితాలు తొలగి సానుకూల శక్తి ప్రవహిస్తుంది. ఇది మొత్తం కుటుంబాన్ని ప్రభావితం చేస్తుంది.

**లక్ష్మీకటాక్షం**

ఇంట్లో పసుపు మొక్కకు క్రమం తప్పకుండా నీరు పోయడంతో పాటు దానికి ఎరువులు కూడా

దోర్బల పూర్ణిమాస్వాతి



పారుతున్నా వెనక్కి తగ్గకుండా ప్రహస్తునితో కలియపడ్డాడు. చివరికి కొండ శిఖరాన్ని పెకలించి దానితో ప్రహస్తుని శిరస్సు మీద మోదడంతో, గెలుపు నీలుని పరమైంది. ప్రహస్తుని మరణంతో రాక్షసమూకంతా చెల్లాచెదురైపోయింది. ఇక రావణాసురుడు రంగంలోకి దిగక తప్పలేదు. రావణుడంతటి పరాక్రమవంతుడిని కూడా నీలుడు వదిలి పెట్టలేదు.

వానర చేష్టలతోనైనేతేమి, బలపరాక్రమాలతోనైతేనేమి నీలుడు తన శాయశక్తులా రావణుని తెగ చిరాకుపరిచాడు. చివరకు నీలుని సంహరించేందుకు రావణాసురుడు మహాశక్తిమంతమైన ఆగ్నేయాస్త్రాన్ని ప్రయోగించినా ఉపయోగం లేకపోయింది. నీలుడు అగ్నిదేవుని కుమారుడు కావడంతో అతని మీద ఆ అస్త్రం పనిచేయనే లేదు. ఆ తరువాత కూడా నీలుడు మహోదరుని వంటి రాక్షస ప్రముఖులనెందరినో సంహరించాడు. మరోవైపు రాముని చేతిలో రావణుడు హతుడు కావడంతో యుద్ధం పరిపూర్ణమైంది. అలా రామకథలో నీలుని పాత్ర చిరస్థాయిగా మిగిలిపోయింది. అయితే కొన్ని కారణాంతరాలవల్ల నీలుడి పాత్ర అంతగా ప్రాచుర్యం పొందలేదు. ★

వేస్తూ ఏపుగా పెరిగేలా చూడండి. మొక్క చుట్టూ పరి శుభ్రంగా ఉండేటట్లు చూసుకోండి. లక్ష్మీదేవికి పసుపు మొక్క ఎంతో ప్రీతికర మైనదని నమ్మకం. ఈ మొక్కను శుభ్రంగా ఉంచిన ఇంట్లో లక్ష్మీకటాక్షం ఉంటుందని విశ్వాసం.

**కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ**

వాస్తుశాస్త్రం ప్రకారం, పసుపు మొక్క గొప్ప లక్షణం ఏమిటంటే.. దానిని నాటిన ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య పరస్పర అనురాగం పెరుగుతుంది. ప్రతికూల శక్తులు ఇంటిని వదిలి పారిపోతాయి. గురువారం విష్ణువుకు పసుపు తిలకం పూస్తే.. ఆయన భక్తులు కోరిన వరాలను ఇస్తాడు.

**ఇంటి వాస్తు దోషానికి చెక్**

పసుపు మొక్క మీ ఇంటి వాస్తు దోషాలను కూడా తొలగిస్తుంది. ఇంట్లోని వ్యక్తుల మధ్య పరస్పర అనురాగాన్ని కొనసాగించడానికకుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు బలపడడానికి దానిని వాయవ్య దిశలో నాటడం శుభప్రదం. ఆర్థికంగా కూడా మంచి జరుగుతుంది. జాతకంలో బలహీనంగా ఉన్న గురు గ్రహం బలపడుతుంది. అంతేకాదు, దీంతోపాటు ఇంటి నుంచి నెగెటివ్ ఎనర్జీ బయటకు వెళ్లిపోతుంది.


పసుపు మాల వేసి ఏ మంత్రాన్ని పఠించినా శుభం కలుగుతుందని పెద్దలు చెబుతారు. ఆర్థికపరమైన అడ్డంకులు, ఇబ్బందులూ తొలగిపోతాయి. వినాయకుడి అనుగ్రహం వల్ల అసామాన్యమైన తెలివి తేటలు లభిస్తాయి. పసుపు మొక్కను పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని కూడా అంటారు. ★

❊ తాత్విక 'కథ' ❊

ఓ కుర్రాడు ప్రతి రోజు మధ్యాహ్నం సమయంలో తోటమాలి నిద్రిస్తున్నప్పుడు మామిడి తోటలోకి వెళ్లి పండ్లను తెలివిగా దొంగిలించే వాడు. తోటలో ప్రతి చెట్టుకు ఎన్ని కాయలు ఉన్నాయో మాలికి బాగా తెలుసు. చెట్లకు నీళ్లు పెడుతున్నప్పుడు ఓ మామిడి చెట్టుకు కాయలు తక్కువగా ఉండటం గమనించాడు. నా లెక్కకు మామిడి కాయలు తక్కువగా ఉన్నాయే! లోలోపల తర్జన భర్జన పడ్డాడు. 'రాత్రిళ్లు మెలకువగానే ఉంటాను పోయే అవకాశమే లేదు' అనుకుని ఆ రోజు మధ్యాహ్నం మెలకువగానే ఉన్నాడు. కుర్రాడు గోడ ఎక్కి తొంగి చూసి మాలి మేలుకొనే ఉన్నాడని ఆ రోజు తన ప్రయత్నం విరమించాడు. మరుసటి రోజు కూడా మాలి అప్రమత్తంగా ఉండటంతో ఆ రోజు కూడా తన ప్రయత్నం మానుకున్నాడు.

మాలికి అర్థమైంది. ఇవి మధ్యాహ్నం సమయంలోనే పోతున్నాయని, ఆ రోజు మధ్యాహ్నం గురక పెట్టి నిద్రపోతున్నట్లు

# క్షమా మహిమ



నటించాడు. యథాప్రకారం, కుర్రాడు గోడ దూకి తోటలో అడుగుపెట్టి కొన్ని మామిడి కాయలు కోసుకుని సంచిలో వేసుకొని గోడ ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా, మాలి అతన్ని ఒడిసి పట్టుకొని రెండు దెబ్బలు వేశాడు. మరో దెబ్బ వేయడానికి చెయ్యి ఎత్తుతుండగా 'క్షమించండి. నాకు తండ్రి లేదు. అమ్మకు అనారోగ్యంగా ఉంది. పనేమీ చేయలేకపోతోంది. కొన్ని మామిడి కాయలు కోసుకుని వెళ్లి అమ్మి, అమ్మకు మందులు తెచ్చి ఇస్తున్నాను. ఇంకెప్పుడు దొంగతనం చేయను. నన్ను కొట్టకండి' అని వేడుకున్నాడు. ఆ మాటకు మాలి 'అందుకే సమాజంలో నువ్వు గౌరవంగా, విధేయతతో బతకాలి' అన్నాడు. ఆ మాటలు ఆ కుర్రాడి మీద తీవ్ర ప్రభావం చూపాయి. ఆ కుర్రాడే ఆ తర్వాత అత్యంత నిజాయతీతో జీవించిన నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి.

తోటమాలి క్షమాపూర్వక మాటలే ఆ పసిహృదయం మీద అమిత ప్రభావం చూపాయని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు కదా! ★




# వరాహమిహిర

8

ఆ నాటి రాత్రి ఎంత ప్రయత్నించినా మిహిరునికి నిద్ర రాలేదు. ఖనా గురించిన ఆలోచనలు ఒకవైపు, ఆమె గురించి తలపులు తప్పు అన్న భావమొకవైపు అతని కనురెప్పలు వాలనీయలేదు.

ఖనా నలుపు రంగులో ఉండడానికి కారణ మేమిటి? ఆమె తండ్రి తెలుపు. తల్లి నలుపేమో? వర్తక రీత్యా భరతభూమికి ఎన్నోసార్లు వెళ్లిన డేరియస్ ఆ దేశ స్త్రీని వివాహం చేసికొని ఉండవచ్చును. ఇంతకూ ఖనా అన్న పదానికి అర్థమేమిటి? పారశీక భాషలో ఆ పదం లేదు. సంస్కృత భాషలో లేదు. గ్రీకు భాషలో కూడా వినలేదు.

ఆలోచన ఏల? ఆ పదం అర్థాన్ని డేరియస్‌ని అడిగి తెలుసుకొంటే మేలు.

మిహిరుని నిద్రాదేవి కరుణించే సమయానికి తూర్పున వెలుగురేఖలు కనిపించినాయి. అతడు లేచి, దినచర్యను ప్రారంభించినాడు.

* * *

నాలుగు దినముల తర్వాత మిహిరుని డేరియస్‌ని ప్రశ్నించే అవకాశం వచ్చింది. ఆనాడు ఖనా తన స్నేహితుల ఇంటికి వెళ్లిన కారణంగా ఖగోళశాస్త్ర బోధన లేదు. మిహిరుడు తన సందేహాన్ని డేరియస్ ముందుంచినాడు.

"ఖనా అన్న పదానికి అర్థమేమిటి?"

"నాకును అంతగా తెలియదు. నేను విన్నది నిజమో, కాదో!" ఆశ్చర్యంగా చూసిన మిహిరునితో డేరియస్ "ఆమె పేరు గురించి వచ్చిన సందేహం ఆమె శరీర వర్ణం గురించి రాలేదా?" అని అడిగి నాడు.

మిహిరుడు మౌనం వహించినాడు. తనకు సందేహం వచ్చిన మాట నిజమే... కానీ అడగడం మర్యాద కాదు.

"ఈ విషయమిదివరలో ఎవరికీ చెప్పలేదు. నా పుత్రులకు కూడా తెలియదు. మీరు పర రాజ్య వాసులు కావడం చేత మనస్సు విప్పి చెప్పగలుగుతున్నాను".

మిహిరుడు ఏమీ మాట్లాడలేదు. డేరియస్ చెప్పసాగాడు.

"నేను వర్తకుడని మీకు తెలుసును. దక్షిణ భారతదేశంలో ఇనుము కొని, దమాస్కస్ నగరంలో విక్రయించేవాడను. దమాస్కస్ కత్తులకు ప్రసిద్ధి. అక్కడ తయారుచేసిన కత్తుల పదును విశ్వవిఖ్యాతం. ఒక వెంట్రుకను క్రిందకు వదలి, దాని దారిలో దమాస్కస్ కత్తి ఉంచితే, వెంట్రుక తెగిపోతుంది. అంత పదునైన కత్తుల నిర్మాణానికి నేను ఇనుము అమ్మేవాడను."

'వెంట్రుక తెగిపోతుందా? అతిశయోక్తి కాబోలును. ఇంతకూ ఈ నగరమెక్కడ ఉన్నదో!' మిహిరుడికి లోలోపల సందేహం

"ఒకసారి దక్షిణ భారతదేశంలో ఇనుము కొని, ఓడలోకి ఎక్కించే ప్రయత్నంలో ఉండగా ఒక వింత దృశ్యం కనబడినది. ఒక యువతి పసిబిడ్డతో పరుగెత్తుకొని వచ్చి, ఆ పసికందును సముద్రంలో పారవేయబోయింది. ఆమె వెనుకనే వృద్ధ దంపతులు పరుగున వచ్చి ఆమెను ఆపే ప్రయత్నం చేయ సాగినారు. నా ప్రక్కనే ఉన్న నా భార్య అక్కడకు వెళ్లి, ఆమె చేతిలోని బిడ్డను బలవంతంగా తీసికొని నా వద్దకు వచ్చింది".

మిహిరుడు వింటూ ఉండిపోయినాడు.

"పారశీక భాష, దక్షిణ దేశ భాష తెలిసిన వారి సహాయంతో మా మధ్య సంభాషణ నడచింది. పసిబిడ్డ జన్మ చక్రం చూసిన జ్యోతిష్కులు ఆ పాప అల్పాయుష్కురాలని తెలియచేసినారట. కన్నబిడ్డ మృత్యువు కోసం ఎదురు చూస్తూ ఉండటం తన వల్ల కాదనీ, ఇప్పుడే చంపివేస్తాననీ బాలెంత తన బిడ్డతో వచ్చింది. తల్లిదండ్రులు ఆపే ప్రయత్నం చేశారు".

మిహిరుడు నిట్టూర్చినాడు. ఎట్టి పరిస్థితిలోనూ ఒక వ్యక్తి ఆయుః పరిమాణం కానీ, మరణ సమయం కానీ చెప్పరాదు. ఎందరు జ్యోతిష్కులకు ఆ నియమం గురించి తెలుసు? తెలిసినా పాటించే వారెందరు?

డేరియస్ "ఆ బాలెంత ప్రవర్తన ఎంతకూ అర్థం కాలేదు. బిడ్డ చనిపోతుందో, బతికే ఉంటుందో... ఒకవేళ జ్యోతిష్కుడు నిజమే చెప్పినా పసికందును చివర ఘడియల వరకూ ప్రేమగా సాకవలసిన బాధ్యత తల్లికి లేదా?" అని అన్నాడు.

మిహిరుడు "ప్రసవించిన స్త్రీల శరీరంలో వచ్చినట్టే, మనసులోనూ అనేకమైన మార్పులు రాగలవు. ఆమెలో ఆందోళనను, నిరాశా నిస్పృహ లను ఔషధ ప్రక్రియ ద్వారా తగ్గించవచ్చును"



అన్నాడు.

దేరియస్ ఆశ్చర్యంగా "మిహిరాచార్యా! మీకు వైద్యశాస్త్రంలో కూడా ప్రవేశమున్నదా?" అని అడిగినాడు.


"ఆచార్య శబ్దం వలదని మనవి. నేను విద్యార్థినే. జ్యోతిశ్శాస్త్రమునకు అనుబంధంగా ఉన్న వైద్య విశేషాలను నేర్చుకున్నాను."

దేరియస్ పాత సంగతులు తెలియజేస్తూ "బాలెంత నా భార్య ఒడిలో తల పెట్టుకుని దుఃఖించింది. ఎంతో గొప్ప జీవితం గడపగలదన్న ఆశతో బిడ్డకు ఖనా అన్న పేరు పెట్టుకున్నదట. ఖనా అంటే గొప్ప అని అర్థమట కదా!" అని అన్నాడు.

ఖనా అని కాకుండా ఘనా అని అనవలెనన్న మాట. దక్షిణ ప్రాంతంలోని తమిళ భాషలో క, ఖ, గ, ఘ లను తేడా లేకుండా పలుకుతారు. సంస్కృత పండితులైతే సరిగా చెప్పగలరు. ఏ పురోహితులనో అడిగి పేరు పెట్టినట్లున్నది.

దేరియస్ "ఇంతకూ పసికందు మరణం సమీపంలోనే జరగగలదని చెప్పినది బాలెంతరాలి మేనమామయేనట. ఆయన జ్యోతిశ్శాస్త్రవేత్తట. ఆయన చెప్పిన విషయాలేవీ తప్పలేదట" అన్నాడు.

"నా భార్య ఆ యువతితో బిడ్డను సముద్రంలో పారవేయవలదనీ, తాను పెంచుతాననీ, పసికందు మరణం చూసినా ఆ దుఃఖం భరించలేననీ అన్నది. యువతి వెంటనే అంగీకరించింది. ఆమె గర్భవతి



అయిన నెలనాళ్లకే ఆమె భర్త గతించినాడట. కొందరి జీవితాలు దురదృష్టంతోనే మొదలవు తాయి కాబోలు. నేను వృద్ధ దంపతులతో మా ఓడ కదిలేందుకు ఇంకా పదిరోజుల సమయం ఉందనీ, ఈలోగా ఎప్పుడయినా వచ్చి శిశువును తీసికొని పోవచ్చుననీ చెప్పాను. వారు రానే లేదు. అటువంటి మనుషులుంటారంటే నమ్మశక్యం కాలేదు".

"మానవ ప్రకృతి విచిత్రమైనది. ఎన్నటికీ అర్థం కానిది మనుష్య మనస్తత్వమే".

"పసిబిడ్డతో నేనూ, నా భార్యా వ్యాపార కార్యక్రమాలన్నీ ముగించుకుని రెండేళ్ల తర్వాత పారశీక రాజ్యానికి తిరిగి వచ్చాం. ఈ నగరంలోనే చదువుకుంటున్న నా పుత్రులు ఖనా తమ చెల్లెలు అనే అనుకున్నారు. బంధు మిత్రులందరూ ఖనా మా కన్నబిడ్డ అనే భావించారు. దక్షిణ భరతభూమి ఉష్ణదేశం కనుక నల్లని బిడ్డ కలిగిన దనుకున్నారు. ఈనాడెందుకో మీకు మాత్రమే నిజం చెప్పాను."

మిహిరుడు మాట్లాడలేదు.

"నా భార్య రెండేళ్ల క్రిందట మరణించినది. నా పుత్రుల వ్యాపారం కోసం దేశదేశాలకు వెళ్లి రావడం పరిపాటి. మీరు మా ఇంట ఉండడం నాకు ఆనందదాయకం. ప్రస్తుతం ఇంట ఇద్దరమే నేనూ, ఖనా."

చీకటి పడసాగింది. మిహిరుడు నక్షత్రపటం రాయాలన్న ఉద్దేశంతో లేచినాడు.

దేరియస్ నెమ్మదిగా "ఖనాకు వివాహ ప్రయత్నం ప్రారంభించాలి. ఖనా శ్యామలాంగి. పారశీక యువకులు నలుపు రంగును ఇష్టపడరేమో! పారశీక రాజ్యంలో పెరిగిన యువతిని భరత ఖండపు పురుషులు అంగీకరించగలరా? అహుర మజ్ద అనుగ్రహించుగాక" అని అన్నాడు.

ఆయన తనలో తాననుకున్నాడా, లేక తనతో చెప్పినాడా అన్న సందేహం మిహిరునికి కలిగింది.

* * *

రెండు నెలల తర్వాత ఒకనాటి ఉదయము దేరియస్ మిహిరునితో "మా చిన్న కుమారుడు త్వరలోనే ఇక్కడకు రాగలడు. నిన్ననే అతని నౌక రేవు పట్టణం చేరినదని వార్త అందింది. దక్షిణ భారతంలోని మసూలియాలో వస్త్రాలు కొని రోమ్ నగరంలో విక్రయించే వ్యాపారమతనిది. నా జ్యేష్ఠ పుత్రుడు డమాస్కస్ నగరంలో ఇనుము అమ్మే వ్యక్తిని స్వీకరించినాడు" అన్నాడు.

"మీ కుమారుని చూడగలుగుతున్నందుకు

ఆనందంగా ఉంది" అని అన్న మిహిరుడు "రోమ్ నగరమెక్కడ ఉన్నదో" అని అనుకున్నాడు.

(మసూలియా=నేటి మచిలీపట్టణ ప్రాంతం, మస్లిన్ వస్త్రాలన్నమాట మసూలియా నుంచే వచ్చినది)

* * *

ఆనాడు అతని ఉపాధ్యాయుడు ''నేను నేర్పగలిగిన యవన ఖగోళ శాస్త్రమంతా నేర్పినాను. నేను బోధించిన గ్రీకు జ్యోతిష్యం కన్నా నీ వద్ద నేర్చుకున్న భారతీయ జ్యోతిషమే ఎక్కువ" అన్నాడు.

మిహిరుడు వినయంగా "అదెంతటి మాట? మీ వద్ద నేను చాలా నేర్చుకున్నాను" అన్నాడు.

"నీకు నేను ప్రాథమిక విషయాలే నేర్పినాను. నీకు విశేషాంశాలు నేర్చుకొనాలని ఉంటే గ్రీకుల విద్యా రాజధానికి వెళ్లడం మంచిది. అక్కడ ఉన్న గ్రంథాలయం ప్రసిద్ధి చెందినది. విద్యావేత్త లనేకులున్నారు."

"ఏథెన్సు నగరమా?" విద్యాభ్యాస సమయంలో మిహిరునికి ఏథెన్సులో శాస్త్రవేత్తలెక్కువగా ఉండే వారనీ, స్పార్టానగరం వీరులకు నివాసమనీ తెలిసింది.

గురువు నిర్వేదంతో నవ్వి "ఎప్పటి ఏథెన్సు నగరం? రోమ్ పాలకులు గ్రీసును జయించిన తర్వాత ఆ నగరంలో శోభ లేనే లేదు. ప్రస్తుతం పంగితులకు అలెక్సాండ్రియా ఆలవాలం" అన్నాడు.

రోము నగరం పేరు ఈనాడు రెండవసారి వినబడినది. ఇంతవరకు ఆపేరే వినలేదు. డమాస్కస్, అలెక్సాండ్రియా పేర్లు మాత్రం తనకు తెలియదా? ఆకాశ మార్గాన పయనించే తారల గురించి నేర్చుకొనటమే కానీ భూమిపై ఉన్న రాజ్యాలు, నగరాలు తనకు తెలియనే తెలియవు.

మిహిరుని ముఖంను పరిశీలనగా చూసిన అతని గురువు, "నీకు గ్రీసు చరిత్ర తెలిసినట్లు లేదు. గ్రీకు జాతి బహు ప్రాచీనమైన నాగరిక జాతి...." అంటూ కొన్ని వివరాలు చెప్పి ఆ తర్వాత అలెక్సాండరు దండయాత్రలను వర్ణించి చెప్పాడు.

"అలెక్సాండరు తర్వాత అతడు స్థాపించిన సామ్రాజ్యం నాలుగు ముక్కలుగా విడిపోయింది. ఆ ముక్కలలో రెండింటిని – ఏథెన్సు, అనటోలియాలను రోమ్ పాలకులు జయించారు. పారశీక సామ్రాజ్యం మూడవ ముక్క. అందులో మనమున్న భాగాన్ని పారశీకులు తమ వశం చేసికొన్నారు. మిగిలిన భాగం గ్రీకుల క్రిందే ఉన్నది. నాలుగవది ఈజిప్టు మాత్రమే పూర్తిగా గ్రీకులదిగా ఉన్నది. ఈజిప్టులోనే అలెక్సాండ్రియా నగరమున్నది. రోమ్ పాలకులు ఈజిప్టును జయించే ప్రయత్నంలో ఉన్నారని విన్నాను. నీవు ఇంకను విద్యను అభ్యసించ వలెననుకుంటే త్వరలోనే అలెక్సాండ్రియా వెళ్లడం మంచిది".

"చిత్తం."

మిహిరుడు ఉపాధ్యాయుని వద్ద సెలవు తీసికొని, ఇంటికి వస్తూ రోమ్ పాలకులు దుర్మార్గుల వలె ఉన్నారు. తాము జయించిన రాజ్యాలలో కప్పం స్వీకరించడం రాజధర్మం కానీ, నగరాలను నాశనం చేయతగునా? భారతీయ ధర్మానికీ, ఇతర రాజ్య సంప్రదాయాలకూ పోలిక లేదేమో! అనార్యులన్న మాట అందుకే వాడుతున్నారా? ఆకాశం నుండి భూమి వైపునకు దృష్టి సారించి, రాజ్యాల గురించీ, రాజుల గురించీ తెలిసికోవడం మంచిది'' అనుకున్నాడు.

* * *

రోమ్ నగరం. జూలియస్ సీజర్ తన గృహంలో ఆలోచనామగ్నుడై ఉన్నాడు. ధనహీనులు నివసించే ప్రాంతంలో సాధారణమైన ఇల్లు ఎక్కడ, జూపిటర్ దేవుని ప్రధాన పూజా నిర్వహకుడి కుమారునిగా నివసించిన విలాస భవనమెక్కడ? తాను తండ్రి ఆజ్ఞను ధిక్కరించి రాజ్యాధికారం కోసం ప్రయత్నించకుండా ఉండవలసినదా? ఏమి, ఇటువంటి ఊహలు మనసులో ప్రవేశిస్తున్నాయి? తాను ఏనాటికైనా అధికారం చేపట్టవలసినదే. తన వంటి మహావీరుడు రాజ్యం ఏలాలి కానీ, పూజలు చేయరాదు.

జూలియస్ సీజర్ ఆలోచనలను భగ్నం చేస్తూ అతని భార్య కొర్నీలియా "ఏనాడైనా మీకు తండ్రి ఆజ్ఞను ధిక్కరించినందుకు పశ్చాత్తాపం కలిగినదా?" అని అడిగింది.



రోమ్ నగరం. జూలియస్ సీజర్ తన గృహంలో ఆలోచనామగ్నుడై ఉన్నాడు. ధనహీనులు నివసించే ప్రాంతంలో సాధారణమైన ఇల్లు ఎక్కడ, జూపిటర్ దేవుని ప్రధాన పూజా నిర్వహకుడి కుమారునిగా నివసించిన విలాస భవనమెక్కడ? తాను తండ్రి ఆజ్ఞను ధిక్కరించి రాజ్యాధికారం కోసం ప్రయత్నించకుండా ఉండవలసినదా? ఏమి, ఇటువంటి ఊహలు మనసులో ప్రవేశిస్తున్నాయి? తాను ఏనాటికైనా అధికారం చేపట్టవలసినదే.

ఈమె నా హృదయంలో ప్రవేశించగలిగినదా అని ఆశ్చర్యపడిన జూలియస్ సీజర్ "అదేమి ప్రశ్న" అన్నాడు.

"మీ జనకులు నిశ్చయించిన స్త్రీతో పెళ్లి జరిగి ఉంటే మీ జీవితనౌక హాయిగా సాగిపోయి ఉండేది కదా!"

"కొర్నీలియా, నీ మాటలు నాకు అర్థం కావడం లేదు"

"ఈనాడు కొస్సీషియా మన ఇంటికి వచ్చింది. నాలుగు గుర్రాలు లాగే రథంలో దాసదాసీ జనంతో వచ్చి తానెవరో నాకు చెప్పింది. మీ తండ్రిగారి మాటను కాదని మీరు నన్ను వివాహం చేసుకున్న విషయం తెలిసినప్పుడు చాలా బాధపడినదట. నేడు మీ దీన స్థితిని చూసి మీతో వివాహం కాకపోవడమే మేలనుకుంటున్నదట".

"నీ మీద నాకు ప్రేమ కలిగింది. మన వివాహం జరిగింది. ఆమె దుఃఖంతో కానీ, ఆనందంతో కానీ మనకేమి?

"ఆమె మీ భార్య అయితే, భోగభాగ్యాలతో సుఖంగా ఉండే వారు కదా".

"అదే మాట నేనంటే నీకెలా ఉంటుంది? ప్రేయసీ, కొర్నీలియా, నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. ఎట్టి పరిస్థితిలోనూ నిన్ను వదలి ఇదివరలో ఉండలేదు. ఇకపై ఉండలేను. నా సర్వస్వమూ నీ పాదాక్రాంతము చేసిన సంగతి నీకు తెలియదా?"

కొర్నీలియా అతని ప్రక్కనే కూర్చుని "నాకు తెలుసు. అయినా ఎందుకో భయం వేసింది" అన్నది.

"నా ప్రేమ ఎంత గాఢమైనదో ఈ రాత్రి నీకు మరొకసారి రుజువు చేయగలను" అని అన్నాడు.

కొర్నీలియా ముఖం మీద సిగ్గుతో కూడిన మందహాసం మెరిసింది.

* * *

ఆనాటి సాయంకాలం జూలియస్ సీజర్‌కు లేఖ వచ్చింది. 'రోమ్ నగరానికి నీవు వచ్చిన వార్త వినటమే కానీ నీ దర్శనభాగ్యం కలుగనేలేదు. నన్ను చూడాలన్న కోరిక నీకు లేకపోవచ్చును కానీ, కుమారుని చూడడానికైనా వచ్చి ఉండవచ్చును కదా! నా భర్త ఊరిలో లేదు. ఇంతకుమించిన మంచి సమయం నీకు ఇప్పటిలో లభించదు.'

తన ప్రేయసి సెర్విలియా లేఖను రాసినదని జూలియస్ సీజర్ గ్రహించినాడు. వివాహమైన తర్వాత తానామెను మరచిపోయినాడా? లేదు. తన హృదయంలో ఆమె కదలాడుతూనే ఉన్నది. రోమ్‌ను తాను వదలిపోవలసి వచ్చింది. ఆపైన అనేక కష్ట నష్టాలను అనుభవించి తిరిగి రాగలిగినాడు. ఆమెను అనునయించడం ఆవశ్యకం. అంత కన్నా ముఖ్య మైనది తన కుమారుని చూడడం. పుత్ర పరిష్వంగ సౌఖ్యానికి మించినదేముంది? (సశేషం)



# మతమార్పిళ్లతో అస్థిరత

జనవరి 25 నుండి 30 వరకు మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లా గోద్రిలో జరిగిన "మహాకుంభ్"కు దేశం నలుమూలల నుండి పది లక్షలకు పైగా బంజారాలు, లంబడా సమాజాలకు చెందిన ప్రజలు ఆనందోత్సాహాలతో హాజరయ్యారు. 2006లో గుజరాత్‌లో శబరికుంభ్, 2020లో మధ్యప్రదేశ్‌లో నర్మద కుంభ్ జరిగాయి. ధర్మాచార్యుల సమ్మేళనానికి కుంభ అని పేరు. దేశంలో వివిధ ప్రాంతాల నుండి ధర్మాచార్యులు విచ్చేసి, సామాజిక, జాతీయ అంశాలను చర్చించి, మార్గదర్శనం చేస్తారు. ప్రార్థనలు చేసి ఆశీస్సులను అందజేస్తారు.

అనేక ఆలోచనలను, భావనలను మథనం చేయటం ద్వారా జాతి తన మార్గాన్ని, గమ్యాన్ని ఎప్పటికప్పుడు మరింతగా నిర్దుష్టం చేసుకుంటుంది. సుస్పష్టం చేసుకొంటుంది. కుంభమేళాల నిర్వహణలో, లక్ష్యాలలో తేడా ఏమీ ఉండదు. నిర్వహించే స్థాయి, నిర్వహణ ప్రదేశంలోనే తేడా తప్ప, మిగిలిన అంశాలలో తేడాలు ఏమీ ఉండవు.

**బంజార కుంభ ఎందుకు?**

మతాన్ని అనుసరించేవారికి, ధర్మాన్ని అనుసరించేవారికి ప్రాపంచిక, వైయక్తిక దృక్పథాలలో తేడాలుంటాయి. మతాన్ని అనుసరించే వారివల్ల




పంకజ్ జగన్నాథ్ జైస్వాల్

**రచయిత, వక్త, విద్యావేత్త**


ధర్మాన్ని అనుసరించేవారు పలు ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రపంచ మంతటా ఇదే పరిస్థితి నెలకొంది. మతాన్ని అనుసరించే వారి వల్లనే పర్యావరణం ప్రమాదంలో పడుతుంది. క్రైస్తవ మిషనరీలు ఇతరులను తమ మతంలోకి మార్చేం దుకు గట్టి ప్రయత్నం చేస్తున్నాయి. సమాజంలో భేదాలు, అస్థిరత్వం సృష్టించేందుకే మతమార్పిళ్లకు పాల్పడుతున్నాయి.

వారి లక్ష్యం ఏమిటి? బలవంతంగానో, ప్రలోభపెట్టో క్రైస్తవ మతంలోకి తీసుకొని వచ్చినంత మాత్రాన, వారు సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవనం గడప గలుగుతున్నారా? వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు మెరుగుపడ్డాయా?

ఇతర మతాలను, తెగలను మనం తప్పక గౌరవించాలి. కాని క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితుల గురించిన అజ్ఞానం చాలా ప్రమాదకరం. క్రైస్తవ మతం అంత గొప్పదైతే, క్రైస్తవ దేశాలలో ప్రజలు ఎందుకు రకరకాల మానసిక జబ్బులతో, వ్యాధులతో సతమతమవుతున్నారు? మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు పెద్ద ఎత్తున ఎందుకు బానిసలు అవుతున్నారు? అమెరికా వంటి దేశాలలో హింసోన్మాదం ఎందుకు అంత ఎక్కువగా ఉంది? కాథలిక్కులు, ప్రొటెస్టెంటు మధ్య భేదాలు ఎందుకంత తీవ్రస్థాయిలో ఉన్నాయి? మన దేశంలో క్రైస్తవులలో కులవివక్ష ఎందుకంత వికృత స్థాయిలో ఉంది? అనేక క్రైస్తవ దేశాలు సామాజికంగా, ఆర్థికంగా ఎందుకు దెబ్బతింటున్నాయి? పతనం అవుతున్నాయి?

అనేకమంది పాశ్చాత్య క్రైస్తవులు సనాతన ధర్మం పట్ల ఆకర్షితులై, దానిని అనుసరిస్తున్నారు. హార్ట్ లివింగ్ సంస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్, ఈషా ఫౌండేషన్ జగ్గీవాసుదేవ్, మాతా అమృతానందమయి వంటి ఆధ్యాత్మిక గురువులు, స్వామి నారాయణ, ఇస్కాన్ వంటి సంస్థలకు ప్రపంచమంతటా శిష్యులు, అనుయా యులు ఉన్నారు. కాని ఈ ఆధ్యాత్మిక గురువులుకాని, సంస్థలను కాని మతం మార్చటానికి ఎన్నడూ ప్రయత్నించలేదు. తమతమ మతాలలో కొనసాగు తూనే సనాతన ధర్మాన్ని అనుసరించాలని చెప్పారు. అందుకు భిన్నంగా క్రైస్తవ మత ప్రచారకులు హిందువులను మతం మారాలని

కోరుతున్నారు, బలవంతపెడుతున్నారు. మతం మారిన వారిని సనాతన ధర్మ ద్వేషులుగా తయారుచేస్తున్నారు. సనాతన ధర్మానికి, ఇతర మతాలకు ఉన్న ఈ ముఖ్యమైన తేడా కారణంగానైనా సనాతన ధర్మాన్ని మనం పరిరక్షించుకోవాలి. వ్యక్తుల వికాసానికి, సమాజాల సమగ్ర ఎదుగుదలకు, పర్యావరణ పరిరక్ష ణకు సనాతన ధర్మం వర్ధిల్ల గలగటం అవసరం. సనాతన ధర్మ సామాజిక, ఆధ్యాత్మిక విలువలను సమూలంగా నాశనం చేసేందుకు ఎంతకైనా తెగిస్తున్న క్రైస్తవ మిషనరీల విష ప్రచారాన్ని అడ్డు కొనేందుకు అందరూ నోరు విప్పి మాట్లాడాలి. మిషనరీల కార్యకలాపాలతో జరుగుతున్న హానికి విసుగెత్తిన క్రైస్తవులు సహా నోరువిప్పినప్పుడే సనాతన ధర్మం మనగలుగుతుంది. సమాజంలో శతాబ్దాల విభజనలను సరిదిద్దేందుకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్, మరి కొన్ని సంస్థలు పనిచేస్తున్నాయి. “మనందరం ఒకటే” అని మంత్రం చెబుతున్నాయి.

సేవ అంటే ఏమిటి? అందరి మంచి కోసం, పర్యావరణ పరిక్షణ కోసం నిస్వార్థంగా చేసేది సేవ. అన్నిటికంటే అతిముఖ్యమైన సేవ మానసిక మతవ్యాప్తి కాగా రెండవది పాగనిజం వ్యాప్తి. ఆ కారణంగా ధర్మాచార్యులు, బంజార సమాజం చొరవ తీసుకొని ఈ కుంభను నిర్వహిస్తోంది. ఏదో ఒక తెగలో కొత్త కొత్త మతాలు తరచుగా పుట్టుకొస్తు న్నాయి. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను విడదీస్తున్నారు. ఏ చిన్న ప్రాతిపదిక దొరికినా, దాని ఆధారంగా విడదీస్తున్నారు. ఎన్నికలలో గెలవటానికి సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. వాటివల్ల వచ్చే దుష్ఫలితాల గురించి ఎవరికీ పట్టటం లేదు. సనాతన ధర్మాన్ని స్వార్థం కోసం విధ్వంసం చేయటానికి పూనుకొంటున్నవారి ఎత్తుగడలను, మోసాలను సమాజం దృష్టికి తీసుకొని రావటానికి కుంభమేళాలు నిర్వహిస్తున్నారు. కనుక అటువంటి చొరవను అందరూ సమర్థించాలి.

**మతమార్పిళ్లు**

ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలో ముస్లిం బంజారాలు ఉన్నారు. ముకారు, ముజలామ్స్ కూడా బంజారుల వారసులే. ఔరంగజేబు కాలంలో పెద్ద ఎత్తున బలవంతపు మతమార్పిళ్లు జరిగాయి. వాటిని బంజారాలు వీరోచితంగా ప్రతిఘటించారు. ఏ కొద్ది మందో భయపడి, ఇస్లాంలోకి మళ్లారు. వాయువ్య

> **భారతీయ సంస్థలు సనాతన ధర్మం ఆధారంగా పాశ్చాత్యులకు ఆధ్యాత్మిక శిక్షణ ఇస్తున్నాయి. మనో నిగ్రహాన్ని అలవర్చుకోవట మెలాగో నేర్పుతున్నాయి. ఇవన్నీ మానవాళి పట్ల ప్రేమతో చేస్తున్న నిస్వార్థమైన సేవలు తప్ప రహస్య ఎజెండాతో అందిస్తున్న సేవలు కావు. కాని, క్రైస్తవ మిషనరీలు నిస్వార్థంగా సేవలు అందించటం లేదు. వాటి సేవల వెనుక సేవార్థుల మత మార్చాలనే కుట్ర దాగి ఉంది.**

ప్రశాంతతో జీవించటం ఎలా? అని నేర్పటం. భారతీయ సంస్థలు సనాతన ధర్మం ఆధారంగా పాశ్చాత్యులకు ఆధ్యాత్మిక శిక్షణ ఇస్తున్నాయి. మనో నిగ్రహాన్ని అలవర్చుకోవటమెలాగో నేర్పుతున్నాయి. ఇవన్నీ మానవాళి పట్ల ప్రేమతో చేస్తున్న నిస్వార్థమైన సేవలు తప్ప రహస్య ఎజెండాతో అందిస్తున్న సేవలు కావు. కాని, క్రైస్తవ మిషనరీలు నిస్వార్థంగా సేవలు అందించటం లేదు. వాటి సేవల వెనుక సేవార్థుల మత మార్చాలనే కుట్ర దాగి ఉంది. మతం మార్చటం కోసమే అవి సేవలు అందిస్తున్నాయి. సేవ వాటికి ఒక ముసుగు మాత్రమే. ఇంతకు ముందు చెప్పినట్లుగా, అనేక భారతీయ సామాజిక, మత, ఆధ్యాత్మిక సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నాయి. మతమార్పిడి ఎజెండా వాటికి లేదు.

**సామాజిక సమరసతకు వేదిక**

బంజార కుంభ వారి మంచి కోసం చేస్తున్న సంఘటితపరచే కార్యక్రమం. గత 15-20 సంవత్సరాలలో రెండు పెద్ద సవాళ్లు బంజార సమాజానికి ఎదురయ్యాయి. మొదటిది క్రైస్తవ భారత దేశంలోనూ, హైద్రాబాద్ నగరంలోనూ అటువంటి సమూహాలు కొన్ని ఉన్నాయి. వారిని తుక్కవాయ, ముకేరిలు అని పిలుస్తారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణాలలో కొందరు బంజారాలు క్రైస్తవంలోకి వెళ్లారు, అయినా పూర్వపు హిందూ ఆచారాలను వదలలేదు. పెళ్లికి ముందు పసుపు స్నానం, పెండ్లి ఊరేగింపు, హిందూ పండుగలను చేసుకోవటం మానలేదు.

**కులదేవతలు**

మహాకాళీమాత, జగదాంబమాత, మహాజారీ మాతలు బంజారాల కుల దేవతలు. బంజారాలలోని గౌర్ రాజవంశానికి మూలం మహా గౌరీమత. మన సంస్కృతిని, జాతిని పరిరక్షించేందుకు బంజారాలు ఎంతో కృషిచేశారు. అసమాన త్యాగాలు చేశారు. ధైర్య సాహసాలతో విదేశీయులపై పోరాటానికి దిగారు. వారి త్యాగాలు, అకుంఠిత దేశభక్తి, సాంస్కృతిక స్పృహకు వారికి జాతి సదా రుణపడి ఉంటుంది. వారికి మనం శుభాకాంక్షలు తెలియ చేద్దాం. వారి సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక ఉన్నతికి నిస్వార్థంగా కృషిచేద్దాం.

‘ఆర్గనైజర్’ నుంచి
అను: సారంగపాణి



# ధర్మజాగృతికి

**నా**లుగు రాష్ట్రాలలో మూడువేలకు పైగా ఉన్న బంజారా తండాలలో మతమార్పిళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయని, అనేకమంది మతమార్పిడి ముఠాల కుట్రల కారణంగా క్రైస్తవంలోకి మారుతున్నారని బంజార సమాజం గౌరవంగా చూసుకొనే బంజరముని, సోహర్‌గడ్ ప్రధాన అర్చకులు బాబూసింగ్ జి మహరాజ్ నివ్వెరపోయే ప్రకటన చేశారు. అయితే మతం మారిన వారినందరినీ, తిరిగి హిందూధర్మంలోకి తీసుకొని వస్తామని, మతమార్పిడి ముఠాల ఆటలు కొనసాగబోనివ్వమని ఆయన మహారాష్ట్రలో జనవరి 25న జరిగిన బంజార సమాజ్ కుంభమేళా సందర్భంగా ఉద్ఘాటించారు.

**జాగృతులను చెయ్యటానికే సమ్మేళనం**

బంజారాలను జాగృతం చేసేందుకు బంజార కుంభను ప్రత్యేకంగా నిర్వహించారు. అఖిల భారత ధర్మజాగరణ్ ప్రముఖ్ శరద్రావుఢోలే, మహా మండలేశ్వర్ గురు శరణానంద్, గోపాల చైతన్య, దేవాభగత్, యశ్వంత్ మహరాజ్, జితేంద్రనాథ్ మహరాజ్, ఆచార్య సాహెబ్‌రావు, బాబూసింగ్ , మహంత్ సంగ్రామ్ సింగ్, రాయసింగ్ మొదలైన ధర్మాచార్యులు వేదికపై ఆశీనులయ్యారు. బాలాజీ భగవాన్, గురునానక్ దేవ్, భరత మాత, సంత్ సేవాలాల్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, శాస్త్రోక్త దీపారాధన తర్వాత కుంభమేళా మొదలయింది.

**హిందూ సంఘటన కోసం**

ఎనిమిది రాష్ట్రాలలో 11వేల

దేవీదాస్ దేశ్‌పాండే



# 'బంజార కుంభ'

తండాలు ఉన్నాయని, వాటిలోని 3 వేల తండాల వారిలో కొందరిని క్రైస్తవ మిషనరీలు ప్రత్యక్షంగా మతం మార్చాయని బాబూసింగ్ తమ కీలక ఉపన్యాసంలో చెప్పారు. మధుర నుండి ధర్మాచార్యులు ఈ బంజార కుంభకు ప్రత్యేకంగా తరలి వచ్చారని చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, నుండి వచ్చిన ధర్మాచార్యులు మార్గదర్శనం చేశారు. గోర్‌బంజార, లంబడా నాయక సమాజం అనేకమంది ధర్మాచార్యులను, మునిపుంగవులను సమాజానికి యిచ్చిందని అన్నారు. బంజారుల మొట్టమొదటి కుంభ ఇప్పుడు జరుగుతున్నదని, ఇదొక మరువలేని చారిత్రాత్మక ఘట్టమని ఆయన అన్నారు.

దేశంలో గతంలో అనేకదాడులు జరిగాయని, వాటన్నిటినీ దేశం తిప్పికొట్టగలిగిందని అఖిల భారత ధర్మజాగరణ్ ప్రముఖ్ అన్నారు. "గ్రీకులు మన దేశం మీద దాడి చేశారు. కాలక్రమేణ వారు హిందూ సమాజంలో భాగమయ్యారు. కాని విదేశీ ముస్లింలు అత్యంత అమానుషంగా దాడులుచేసి, లక్షలాది మందిని భయపెట్టి, బలవంతపెట్టి, తమ కత్తిబలంతో దౌర్జన్యంగా మతం మార్చారు' అని గుర్తుచేశారు. క్రైస్తవ మిషనరీలు సేవ పేరుతో తమ కపటాన్ని, మోసాన్ని దుర్బుద్ధిని దాచి లక్షలాది మందిని క్రైస్తవులను చేశాయని అన్నారు. 'మతమార్పిడి' దైవాన్ని ఆరాధించే పద్ధతిలో మార్పునకు మాత్రమే దారి తీయలేదు. 7 ఈశాన్య రాష్ట్రాలలో 4 రాష్ట్రాలు పూర్తిగా క్రైస్తవ రాష్ట్రాలు అయ్యాయి' అని తెలియజేశారు. ఇప్పుడు వారి దృష్టి బంజార తండాల మీద పడిందని, 3వేల తండాలలో మతమార్పిళ్లు చేస్తున్నారని, క్రమంగా మిగిలిన తండాలకు కూడా విస్తరిస్తారని హెచ్చరించారు.

ధర్మాచార్యులు అందరూ ఈ పరిస్థితి పట్ల ఆందోళన చెందుతున్నారని గోపాల చైతన్య అన్నారు. ధర్మాన్ని పరిరక్షించేందుకు ధర్మాచార్యులు సంకల్పించారని, అందుకే ఈ కుంభమేళకు వచ్చినట్లు చెప్పారు. బంజారాలను జాగృతపరచి, జరగబోయే ప్రమాదం గురించి హెచ్చరించటానికే ఈ కుంభమేళా నిర్వహిస్తున్నామని మిషనరీల కుట్రలను, కుతంత్రాలను ప్రజలకు బట్టబయలు చేయటానికీ ఈ కుంభమేళాకు అన్ని ప్రాంతాలనుండి ధర్మాచార్యులు హాజరు అయ్యారని చెప్పారు.



భారతీయులు తమ దేశాన్ని మాతృభూమిగా కొలుస్తారని, తల్లి తర్వాత భారత్ తమకు అత్యంత ప్రీతిపాత్రురాలని, భరతమాత గౌరవం కోసం సైనికులు దేశ సరిహద్దుల వద్ద కాపలా కాసినట్లు గానే, ధర్మం కోసం ధర్మాచార్యులు సమాజంలో నిలబడి రక్షిస్తారని సంత్ సురేష్ అన్నారు. మనందరం సనాతన ధర్మాన్ని అనుసరిస్తున్న సనాతులమని, ఎప్పటికీ అలాగే కొనసాగుదామని అన్నారు.

మహామండలేశ్వర శరాణానంద్ మాట్లాడుతూ దేశమంతటా విస్తరించిన బంజారాలు దేశ వాణిజ్యంలో కీలకపాత్ర పోషించారని, ప్రాథమికంగా వారు ధార్మికులని కొనియాడారు. తిరుమలలో శ్రీ బాలాజీతో హాథీరాంబాబా పాచికలు ఆడారని, మన ధర్మానికి నమ్మకాలకు, విశ్వాసాలకు వారిద్దరే కేంద్ర బిందువులని అన్నారు.

వేదికపై ఆశీనులయిన ధర్మాచార్యులకు బంజారా స్త్రీలు సంప్రదాయ స్వాగతం పలికారు. 'వీరలక్ష్మి షాహ బంజార' నృత్యనాటికను సురేష్ జాదవ్ తమ బృందంతో ప్రదర్శించారు. భక్తి సంగీత కీర్తనలు ఆలపించారు. ★

## సేవాభారతి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**ఉప్పల్:** సేవాభారతి ఉప్పల్ భాగ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న విష్ణుపురి కాలనీ సేవాబస్తీలోని ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో 'ఉచిత వైద్య శిబిరం' జరిగింది. ఈ శిబిరంలో 85 మంది బస్తీ పేదలు ఉచిత వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. సేవాభారతి ప్రతి నెల మొదటి ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించాలని నిర్ణయమైనది. ఇది మొదటిశిబిరం. కార్యక్రమంలో నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ జనరల్ సర్జన్ డాక్టర్ రమేష్ (బోడుప్పల్ నివాసి), ఉప్పల్ భాగ్ సేవా ప్రముఖ్ లింగంపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు. ★

## మదనపల్లెలో హిందూ సమ్మేళనం



**మదనపల్లె :** జనవరి 29న మదనపల్లె జడ్పీ హైస్కూల్ మైదానంలో హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామీజీ పాల్గొని మార్గదర్శనం చేశారు. మదనపల్లె ఉత్తమ ఆధ్యాత్మిక కేంద్రమని, ప్రపంచానికే ఆధ్యాత్మిక శక్తిని అందించిన జిడ్డు కృష్ణమూర్తి నేల అని కొనియాడారు. ఇటీవల అయ్యప్పస్వామి పుట్టుకను కొందరు హేళన చేశారని, నాస్తికులు ఇలా విమర్శించడం దారుణమని పరిపూర్ణానంద స్వామీజీ అన్నారు. ★

# ఆదిభిక్షువు.. అమిత

సృష్టి స్థితిలయ కారకులలో శివుడు లయానికి అధిపతి. పునః సృష్టి జరగాలంటే లయం అనివార్యం. జీవికైనా, వస్తువుకైనా ఇది అనివార్యం. ఆయా జన్మల బాధల నుంచి జీవులను విముక్తులను చేయడమే రుద్రుడి ప్రథమ కర్తవ్యం. అందుకే శైవక్షేత్రాలను మోక్ష ప్రదాయికాలుగా చెబుతారు. ఆయన 'ఆదిభిక్షువు'వే అయినా అమిత దయాళువు, ఐశ్వర్యప్రదాత. అందుకే ' దారిద్ర్య దహన స్తుతి'లో వశిష్ఠ మహర్షి 'దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ' అని శ్లాఘించారు. ఆయన అనుకుంటే భక్తులకు ఏమైనా చేస్తాడు, ఏదైనా అనుగ్రహిస్తాడు. శివనామం సర్వోత్కృష్టం, మహిమోపేత మైనది. దీనికి సర్వశ్రేయస్సు, మంగళం, భద్రం తదితర అర్థాలు ఉన్నాయి. మహామహులైన కవులు శివస్తుతితోనే కావ్యరచనకు శ్రీకారం చుట్టారు, భక్తులకు మోక్ష మార్గాన్ని సులభతరం, సుగమం చేశారు. అష్టాదశ పురాణాలలో శివపురాణం నాలుగవది. పద్దెనిమిది పురాణాలకు గాను పదింటిలో శివతత్త్వం, శివమహిమల ప్రస్తావన కనిపిస్తుంది. సాక్షాత్తు మహే శ్వరుడే లక్ష శ్లోకాలతో, పన్నెండు సంహితలుగా దీనిని బ్రహ్మకు చెప్పగా అది బ్రహ్మ నుంచి నారదునికి, ఆయన నుంచి సనత్కుమారునికి, అక్కడి నుంచి వ్యాస భగవానుడికి చేరిందని, ఆయన ఆ పురాణ సారాంశాన్ని 24 వేల శ్లోకాలకు కుదించారని ప్రతీతి.

ఫిబ్రవరి 18
మహా
శివరాత్రి



శివుడు దిగంబరుడు. దిక్కులనే వస్త్రంగా ధరించాడు. ఆకాశం జటాజూటంగా (వ్యోమకేశుడు), దిక్కులే వస్త్రాలై (దిక్+అంబరుడు) దిగంబరుడుగా, చంద్రుడు సిగపూవుగా, స్థిరమైన ఆనందమే స్వరూపంగా ఉంటావు' అని శంకర భగవత్పాదులు శివతత్త్వాన్ని కీర్తించారు. 'నేను చెబుతున్నది సత్యం. ఇది కేవలం స్తోత్రం కాదు. మన హృదయపుష్పాలను శివార్పణ చేస్తే చాలు. ముక్తి కరతలామలకం అవుతుంది' అని తమ నూరు శ్లోకాల 'శివానందలహరి' లో ఘంటాపథంగా చెబుతారు.

శివతత్త్వంలో రుద్ర, శివ, ఈశ్వర అనే పేర్లు ప్రధానమైనవి. 'రుద్ర' అనే శబ్దానికి (రుద్=రోదనం/దుఃఖం) ద్రవింపచేయగలవాడు అని అర్థం. శివ అంటే మంగళకరుడని, ఈశ్వర అంటే సర్వనియామక ప్రభువు అని భావం. ఆయనకు గల అనేక పేర్లలో చాలా వాటిని సందర్భానుగుణంగా ప్రయోగించినా, భక్తులకు అత్యంత ప్రియమైనది, వారి నాల్కల మీద నర్తించేది 'శివ' నామమే. ఇది సంసారమనే రుగ్మత నివారణకు దివ్యౌషధం

**'శం నిత్యం సుఖమానందమికారః పురుషః స్మృతః**
**వకారః శక్తిరమృతం మేలనం శివ ఉచ్చతే'**

శివుడు శకరా, ఇకార, వకారాల కలయిక. 'శ'అంటే నిత్యం, ఆనందం, సుఖం. ఇకారం అంటే పరమ పురుషుడు. వకారం అంటే అమృతపరమైన శక్తి అని అర్థం. అంటే.. అమృతసమానమైన పరమానంద దివ్యశక్తిని నిత్యం ప్రసాదించు పరమ పురుషుడని భావం

'శివ' అంటే పరమేశ్వరుడు. 'శివా' అంటే పార్వతి. స్త్రీని శక్తి స్వరూపిణిగా పరిగణించాడు. ఆమె ప్రాధాన్యాన్ని లోకానికి చాటాడు. ఆయన స్త్రీవాది, మహిళా పక్షపాతి. మహిళ 'ఆకాశంలో సగం' అనే నేటి మాటను మహా యుగాలకు పూర్వమే ఆచరించి చూపి, భార్యకు శరీరంలో సగభాగం కల్పించి అర్ధనారీశ్వరుడిగా 'అర్ధాంగి' పదాన్ని అర్థవంతం చేశాడు. అందుకే పార్వతీపరమేశ్వరులు 'ఆదిదంపతులు' అయ్యారు.

శివారాధన చేయ(లే)కపోయినా 'ఓం నమశ్శివాయ' అనే పంచాక్షరీ మంత్రం జపించినా పుణ్యమేనని పురాణాలు చెబుతున్నాయి.

**'మూడు మూర్తులకును మూడు లోకములకు**
**మూడు కాలములకు మూలమగుచు**
**భేదమగుచు తుదికభేదమై యొప్పారు**
**బ్రహ్మమనగ నీవె ఫాలయన'..** త్రిమూర్తులకు, ముల్లోకాలకు భూతవర్తమాన భవిష్యత్ కాలాలకు ఆధారమవుతూ, వాటిలో లీనమవుతూ, చివరికి నీలోనే ఐక్యం చేసుకునే ఏకైక అణుస్వరూపుడవు ఫాలలోచనుడా/ శివుడు' అని కీర్తించాడు పోతనామాత్యుడు.

పంచాక్షరీ మంత్రం 'నమః శివాయ'లోని బీజాక్షరాలు పంచ భూతాలకు ప్రతీకలు (న=భూమి, మః=జలం, శి=వాయువు, వా=అగ్ని, యః= ఆకాశం). విశ్వం పంచభూతాత్మకమయమని, శివుడు విశ్వమంతటా వ్యాపించాడనేందుకు పృథ్వి లింగం (కంచి), జల లింగం(జంబుకేశ్వరం), వాయు లింగం (శ్రీకాళహస్తి), అగ్ని లింగం (అరుణాచలం), ఆకాశ లింగం (చిదంబరం) నిదర్శనంగా చెబుతారు. ప్రకృతే శివుడు.. శివమే ప్రకృతి అని దీని అంతరార్థంగా చెబుతారు. సకల బ్రహ్మాండ భాండమే శివమయమని రుద్రాధ్యాయం చెబుతోంది. ఈశానుడు, తత్పురుషుడు, అఘోరుడు, వామదేవుడు, సద్యోజాతుడు అనే పంచ రూపాలతో శివుడు సృష్టిని పాలిస్తాడు. వీరిలో వరుసగా ఈశానుడు ముక్కు, చెవి, శబ్దం,ఆకాశానికి అధిష్ఠాన దైవం. తత్పురుషుడు చర్మం, చేతులు, స్పర్శ, వాయువుకు; అఘోరుడు కళ్లు, కాళ్లు, రూపం, అగ్ని మున్నగు వాటికి; వామదేవుడు అహంకారానికి; సద్యోజాతుడు మనసు, ముక్కు

జననేంద్రియాలకు అధిష్ఠానంగా ఉంటూ వాటిని అదుపు చేస్తూ ఉంటాడు.

**భక్త సులభుడు**

మహేశ్వరుడు మహా మృదుస్వభావి. భక్త సులభుడు, భక్త పక్షపాతి. భక్తులు ఎలాంటి కోరికలు కోరినా తీరుస్తాడు. వరాలు గుప్పించడంలో సురాసుర పక్షపాత రహితుడు. భక్తవశంకరుడు. వాళ్లేం చేసినా సహిస్తాడు. పూజాదికాలలో నిబంధనలు, అభ్యంతరాలు ఉండవు. చెంబుడు నీరు, గుక్కెడు నీరు ఏ రాతిమీద దిమ్మరించినా సంతోషి స్తాడు. భక్త విధేయుడు. భక్తుడు పడుకుని కీర్తిస్తే కూర్చుని వింటాడట. కూర్చుని ఆలపిస్తే నిలబడి వింటాడు. నిల్చుని గానం చేస్తే ఆనందతాండవం చేస్తాడట.

**అభిషేకప్రియ శివ!**

‘అలంకారేషు ప్రియో విష్ణుః/అభిషేకేన ప్రియం శివః/ నమస్కారేషు ప్రియో భానుః’ అన్నారు. విష్ణువు అలంకారప్రియుడు, భాస్కరుడు నమస్కార ప్రియుడు కాగా శివుడు అభిషేకప్రియుడు. పరమాత్మ బోధించిన జ్ఞానామృత బిందువులతో ఆత్మను ప్రక్షాళనం చేయడమే అభిషేకమని విజ్ఞులు చెబుతారు. అభిషేకం అంటే సర్వ

# దయాళువు

సమర్పణ అని అర్థం. ‘నీ దయతో సిద్ధించిన ఈ జన్మను చరితార్థం చేసుకునేందుకు యత్నించే దాసానుదాసుడనని తనను తాను అంకితం చేసుకోవడం, శరణాగతి కోరడం, భగవంతుడు సృష్టించిన దానిని ఆయనకే పునరంకితం చేస్తున్నామనే భావన కలిగి ఉండడం అభిషేకమని చెబుతారు. ఈ విషయంలో పరమేశ్వరుడు పండిత పామరులను సమదృష్టితో కరుణిస్తాడంటారు. మహన్యాసపూర్వక నమకచమకాదులతో ఏకాదశ రుద్రాభిషేకాలు, పంచామృతా భిషేకాలు చేసే వారినీ, ‘హరహర మహాదేవ’ అంటూ చెంబెడు నీళ్లు పోసి, సర్వదేవతామయం అనే మారేడు పత్రం సమర్పించిన వారినీ సమాన దృష్టితో అనుగ్రహిస్తాడు. అందుకు నిదర్శనంగా అనేక ఉదాహరణలు కనిపిస్తాయి.

శివార్చన, శివానుగ్రహానికి శుద్ధజలం, పవిత్ర మనసు ప్రధానం. ‘చిత్తం శివుని మీద భక్తి....’ అనే సామెతకు దూరంగా ఉండాలి

**ఆపద్బాంధవుడు**

ఆపద సయయంలో ఆదుకునేవాడే ఆత్మబంధువు, ఆపద్బాంధవుడు. ఆయనే పరమశివుడు. ‘తెప్పలుగా చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు...’ అని శతకకర్త మానవ నైజాన్ని వివరించినట్లు, క్షీరసాగర మథన వేళ ఉద్భవించిన హాలాహలం స్వీకరణకు ఎవరు ముందుకు రాకపోయినా భువన రక్షణకు పార్వతీపతి చొరవ చూపాడు. పతి శక్తిసామర్థ్యాలు, లోకరక్షణ తత్పరత ఎరిగిన జగన్మాత ఆయన సంకల్పాన్ని బలపరిచింది. సేవించిన గరళాన్ని కంఠానికే పరిమిత చేసి ‘గరళ కంఠుడు’ అయి, జగతిని అమృతోపమానం చేశాడు. అది ధీరత్వానికి ప్రతీక. లోకాన్ని భస్మం చేయగల హాలాహలాన్ని గ్రహించి, దానిని కంఠంలోనే నియంత్రించడం వెనుక ‘ఎలాంటి దుర్భర పరిస్థితి లోనైనా, ఎంతటి ప్రళయాన్నయినా ఎదుర్కొని, నిలబడగలగాలనే ఆత్మవిశ్వాసం, ఆత్మశక్తి, ఆత్మ స్థయిర్యం, జీవితాన్ని విజయ సోపానంగా మార్చు కోవాల’న్న హితవు దాగి ఉందంటారు.

గంగమ్మను సతీదేవికి సవతిగా చేశాడని, ‘తిరపెమునకు ఇద్దరాండ్ర’ అనే నిందాస్తుతులు, వ్యంగ్యోక్తులు ఎన్ని ఉన్నా, దివిజ గంగ భువికి దిగేవేళ ఆమె వేగఉధృతిని నియంత్రించగలిగిన ధీరుడుగా శివుడే కనిపించాడు, కనికరించాడు. ఆమెను ధరించగలిగాడు.

**శివరాత్రి వైభవం**

**‘మాఘకృష్ణ చతుర్దాశ్యామాదిదేవో మహానిశి**
**శివలింగ త్వయోద్భూతః కోటిసూర్య సమప్రభః**
**తత్కాలవ్యాపినీ గ్రాహ్యా శివరాత్రివ్రతేతిథిః’.**

మాఘ మాస కృష్ణ పక్ష చతుర్దశి నాటి నిశిరాత్రి శివుడు కోటి సూర్యులతో సమానమైన కాంతితో లింగ స్వరూపంతో ఆవిర్భవించాడు. ఆయన గరళాన్ని గళంలో దాచిన రోజు కూడా అదే కావడంతో దానికి ఎంతో విశిష్టత కలిగి ‘మహాశివరాత్రి’ పర్వదినంగా పాటించడం ఆనవాయితీగా వస్తోంది. ఆ రోజు ఎంతో విశిష్టమైనది కనుకనే ‘జన్మానికో శివరాత్రి’ అనే నానుడి పుట్టింది. ఆ ఒక్క రోజు చేసుకున్న పుణ్యమే విశేష ఫలితాలను ఇస్తుందని భావం. ఇతర రోజులలో మాటెలా ఉన్నా ఆనాడు నిరాహారులై శివయ్యను అర్చించిన వారు మోక్షార్హులవుతారు. అందుకు గుణనిధి, కన్నప్ప (తిన్నడు) , వేటగాడు, నత్కీరుడు, బెజ్జమదేవి లాంటి పాత్రలు ఎన్నో ఉదాహరణలుగా ఉన్నాయి.

**‘శివంచ పూజయిత్వాయో జాగర్తి చ చతుర్థశాం**
**మాతుః వయోధర రసంన పబిత్సక దాచన’**

శివరాత్రి నాడు జాగరణ చేసిన వాడు ఎన్నటికీ తల్లి స్తన్యం చవిచూడదు (అంటే పునర్జన్మ ఉండదు) అని అర్థం.

**ఉపవాసం/జాగరణ**

‘ఉపవాసం’ (ఉప+వసము) అంటే పస్తు ఉండడం అని లౌకిక అర్థంలో స్థిరపడి పోయింది. కానీ ‘ఉప’ అంటే సమీపం, ‘వస’ అంటే ఉండడం (సమీపాన ఉండడం) అని నిఘంటు అర్థం. ఏ పర్వదినం నాడైనా, ప్రత్యేకించి శివరాత్రి నాడు సంకల్పాలకు అతీతంగా, పరమాత్ముని పావన స్మృతి/ సన్నిధిలో ఉండడం, బుద్ధిని ప్రాపంచిక విషయాల నుంచి భగవంతుని సన్నిధివైపు మరల్చడమే ‘ఉపవాసం’.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**

మంగళకరమైన శివనామస్మరణతో మనసును ప్రసన్నంగా, ప్రశాంతంగా ఉంచుకోవడమే జాగరణ. ఇప్పటివరకు జీవితం ఎలా సాగింది? జీవితంలో ఎదురైన కష్టసుఖాలు, అనుభవాలు, చవిచూసిన అనుభూతులు, వెంటాడిన భయాలు ఏమిటి? తెలుసుకున్నది ఎంత? నడక, నడత ఎలా ఉన్నాయి? ఎలా ఉండాలి? లాంటి అంశాలను జ్ఞానచక్షువులతో దర్శించి ఆత్మవిమర్శ చేసుకుని మహాశివుడి మన్నింపును కోరడమే జాగరణ అంతరార్థమని పెద్దలు చెబుతారు.

క్షీరసాగర మథన సమయంలో (మాఘ బహుళ చతుర్దశి) హాలాహలం స్వీకరించిన శివుడు స్పృహకోల్పోయాడని, ఆయన శిరస్సును ఒడిలో చేర్చుకున్న పార్వతీ, దేవదానవులు శోక సంద్రంలో మునిగిపోయి ఆయనకు తిరిగి స్పృహలోకి వచ్చేంత వరకు జాగరణ చేశారని కథనం. నాటి నుంచి నీలకంఠుని భక్తిశ్రద్ధలతో అర్చించి, జాగరణ చేయడం ఆనవాయితీగా వస్తోందని పురాణాలు చెబుతున్నాయి.

స్కాంద పురాణం శివుడిని జ్ఞానప్రదాతగా ప్రస్తుతించింది. జ్ఞానులు ఆయనను సత్యం (సత్య స్వరూపుడు), మంగళకారుడు (శివం), సుందర రూపుడు (సుందరం) అని వర్ణించారు. సత్యం శివం సుందరాత్మకమైన జ్ఞానం ఒక ఆకారం దాల్చితే అది శివాకృతి అవుతుంది. సమస్త దుఃఖాలను హరించి శాశ్వతానందం కలిగించే జ్ఞానం కోసమే సామాన్యుల నుంచి యోగులు, మునులు నిరంతరం అన్వేషిస్తూ ఉంటారు. శివారాధకులు జ్ఞానప్రాప్తిని, కైవల్యాన్ని పొందగలుగుతారట. ‘అశాశ్వతమైన ఐహిక భోగాల కోసం మనిషి కర్మలను ఆచరిస్తున్నాడు. సర్వం దుఃఖమయమైన ఈ భౌతిక ప్రపంచంలో ముక్తి ఒక్కటే శాశ్వత ఆనందం కలిగిస్తుంది. శివాశ్రయంతో అది సులభతరం / అవుతుంది’ అని పెద్దలు చెబుతారు.

**‘శివేతి చ శివం నామ యస్య వాచి ప్రవర్తతే**
**కోటి జన్మార్జితం పాపం తస్యనశ్యతి నిశ్చితమ్!!’**

(శివ అనే మంగళకర నామాన్ని ఉచ్చరించేవారి కోటి జన్మాల పాపాలు నశించి తీరతాయి) అని బ్రహ్మవైవర్త పురాణం చెబుతోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

సాహిత్య, సంగీత, నృత్యాది కళల సమాహారం సినిమా. ఎందరెందరో కళానిష్ణాతుల సమష్టి కృషి సినిమా. ఐతే సినిమా వాళ్లలో ఏ ఒక్కరిదీ కాదు, అది దర్శకుడిది. తన మనసులో బీజం వేసుకున్న – తనకి మాత్రమే స్పష్టంగా కనిపిస్తున్న – తన సినిమా స్వరూపాన్ని–సన్నివేశాలుగా ఊహించుకునేది దర్శకుడు మాత్రమే. ఏ సన్నివేశానికి ఏ కళాకారుడు ఏం చెయ్యాలో ఆలోచించుకునేది దర్శకుడు. తన సినిమాకి సరిపోయే కళాకారుల్ని సమకూర్చుకునేదీ దర్శకుడే. వారందరి సృజనా సినిమాలో కలిసిపోయేట్లు చేసుకునే మార్గదర్శకుడే దర్శకుడు. అలాంటి మార్గదర్శకులలో అగ్రగణ్యుడు కాశీనాథుని విశ్వనాథ్. ఆయన ఐదు దశాబ్దాలకి పైనే – శబ్దగ్రాహకుడి నుండి దర్శకుడి దాకా, దర్శకుడి నుండి నటుడి దాకా – తెలుగు చలన చిత్రసీమకి ఎన్నెన్నో వన్నెలు దిద్దారు. 1970–80 దశాబ్దాలలో అత్యుత్తమ దర్శకుడిగా తెలుగు సినిమాలకి దేశ, విదేశాలలో గుర్తింపూ గౌరవమూ ఆదరణా దక్కేలా చేశారు.

1970 ప్రాంతంలో మనదేశంలో ఆర్ట్ (కళాత్మక) సినిమా అనే న్యూ వేవ్ (కొత్త తరంగం) ప్రారంభమైంది. హిందీలోనూ, మలయాళంలోనూ, కన్నడంలోనూ ఆ సినీతరంగం ఒక్క ఉదుటన ఎగసింది. దానికి కొందరు ప్రేక్షకులు అభిమానుల య్యారు. వారి దృష్టిలో ఆర్ట్ సినిమాలు కానివి.. కమర్షియల్ (వ్యాపారాత్మక) సినిమాలు అని అనేవారు. అంతేకాదు, వాటిని చిన్నచూపు చూసేవారు. అలానే కమర్షియల్ సినిమాల అభిమానులు ఆర్ట్ సినిమాలని తలనొప్పి సినిమాలని చులకనగా చూసేవారు, హేళన చేసేవారు.

ఆ సమయంలోనే కళలకి పెద్ద పీట వేస్తూ, కథలో వైవిధ్యం చూపిస్తూ సినిమాలు తీసిన విశ్వనాథ్ కళలకీ కాసులకీ వారథిగా నిలిచారు. కళాత్మక సినిమాలని ప్రజలకు దగ్గర చేశారు. సినిమాలు చూసే జనాన్ని తక్కువగా అంచనా వేయకుండా సినిమా కళాత్మకంగా తీసినా.. మనోరంజకంగా తీస్తే ప్రజలు చూస్తారని నిరూపించారు.

ఆయన తన సినిమాలలో కళలకు పెద్దపీట వేశారు. ఐనా ఆ సినిమాలు నిర్మాతలకి నష్టం చెయ్యలేదు సరికదా లాభాలు తెచ్చిపెట్టాయి. అంతేకాదు, ఆయనకి ఎన్నో జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలని తెచ్చిపెట్టాయి. 1971, 72, 73 వరసగా విశ్వనాథ్ దర్శకత్వం వహించిన చెల్లెలి కాపురం, కాలం మారింది, శారద చిత్రాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఉత్తమ చిత్రాలుగా గుర్తించారు. అప్పటి నుండి ఆయన తీసిన సినిమాలకి వరసగా భారత ప్రభుత్వ అవార్డులూ, రాష్ట్ర ప్రభుత్వ అవార్డులూ, ఫిల్మ్‌ఫేర్ అవార్డులూ వస్తూనే ఉన్నాయి.

# కళా తపస్వి




దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు స్వీకరిస్తూ...

'అవార్డు సినిమా'యా అని పెదవి విరిచే జనం విశ్వనాథ్ సినిమాలని చూసి ఆశ్చర్యపోయారు. కళాత్మక సినిమాలని కూడా ప్రజారంజకంగా తియ్యొచ్చని అర్థం చేసుకున్నారు. ఎంతో ఆదరించారు. కళలని అందంగా చూపిస్తూనే వ్యాపారాత్మకంగా నష్టం రాకుండా సినిమా తియ్యడం అనే మధ్యే మార్గాన్ని చూసి అబ్బురపడ్డారు. తనకి తానే వేసుకున్న బాటలో విశ్వనాథ్ తీసిన సినిమాలు చూస్తూ సంతోషించారు, సంబరపడ్డారు. తన తొలి చిత్రం నుండీ సాహిత్యానికి ప్రాముఖ్యం ఇస్తూనే ఉన్నారు విశ్వనాథ్. రచయితల చేత చక్కని మాటలూ పాటలూ రాయించుకునేవారు. చరణకింకిణులు అన్న పాటలో శబ్దాలంకారాల సమాసాలు సగటు ప్రేక్షకుడికి అర్థం అవవేమో అని ఆయన అనుమానించలేదు. అలాంటి పాటలు విని ప్రేక్షకులు ముగ్ధులౌతారని ఆయన నమ్మారు. ఆయన నమ్మకం వమ్ము పోలేదు. సామాన్యంగా కొంచెం కష్టమైన పదాలు పాటలలో ఉంటేనే ప్రేక్షకులకి అర్థం కాక తికమకపడతారని వాటి జోలికే పోరు చాలా మంది దర్శకులు. ఒకవేళ ఏ రచయిత ఐనా రాసినా వాటిని మార్పించేస్తారు. విశ్వనాథ్ అలా చెయ్యలేదు. అందుకనే తెలుగు ప్రజలకు గంభీరమైన సినీ సాహిత్యం దక్కింది. ప్రేక్షకుల స్థాయి పెరిగింది.

చెల్లెలి కాపురం చిత్రంలో కథానాయకుడు కవి కావడంతో చిత్రం కోసం అందమైన అలంకార భూయిష్టమైన కవితల్ని రాయించుకున్నారు. ఆ చిత్రంలో కథానాయిక నర్తకి. అందుకని శాస్త్రీయ నృత్యప్రధానమైన పాటలకి అవకాశం ఉంది. ఆ అవకాశాన్ని నీలాకృష్ణ నాటికతో, చరణకింకిణులు పాటతో సద్వినియోగం చేసుకున్నారు విశ్వనాథ్. ఆయన చిత్రాలలో శాస్త్రీయ నృత్య ప్రాధాన్యం మొదలైంది చెల్లెలి కాపురంతోనే. సిరిసిరిమువ్వ చిత్రంలో అది పూర్తి ప్రాముఖ్యం సంతరించుకుంది.

విశ్వనాథ్ చిత్రాలలో నృత్యాలకి విశ్వమంతా వేదికే. సిరిసిరిమువ్వలో హైమ వెన్నెలలో వనంలో నృత్యం చేస్తుంది. శంకరాభరణంలో తులసి ఇసుక తిన్నె మీద అద్భుతంగా అడుగులు వేస్తుంది. సప్తపదిలో హేమ గర్భగుడిలో నాట్యం చేస్తుంది. సాగరసంగమంలో బాలకృష్ణ కొండల మధ్యా, స్వర్ణకమలంలో మీనాక్షి హిమవత్సానువులలోనూ మైమరచిపోయి నాట్యం చేస్తారు. శాస్త్రీయ నృత్యంతో పాటు శాస్త్రీయ సంగీతానికి అగ్రస్థానం వచ్చింది శంకరాభరణం చిత్రంతో. అప్పటి నుండి ఆయన తీసిన సప్తపది, సాగరసంగమం, శ్రుతిలయలు, స్వర్ణకమలం, స్వాతికిరణం లాంటి చిత్రాలు అన్నీ సంగీత–నృత్య–సాహిత్యాల ఉన్నత శిఖరాలు అధిరోహించాయి. ఆయన తెలుగు సినీ ప్రేక్షకులకి కళాతపస్వి అయ్యారు.

విశ్వనాథ్ చాలా చిత్రాలలో కథాంశం–కళ ఒక తరం నుండి మరో తరానికి నిరంతరంగా సాగుతుండడమే. శంకరాభరణంలో కట్టెల మీద తన కట్టెతో పాటు కాలిపోవాలనుకున్న గండపెండేరాన్ని తన వారసుడిలా పాడిన చిన్న శంకరం కాలికి తొడగడం తన శాస్త్రీయ సంగీత జ్ఞానాన్ని మరో తరానికి శంకరశాస్త్రి అందించడమే. సాగరసంగమంలో బాలకృష్ణ తన అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా శైలజకి నృత్యం నేర్పించి మరీ ప్రాణాలు



వదలడం కూడా తన నృత్యానికి తగిన వారసురాలిని తయారు చెయ్యడమే. తల్లి తన తనయుణ్ణి తండ్రికి తగిన వారసుడిగా తీర్చిదిద్ది, తండ్రికీ లోకానికీ చూపించడమే శ్రుతిలయలు చిత్రం పతాక సన్నివేశం. స్వర్ణకమలం చిత్రంలో మీనాక్షి పతాక సన్నివేశ నృత్యం తన తండ్రి నాట్యానికి తను వారసురాలినని గ్రహించడమే. సంగీతమైనా, నృత్యమైనా కళ అనంతంగా సాగుతూ ఉంటుందన్నదే విశ్వనాథ్ చిత్రాల సందేశం. ఒక విధంగా ఆ సందేశాన్ని తెలుగు నాట పిల్లలు ఆచరిస్తున్నారేమో అనిపిస్తుంది. పిల్లలు శాస్త్రీయ సంగీతం, నృత్యాల మీద గౌరవం పెంచుకోవడానికీ, ఉత్సాహంతో గజ్జె కట్టుకోవడానికీ 1980లలో విశ్వనాథ్ అందించిన చిత్రాలు దోహదం చేశాయనుకోవడంలో అతిశయోక్తి లేదనిపిస్తుంది.

సీతామలక్ష్మి చిత్రంలో రవి చిత్రకారుడు.



సిరివెన్నెలలో సుభాషిణి చిత్ర, శిల్ప విద్యలలో ప్రవీణురాలు. సాగరసంగమంలో మాధవి ఛాయాగ్రాహకురాలు. స్వర్ణకమలంలో చంద్రశేఖర్ చిత్రకారుడు. చెల్లెలి కాపురంలో రాము కవి. విభిన్న కళలలో నిష్ణాతులు విశ్వనాథ్ చిత్రాలలో కనిపిస్తూనే ఉంటారు. వారు పేరుకి మాత్రమే కళాకారులు కారు. వారి కళలకీ, చిత్రంలో వారి పాత్రలకీ అవినాభావ సంబంధం ఉంటుంది. కళలు ఆ పాత్రలకి ఒక గుర్తింపును ఇస్తాయి.

విశ్వనాథ్ చిత్రాలలో శాస్త్రీయ సంగీత నృత్యాలే కాకుండా – హరికథలు వినిపిస్తూనే ఉంటాయి. ఓ సీతకథ, స్వాతిముత్యం, స్వయంకృషి, సూత్రధారులు చిత్రాలలో మలుపు తిరిగే సన్నివేశాలు హరికథలతోనే ముడిపడి ఉంటాయి. ఉండమ్మా బొట్టు పెడతాలో సంక్రాంతి హరిదాసు కనిపిస్తాడు. మరుగున పడిపోతున్న కళలని వీలైనంతవరకూ చిత్రాలలో పరిచయం చేస్తూనే ఉంటారు విశ్వనాథ్. సూత్రధారులు చిత్రంలో కథానాయకుడు గంగిరెద్దులను ఆడించేవాడు. సిరిసిరిమువ్వ చిత్రంలో చెక్కభజనల పాట ఉంటుంది. శుభసంకల్పం చిత్రంలో జాలరి నృత్యాలు చూపించారు. జనంలో ఆదరణ తగ్గిపోతున్న వేదాధ్యాయనం గొప్పతనం గురించి స్వర్ణకమలం చిత్రంలో ఒకే ఒక్క సన్నివేశంలో ఒక ఘనాపాఠీ పాత్ర ద్వారా కళ్లకి కట్టినట్లు చూపించారు విశ్వనాథ్.

కళలతో పాటు విశ్వనాథ్ చిత్రాలలో ఉన్న మరో గొప్ప అంశం మనిషికీ మనిషికీ ఉండాల్సిన అభిమానాలూ, ఆప్యాయతలూ.

విశ్వనాథ్ చిత్రాలలో అక్కాచెల్లెళ్లని చూస్తే చాలా ముచ్చటేస్తుంది. వాళ్ల మధ్య ఉండే అనురాగాలు ఎంతో అందంగా ఉంటాయి. ఓ సీత కథలో శుభా, రోజారమణులు ఒకరంటే ఒకరికి ప్రాణంగా ఉంటారు. శుభలేఖ చిత్రంలో సుమలతా, తులసీ అసలు సిసలైన అక్కాచెల్లెళ్ల లానే ఉంటారు. స్వర్ణకమలం చిత్రంలో అక్కాచెల్లెళ్లైన దేవీలలిత, భానుప్రియల మనస్తత్త్వాలు పూర్తిగా భిన్న ధృవాలు. ఐతే ఇద్దరికీ ఒకరంటే ఒకరికి అభిమానం. ప్రేమ బంధంలో అక్క వాణిశ్రీ, చెల్లెలు జయప్రద. చెల్లెలు జీవితం పాడయిపోతోందన్న ఆవేదనతో అక్క ఒక హత్య కూడా చేస్తుంది. అంత ప్రేమ చెల్లెలంటే. అక్కాచెల్లెళ్ల అన్యోన్యత లాగానే అన్నదమ్ముల అనుబంధాన్ని కూడా తన ఉండమ్మా బొట్టు పెడతా, శ్రుతిలయలు, స్వరాభిషేకం సినిమాలలో చూపించారు విశ్వనాథ్.


అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల అనుబంధం కన్న అపురూపమైనది మామ్మలకీ, అమ్మమ్మలకీ మనవళ్లతో ఉన్న సంబంధం. కాలం మారింది చిత్రంలో సూర్యకాంతం అమ్మమ్మ, శోభన్‌బాబు మనవడు. వారిద్దరి మధ్యా గారాలూ, పైపై అలకలూ,




సరదాలూ ఎంతో ప్రేమతో సాగిపోతాయి. అలాంటి సంబంధమే శంకరాభరణంలో నిర్మలకీ, చంద్రమోహన్‌కీ మధ్య చూపించారు. శుభలేఖలో నిర్మల మనవడు చిరంజీవి. మనవడు తనకి చెప్పకుండా పెళ్లి చేసుకుంటున్నా వచ్చి కోడలు కాబోతున్న సుమలతని చూసి సంతోషపడిపోయే ప్రేమ నిర్మలది. స్వాతిముత్యంలో నానమ్మ నిర్మలకి అమాయకుడైన కమల్‌హాసన్ ప్రాణం. హృద్యంగా ఉంటుంది వారిద్దరి సంబంధ చిత్రీకరణ. శుభసంకల్పం చిత్రంలోనూ నిర్మలా, కమల్ నానమ్మా, మనవలే. ఒకరిని ఒకరు ఆట పట్టించుకుంటూ ఒకరికి ఒకరుగా ఉంటారు. ఆనాడు జీవనజ్యోతి సినిమాను చూడనివారు లేరంటే అతిశయోక్తి కాదు.

బంధువుల మధ్య బంధమే కాదు స్నేహితుల మధ్య ఉండాల్సిన బంధాన్ని కూడా అద్భుతంగా చూపించారు విశ్వనాథ్. ఒకటీ రెండూ మూడూ అవి విడిగా ఉంటే అంతే అని, కలిసి ఉంటే విలువ పెరుగుతుందని అర్థం వచ్చేలా పాడుకుంటూ ఉంటారు ఎన్‌టి రామారావు, శోభన్‌బాబు, చలం నిండు హృదయాలు చిత్రంలో. చిన్ననాటి స్నేహితులు చిత్రంలో ఎన్‌టి రామారావు, జగ్గయ్య చిన్ననాటి నుండి స్నేహితులు. కథంతా స్నేహితుల చుట్టూనే. విశ్వనాథ్ చిత్రాలలోనే స్నేహానికి పరాకాష్ట 'శంకరాభరణం'లో సోమయాజులు, అల్లు రామలింగయ్యల మధ్య కనిపించే సంబంధం. వారిద్దరి స్నేహం సప్తపదిలోనూ అలాగే కొనసాగింది. సాగర సంగమంలో శరత్‌బాబు, కమల్ హాసన్ స్నేహంలో కూడా ఒకరంటే ఒకరికి ఉన్న ఆప్యాయత అడుగడుగునా కనిపిస్తూనే ఉంటుంది.

సాంప్రదాయకమైన ఏ విద్య ఐనా, కళ ఐనా గౌరవించదగ్గవే కానీ తిరస్కరించదగినవి కావని కళాతపస్వి చిత్రాలు చెప్తూనే ఉంటాయి. అలానే మానవ సంబంధాలలోని గాఢతనూ, సున్నితత్వాన్ని, విశాలతనీ విపులంగా విశదీకరిస్తాయి. అవి పండిత పామరులని, అందరినీ అలరిస్తూనే ఉంటాయి. మనసులకి ఆహ్లాదం కలిగిస్తూనే ఉంటాయి. మన గుండెల్లో ఆర్ద్రతని నింపుతూనే ఉంటాయి. ఆయన్ని రుషిని చేస్తాయి. ★




అనామకుడు
(ఎ.ఎస్. రామశాస్త్రి)
asramasastri.com
ramasastri@hotmail.com

సినిమాల పట్ల ఆసక్తి, అవగాహన లేకపోయినా 'గాలివాటు గమనం'లా శబ్దగ్రాహక విభాగంలో చేరి, అనంతర కాలంలో తెలుగు వారి సినీ సాంస్కృతిక వైభవాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లారు కాశీనాథుని 'విశ్వ'నాథుడు. 'గ్రాడ్యుయేషన్ పూర్తయిన తరువాత జీవితపు చౌరస్తాలో నిలబడ్డాను. ఎటు వెళ్లాలో, ఏం చేయాలో తెలీని సందిగ్ధం. మా మేనమామ సలహాతో వాహినీ స్టూడియోలో సౌండ్ విభాగంలో ఇంజినీర్‌గా చేరాను. అప్పటికి సినిమా పట్ల నాకెలాంటి అభిప్రాయమూ లేదు. నా ప్రయాణం గాలివాటు గమనంలా మొదలైంది' అని తమ 'ఆత్మగౌరవం' స్వర్ణోత్సవ వేళ ఒక ముఖాముఖిలో చెప్పారు. ఆ 'గాలివాటు' పయనమే గగన వీధులలో తెలుగు సినిమా కీర్తిని రెపలాడించింది. అయితే ఆ విజయంలో ఇరవై శాతమే స్వయం కృషి అని, మిగతాది దైవానుగ్రహమని చెప్పేవారు.

# వెండితెర స్వర్ణకమలం



ఆదుర్తి విశ్వనాథ్

తెలుగు చలనచిత్ర ప్రస్థానంలో విశ్వనాథ్‌ది ప్రత్యేక స్థానం. గురువు (ఆదుర్తి సుబ్బారావు) మెచ్చిన శిష్యుడు. భవిష్యత్‌లో ఆణిముత్యాలు, మణిహారాలు లాంటి సినిమాలు అందిస్తాడని ఆదుర్తి ఆనాడే ఊహించినట్లున్నారు. సొంత సినిమా 'మూగ మనసులు'కు రెండవ యూనిట్ దర్శకుడిగా స్వతంత్రంగా కొన్ని సన్నివేశాలు తీసే అవకాశం ఇచ్చారు. తన సృజనతో ఆ అవకాశాన్ని సద్విని యోగం చేసుకున్నారు శిష్యుడు. ఆదుర్తి తీసిన ఇతర చిత్రాలకు సహకార దర్శకుడిగా వ్యవహరించారు. ఆదుర్తి స్వీయ సమర్పణలోని 'ఉండమ్మా బొట్టు పెడతా'కు దర్శకత్వం అవకాశం కల్పించారు.

'ఆత్మగౌరవం' దర్శకుడిగా ప్రస్థానం ప్రారంభించిన దాదాపు దశాబ్ద కాలం అంటే.. 'సిరిసిరి మువ్వ' వరకు కుటుంబం, అనుబంధాలకు ప్రాధాన్యమిస్తూ విజయవంతమైన సినిమాలు తీసిన విశ్వనాథ్ పంథా మారింది. స్వతః తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, కళలను ఇష్టపడే ఆయన చిత్రాలలో వాటికి అవకాశం ఉన్నంత వరకు స్థానం ఇచ్చేవారు. 'సిరిసిరి...' నుంచి ఆయన దృష్టి పూర్తిగా 'కళాత్మకత' వైపునకు మళ్లింది. మన సంప్రదాయాలు, కళా వైభవాన్ని చాటాలన్న తపనకు ఆ సినిమా అంటుకడితే 'శంకరాభరణం' పందిళ్లు వేయించింది. (ఆ చిత్రం విడుదలైన ఫిబ్రవరి 2వ తేదీనే శివైక్యం చెందడం కాకతాళీయం కావచ్చు).

అయితే కళాత్మక సినిమాలు తీయడానికి 'హార్దిక' ధైర్యం కంటే 'ఆర్థిక' దన్ను ఉండాలి. అలాంటి నిర్మాత(లు) దొరకాలి. వారు దర్శకుడిని విశ్వసించాలి. కొందరు నిర్మాతలు తమను కలసినప్పుడు 'నా దర్శకత్వంలో సినిమాలా? నష్టపోతారు.. ఆలోచించుకోండి' అని సూచించేవారు విశ్వనాథ్. దర్శక నిర్మాతలది భార్యాభర్తల సంబంధం లాంటిది. ఇద్దరి మధ్య సమన్వయంతోనే ఉత్తమ చిత్రాలు రావడానికి అవకాశం ఉంటుంది. సినిమా వ్యాపారమే అయినా, లాభనష్టాల గురించి అంతగా పట్టింపులేని నిర్మాత(లు) తోడైతే ఉత్తమ చిత్రాలు రావడానికి అవకాశం ఉంటుంది. సాంకేతిక నిపుణులకు సృజన ఉంటేనే సరిపోదు. దానికి పదునుపెట్టి, వెలికి తీయగల నిర్మాతలూ అవసరమే. ఈ విషయంలో విశ్వనాథ్ చాలా వరకు విజయం సాధించారనే చెప్పాలి.

మొదటి చిత్రంతోనే 'నంది'ని గెలుచుకుని, అదే పురస్కారాన్ని వరుసగా అందుకున్న కాశీనాథుని 'నందుల' విశ్వనాథ్ అని ప్రముఖ హాస్యనటుడు అల్లు రామలింగయ్య మెచ్చుకోలుగా అనేవారు. వెండితెరకు అపురూప చిత్రాలను అందించిన ఆయన టీవీరంగం ప్రవేశం కొద్దిలో తప్పిపోయింది. 'సర్వ మంగళ' అనే ధారావాహిక నిర్మాణానికి సిద్ధమయ్యారు. కానీ మరో దర్శకుడు ఇదే పేరుతో తీయాలనుకోవడంతో విశ్వనాథ్ ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. తీరా అటు ఆ వ్యక్తి కూడా దానిని తీయలేకపోయారు. 'అన్నమయ్య' మరో దర్శకుడు రాఘవేంద్రరావు నుంచి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బాపు, బాలచందర్ దర్శకత్వ ప్రతిభకు అబ్బురపడి 'వారి దగ్గర సహాయ దర్శకుడిగా పని చేయాలని ఉంది' అనడం విశ్వనాథ్ 'ఒదుగుదల' లక్షణానికి గుర్తు.

పిలకా గణపతి శాస్త్రి 'విశాల నేత్రాలు' నవలకు వెండితెర రూపం ఇవ్వాలన్న కల సాకారం కాలేదు. ఇటీవలే కాలం చేసిన నటనిర్మాత కృష్ణంరాజు విషయమై చాలా ఏళ్ల క్రితం విశ్వనాథ్‌తో పాటు బాపుతోనూ చర్చలు జరిపారు. కారణాంతరాల వల్ల కార్యరూపం దాల్చలేదు. విశ్వనాథ్ 'స్వయంకృషి, అల్లుడు పట్టిన భరతం' చిత్రాలను హిందీలో నిర్మించాలనుకున్నారు. కళాత్మక కథలకు అగ్రతాంబూలమిచ్చిన ఆయన పౌరాణికాలు, బయోపిక్‌ల జోలికి వెళ్లలేదు. 'రామాయణ, భాగవత, భారత గాథల ఆధారంగా నా సినిమాలకు కథలు అల్లుకోలేదు. ఆ అంశాల పట్ల నిష్ణాతులు ఉన్నప్పుడు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిదనుకున్నాను' అని చెప్పేవారు. ధ్రువీకృత, పారదర్శక సమాచారం లేకుండా బయోపిక్‌లు తీయడం సబబు కాదన్నది ఆయన భావన. అందుకే సంగీత విద్వన్మణి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి కథను 'విదుషీమణి' పేరుతో సినిమా చేయాలనుకునీ విరమించుకున్నారు. 'సరైన అవగాహన లేకుండా, అందుబాటులోని అస్పష్ట వివరాలతో కల్పితాలకు పోతే చరిత్రకు అన్యాయం చేసిన వాళ్లమవుతాం. అందుకే ఆ ప్రతిపాదనను పక్కన పెట్టాను' అని ఒక సందర్భంలో చెప్పారు.

సాహిత్య సంగీతాల పట్ల ఆసక్తి గల ఆయన తన చిత్ర రచయితలు, గీతకర్తలతో తన భావాలను పంచుకునేవారు. వారికి కొన్ని పల్లవులు రాసి చూపేవారు. అలా ఆయన మది నుంచి వచ్చిన ఎన్నో పదాలు, పల్లవులు పాటలుగా రూపుదిద్దుకున్నాయని, అదే 'రిఫ్లెక్సన్'అని వేటూరి సుందరరామమూర్తి అనేవారు. 'ఆయన గీతరచనకే పూనుకుని ఉంటే ప్రముఖ సినీకవిగా గుర్తింపు పొంది ఉండేవారు' అనీ వ్యాఖ్యానించారు.

వేటూరి, సిరివెన్నెలలు ఆయన సినిమాలకి సరిగ్గా సరిపోయిన గీతరచయితలు. ఆయనలో రచయిత, కవితో పాటు 'ఎప్పుడు జరిగింది?' అని కమల్ హాసన్ పాత్రతో అనిపించిన మాట (శుభసంకల్పం) ఆయనలో గొప్ప నటుడు దాగున్నాడనే విషయం చాటింది. ఆ సినిమాతో, గంభీర పాత్రలకు మరో యస్వీ రంగారావు లభించాడని సినీ విమర్శకులు విశ్లేషించారు. విశ్వనాథుని కళా వైభవం గురించి ఎంత చెప్పుకున్నా కొంత మిగిలే ఉంటుంది. తెలుగువారి సాహిత్య సంగీతాత్మక కళాత్మక చిత్రాల బావుటాను అంతర్జాతీయ వినువీధులలో కళకళలాడించిన ఆ 'కళాతపస్వి'కి కైమోడ్పులు. ★

# 'హిందువులు సంఘటితం కావాలి'





**విశాఖపట్టణం :** విశాఖ మహానగర్ సాంఘిక్ ఫిబ్రవరి 5న ఆంధ్రా యూనివర్సిటీలోని సౌత్ బ్లాక్‌లో గల ఫుట్‌బాల్ మైదానంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్ఎస్ స్వయంసేవకులు 2500 మంది గణవేష్ ధరించి పాల్గొన్నారు. 136 బస్తీలు, 101 గ్రామ పంచాయతీల నుండి స్వయంసేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 25 వేల గృహ సంపర్కం చేశారు. Sea port CEO, CII విశాఖ అధ్యక్షుడు, Pinnacle Hospitals Chairman రాగం కిషోర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ సమయంలో స్వయం సేవకుల పోరాటాలు మరువలేనివన్నారు. చైనా, పాకిస్తాన్‌లు భారతదేశంపై చేసిన యుద్ధాల సమయంలో, కొవిడ్ సమయంలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా స్వయంసేవకులు అనేక సేవలను అందించారని అన్నారు. ముఖ్యవక్త, ఆర్‌ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు భాగయ్య మాట్లాడుతూ 'ఈ రోజు సంత్ రవిదాస్ జన్మదినం. రవిదాస్ హిందూ సమాజాన్ని, ధర్మాన్ని రక్షించి, ప్రజలను కాపాడారు. సమాజంలో ఏకాత్మతను ప్రవచించారు.' అని రవిదాస్ సేవలను కొనియాడి, నివాళులు అర్పించారు. ప్రజలందరి సంఘటితమే లక్ష్యంగా సంఘం ప్రారంభించారని భాగయ్య అన్నారు.

'హిందూ సమాజం సంఘటితంగా ఉంటే ఏ దేశమూ మనల్ని వేలెత్తి చూపలేదు. మన సమాజం సంఘటితంగా లేనప్పుడు మాత్రమే మనం పరాధీనులం అయ్యాం. హిందూ సమాజం సంఘటితమైతే ప్రపంచ శాంతి కలుగుతుందని యోగి అరవింద ఎప్పుడో చెప్పారు. సంఘటిత సమాజం ద్వారా ధర్మానికి రక్షణ లభిస్తుంది. హిందూ ధర్మం అంటే త్యాగం, తపస్సు, కరుణ, ప్రేమ, పరోపకారం వంటి సద్గుణాల ఆచరణ ద్వారా హిందువుగా జీవనం కొనసాగించాలి. నేను హిందువునని, నాది హిందూ ధర్మం అని, నా సంస్కృతి హిందూ సంస్కృతి అని కొందరు మరచిపోతున్నారు. నేను, నా వ్యక్తిగత స్వార్థం అనేది అధర్మం. నా హిందూ సమాజ గౌరవమే నా గౌరవం అనే భావన అందరికీ ఉండాలి. హిందూ ధర్మాన్ని ఎవరైనా అవమానపరిచినప్పుడు నేను ఒక్కడినే ఏమి చేయగలను అనే స్థితిలో కొందరు ఉంటున్నారు. అందుకే హిందూ సమాజం సంఘటితం కావాలి. కుటుంబ జీవన విలువలను కూడా కాపాడుకోవాలి. సమాజంలోని అన్ని వృత్తులవారు మన కుటుంబ సభ్యులే. అలా జీవించగలిగినప్పుడే సమాజంలో సామాజిక సమరసత వెల్లివిరుస్తుంది. గోమూత్రం, మయం ద్వారా అనేక రోగాలు నయమవుతున్నాయి. కాబట్టి ఆవులను పోషించాలి. రసాయన ఎరువులు వాడిన పంటలు తినడం ద్వారా మనుషులకు అనేక అనారోగ్యాలు వస్తున్నాయి. అందుకే మన ప్రాచీన పద్ధతి అయిన సేంద్రియ వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలి. పర్యావరణాన్ని, నీటిని కాపాడుకోవాలి.

ఈ ప్రకృతిలోని దేనినీ వృథా చేయకూడదు. గ్రామాలలో స్మశానం, గుడి, బావి అందరికీ సమానమే. అవి అందరికీ అందుబాటులో ఉండాలి. వ్యసనముక్త గ్రామాలు, నగరాల కోసం మహాత్మా గాంధీజీ 2000 కి.మీ పాదయాత్ర చేశారు. ఎప్పుడైతే నగరాలు, గ్రామాలు వ్యసనముక్తం అవుతాయో అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా ప్రపంచ దేశాల గౌరవం పొందుతుంది. మనలోని మార్పే సామాజిక పరివర్తనను తీసుకొస్తుంది.' అన్నారు. ★

# అంతర్వేది తీర్థ యాత్రికులకు చలివేంద్రాల ఏర్పాటు



**అంతర్వేది:** అంతర్వేది తీర్థ మహోత్సవంలో భక్తులకు స్వయంసేవకులు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. సఖినేటిపల్లి మండల ప్రముఖ్ కొప్పాడి నరసింహస్వామి, 20 మంది గణవేషధారి స్వయంసేవకులతో కలసి మాఘ శుద్ధ ఏకాదశి నుంచి మాఘ బహుళ పాడ్యమి (ఫిబ్రవరి 1–6) వరకు జరిగిన ఈ తీర్థంలో ఏటిగట్టుపై చలివేంద్రం ఏర్పాటు చేశారు. 5,000 మందికి పైగా భక్తుల దాహార్తిని తీర్చారు. సత్యనారాయణ ఆధ్వర్యంలో మరొక జట్టు సఖినేటిపల్లి లంకకు చెందిన 20 మంది గణవేషధారి స్వయంసేవకులతో సఖినేటిపల్లి రేవు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. సుమారు 8000 మందికి పైగా తీర్థయాత్రికులకు మజ్జిగ అందించారు. మల్కిపురం మండలం రామరాజులంక గ్రామ స్వయంసేవకులు 10 మంది కనుమూరి రామచంద్రరాజు ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఏటిగట్టు దిగువనున్న అంజనేయస్వామి గుడి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి సుమారు 5000 మందికి పైగా భక్తులకు మజ్జిగ, మంచినీరు అందించారు. ★

వాణీజయరాం. ఐదు అక్షరాలు. సంగీత రాగంలో కనీసం ఐదు స్వరాలు ఉండాలంటారు. వాటికి అనురాగాన్ని జతచేరిస్తే, 'వాణీజయరాం' అవుతుంది. ఆమె పాటలోని ప్రతీ మాటలో అనురాగమే వినిపిస్తుంది, కనిపిస్తుంది. అనురాగం అంటే – అనురక్తి, ప్రీతి, ప్రియత్వం, సౌహార్దం, సౌభాగ్యం. ఆమెను వింటుంటే, ఇంట్లో మన కుటుంబ సభ్యురాలే అనిపిస్తుంది ఎవరికైనా. అందుకే భాషతో సంబంధం లేకుండా ఇంటింటా అలరిస్తోందా బాణీ. ఇవాళో రేపో పద్మ భూషణురాలు కావాల్సిన ఆపాత గానతరంగిణి ఒక్కసారిగా ఆగిందనగానే, అన్ని గుండెలూ ఒకేసారి కలుక్కుమన్నాయి. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, ఒరియా, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, కన్నడ, ఉర్దూ, ఆంగ్లం, మరెన్నో భాషల వారి హృదయాలన్నీ నేటికీ మౌన నివాళి సమర్పిస్తూనే ఉన్నాయి. కళాతపస్వి విశ్వనాథ్ వెళ్లిపోయారని చింతాక్రాంతమైన చలనచిత్ర జగతి... మరికొన్ని గంటలైనా గడవకముందే...ఈ కళామనస్వి ఆయననే అనుసరిం చడంతో, శాశ్వత విషాదంలో కూరుకుపోయింది. బయటపడటం ఇక ఎప్పటికీ సాధ్యం కాదు. 'రాగాలనంతాలు నీ వేయి రూపాలు, భవరోగ తిమిరాల పోకార్చు దీపాలు' వింటున్నంతసేపూ మన కళ్లముందు వాణీజయరాం ప్రత్యక్షమయ్యే ఉంటారు. ఆ రూపాన్ని, గాత్రాన్ని మనలో ఏ ఒక్కరం ఏ నాటికీ మరవలేం. అన్ని భాషలూ, ప్రాంతాలూ కళా ప్రక్రియలకు అతీతమైన జీవితం ఆమెది. గీత సంగీత లోకంతో తనది అనుదినానుబంధం, పరిపూర్తిగా హృదయ బంధనం.

# గాత్ర మనస్వి



వాణీజయరాం
(1945-2023)

నాడు 1945. నేడు 2023. వీటి మధ్య కాల వ్యవధి 78 ఏళ్లు. తమిళనాట వేలూరు ప్రాంతంలో పుట్టి, చెన్నైలో తుదిశ్వాస విడిచిన వాణి అసలు పేరు కలైవాణి. పేరుకు తగిన రీతిలోనే సంగీత సరస్వతి అయ్యారు. మెట్టినింట 'స్వరబంగారం' అనిపించుకున్నారు. భర్త జయరాంతో రాగ తాన పల్లవులను పంచుకున్నారు. నాలుగేళ్ల కిందట పతీ వియోగం సంభవించడంతో, నవనాడులూ కుంగినట్లయి అల్లకల్లోలమయ్యారు. కష్టాల కడలిని దాటే ఆధారం సంగీతం నుంచే పొందారు. సంతానం లేదన్న పరితాపం, ఒంటరి జీవనం తెచ్చిన మరింత కుంగుబాటుతనం, పలు విధాల కలతలన్నింటికీ ఏకైక ఔషధం గీతమేనని నిశ్చయించుకున్నారు. తొలి నుంచీ తనది వ్యక్తిగత ప్రతిభా సంపత్తి. చిన్న వయసులోనే ఆకాశవాణి శ్రోతలను అలరించారు. బడిలో చదువుతుం డగానే, ఎందరెందరికో





స్వరమధురిమ అందించారు. ఆమెలో గాయని ఒక్కరే కాదు, కవయిత్రీ ఉన్నారు. ఏ పదాన్ని ఎలా పలకాలో, సంగీత నియమాలకు తగిన రీతిలో ఏ విధంగా ఒదిగించాలో బాగా తెలిసినవారు. మొట్టమొదట హిందీ పాటతో పయనం ఆరంభించినప్పుడు, ఆమెకు పాతికేళ్లు. తెలుగులో 'ఎప్పటివలె కాదురా'తో మురిపించినపుడు, తనకు 28 సంవత్సరాలు. అదే పాటలో ఒకచోట 'పలుకు పలుకులో లలిత రాగములు చిలకరింతురా' అని ఉంటుంది. సరిగ్గా అదే, అనంతర వృత్తి జీవితంలో కొనసాగుతూ వచ్చింది. 'ఏ పాట పాడాలన్నా, ముందుగా అందులోని సారాంశాన్ని గుర్తిస్తాను. సందర్భానికి అనువైన గాత్ర సౌలభ్యాన్ని పాటిస్తూ వస్తాను. ఆ కారణంవల్లనే, ఎన్ని భాషల్లో, ఎన్నెన్ని పాడినా శ్రోతలంతా వాటిల్లో తమను తాము చూసుకున్నారు. ఇంతటి ఏకత్వాన్ని తెచ్చింది సంగీత కళే. దీనితోనే ఎంతైనా మమేకత్వం సాధించవచ్చని నేనూ రుజువు చేశాను' అన్నారొక ముఖాముఖిలో. అవును, నిజమే. ప్రజల ఐక్యత, మమేకత వాణీజయరాం పాటలతో ఇంకెంతగానో వెల్లివిరిసింది. ఆ రీత్యా, ఆమె నిశ్చయంగా నిత్య విజేత.

**నిత్య జీవన రాగాలాపన**

'తూరుపులోన తెలతెలవారే, బంగరు వెలుగు నింగిని చేరె' అన్నప్పుడు ఉన్న మార్దవం ఆ మరు నిమిషంలో 'తొలి కిరణాలా' అంటూ రాగాలాపన చేస్తున్నప్పుడు ఎంతో విస్తృతం. 'అందెల రవమిది పదములదా, అంబరమంటి న హృదయముదా' గీతంలో ముందుగా 'మంగళ ప్రదాయ గోతురంగతే నమః శివాయ, గంగయా తరంగితోత్తమాంగతే నమఃశివాయ' అనేటప్పుడు ఆ గొంతులో పలికిన పరిణతి ఎంతైనా హృద్యం. మరో గీతిక 'ఆనతి నీయరా హరా'లో ఒకచోట 'రక్షధర శిక్షా దీక్ష ద్రక్ష విరూపాక్ష, నీ కృపా వీక్షణాపేక్షిత...' అంటుంటే ప్రత్యక్షమైన దృశ్యమాలిక వాణీజయరాం స్వర విశ్వరూపానికి సూచిక. ఇలా ఏ భాష అయినా, ఏ సందర్భాన పాడినా, అది ఎటువంటి సన్నివేశమైనా అగ్రస్థాయిన మారుమోగేది ఆమె గాత్ర విలక్షణమే. తాను పాడిన పాటల్లోని 'ఎన్నెన్నో జన్మల బంధం' పదాల ప్రయోగం తనకూ, శ్రోతలకూ సంపూర్ణంగా వర్తిస్తుంది. తెలుగుదనమైనా, తమిళ సౌందర్యమైనా, భోజ్‌పురి వైవిధ్యమైనా, అది శ్లోకమైనా, లలితగీతిక అయినా, జానపదంగా సాగినా – అన్నింటా మొదటి నుంచి చివరి వరకు వీనుల విందు ప్రసాదించేది ఆమె గొంతుకే. ఎన్ని వేల పాటలు పాడారో లెక్కించలేం, ప్రతీ పాటలోనూ తానేమిటో నిరూపించారని మాత్రం గట్టిగా చెప్పగలం. తన పేరులోని 'కలై' విద్యాభ్యున్నతికి ప్రతీక. సంగీత కుటుంబంలో జన్మించి, – ఆ రంగ సమ్రాట్టుల సమక్షాన అభ్యసించడం ఆమె నేపథ్య వైభవానికి అక్షర మాలిక. పుట్టి పెరిగిన చెన్నైలోనే పట్టభద్రులయ్యారు. కొంతకాలం బ్యాంకు ఉద్యోగం చేశారు. ఆ తర్వాత కచేరీలతో తనదైన విస్తృతిని ఊరూవాడా చాటుకున్నారు. జీవనయానంలో భాగంగానే, కొన్నాళ్లు హైదరాబాద్‌లో ఉద్యోగిని అయ్యారు. అప్పుడు తెలుగుమీద కలిగి పెరిగిన ఇష్టతతో గాయనిగా ఎంతగానో దూసుకెళ్లారు. భావాన్ని పలికించడంలో సాటి, పోటీ మరెవ్వరూ లేరని సంగీత విమర్శకుల ప్రశంసలందుకున్నారు.

**పురస్కారాల కల్పవల్లి**

వినోదం, విషాదం – రెండింటినీ పలికించడం ఆమెకి పుట్టుకతో అలవడిన విద్య. సహజసిద్ధ ప్రతిభాసంపన్నత. శిక్షణవల్లనో, పలు పాటలు పాడిన అనుభవం తోనో మాత్రమే వచ్చింది కాదది. ఎప్పటి



సినిమా 'సీతాకోక చిలుక'? ఎప్పుడో నాలుగు దశాబ్దాల నాటిది. అందులోని 'మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ' పాటను ఇప్పుడు విన్నా కూడా కోనేటి తామరలు, రంగవల్లులు, పూలజల్లులు, కంటి కోలాటాలు, జంట పేరంటాలు, మరెన్నెన్నో సుందర దృశ్యాలు మనముందు నిలుస్తాయి. అంతకుముందు, అంటే నాలుగున్నర దశాబ్దాల కిందటి 'విధి చేయు వింతలన్నీ' గీతికను వింటుంటే ఇప్పటికీ శ్రోతలుగా మన మానసాలు విషాద పూరితాలవుతాయి. 'మనసు కవి' కలం రాసిన ఆ పాటను గాత్ర తపస్విగా వాణీజయరాం చిరకాలం గుర్తుండేలా ఆలాపించారు. 'వలచి గెలిచి కలలు పండిన జంటలేదీ ఇలలో, కులము మతమొ ధనము బలమొ గొంతుకోసెను తుదిలో...' అనేటప్పుడు మన చెవిని తాకేది అతి బలవత్తరమైన విషాద వీచిక. ఇంతటి స్వభావ పూర్ణత ఆమెకు సంగీతపరంగా ఎలా సాధ్యమైందన్నది ఎన్నటికీ ఒక ప్రశ్నగానే ఉండిపోతుంది. ఆ గొంతు



జంధ్యాల శరత్‌బాబు

మూగవోయిందంటే ఎవరం నమ్మం. పాటలతోనే తాను మన మదిలో చిరంజీవిత్వం పొందారన్నది అక్షర సత్యం. లభించిన జాతీయ పురస్కారాలు మూడు. శ్రోతల హృదయసీమలో సాధించిన పురస్కృతులైతే బోలెడు. మొదట ఉత్తమ గాయని అవార్డు పొందిన తమిళ చిత్రం 'అపూర్వ రాగంగళ్'. ఆ రాగం అపూర్వం కాబట్టే, తెలుగులో రెండు చిత్రాలకు (శంకరాభరణం, స్వాతికిరణం) వరస పురస్కృతులు స్వీకరించారు.

**ప్రతీ పాట తేనెల ఊట**

బాగా పాడేవారున్నారు. బలంగా పాడేవారున్నారు. బలంగా, బాగా పాడేవారు మటుకు కొందరే ఉంటారు. ఆ కొద్దిమందిలో ముందువరస స్థానం వాణీజయరాం సొంతం. గాత్ర, వాద్య సంగీతాల్లో గట్టిపట్టు; మాటను పలికించేటప్పుడు కనబరచే ప్రస్ఫుటతత్వం ఆమెను అజరామరం చేస్తున్నాయి. సంగీతాన్ని, సాహిత్యాన్ని ఏ పాళ్లలో మేళవిస్తే గీతిక పండుతుందనేది ఆమెకు తెలిసినంతగా మరెవరికీ తెలియదు. భావసంపద ప్రాధాన్యాన్ని తాను గ్రహించి వెలువరించనంత దృఢంగా ఇంకెవరూ చేయలేరు. అందువల్లనే తన ప్రతీ పాటా తేనె ఊటగా ఉంది, ఉంటోంది, ఉంటుంది కూడా. నవరసాలనూ వ్యక్తపరచే తీరుతో తనదైన ముద్రవేసుకున్న వాణీజయరాం నూటికి నూరుపాళ్లూ అపురూప గాయకురాలు. ప్రయోగం చేసినా, ప్రభావం చూపినా తనకే చెల్లు. సంగీత పారాయణంతో జాతిని ఇంతగా, ఇంతలా ప్రభావితం చేయగలిగిన ఆ విద్వన్మణి మహిళాలోక శిరోమణి.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సమున్నత 'పద్మ' బహూకృతిని స్వీకరించాల్సిన ఆమె ఈ లోపునే గంధర్వలోకానికి తరలివెళ్లటం విధివైచిత్రి. ప్రధాని నరేంద్రమోదీ అన్నట్లు, ఆ గాయనీమణి మరణం సృజన ప్రపంచానికి తీరనిలోటు. భక్తి గీతాల ఆలాపనతోనూ చరితార్థ అయ్యారు వాణీజయరాం. పూజలు చేయడానికి పూలు తెచ్చానని పాడితే, లక్షలమంది తన్మయులయ్యారు. సంగీత సరస్వతిని ఆరాధిం చడానికి అక్కడికీ ఇప్పుడు చేరుకున్నారా? అని వారంతా నేటికీ శోక సంతప్తులవుతున్నారు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**



# ప్రతిపక్షాల ర

**అదానీ వ్యవహారంలో పార్లమెంట్ లోపల, బయట ప్రతిపక్షాలు సాగిస్తున్న 'బట్ట కాల్చి ముఖానవేసే' తంతు.. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు విషయంలో నాడు కాంగ్రెస్ సారథ్యంలో ప్రతిపక్షాలు సాగించిన అరాచక పోకడలు, వినాశకర, విద్రోహ ధోరణులను గుర్తుకుతెస్తున్నాయి. అవును, తలా తోకా లేని ఆరోపణలతో పార్లమెంట్‌ను అప్పుడు ఎలా స్తంభింపచేశాయో ఇప్పుడూ అలాగే చేస్తున్నాయి. అప్పుడు కూడా సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విచారణ కోరాయి. సుప్రీంకోర్టు వరకు వెళ్లాయి. చివరకు ఏం జరిగిందో అందరికీ తెలిసిందే.**

కాంగ్రెస్ అధ్యక్షుడు (అప్పటి) రాహుల్ గాంధీ అయితే పార్లమెంట్ వేదికగా అసత్య ఆరోపణలతో చెలరేగిపోయారు. అక్కడా ఇక్కడా పోగేసిన సత్యదూరమైన సమాచారంతో ఎన్నో ఆరోపణలు చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రధాన మంత్రి కార్యాలయం నేరుగా ఫ్రెంచ్ ప్రభుత్వంతో బేరసారాలు సాగించిందని ఆరోపించారు. ఫ్రెంచ్ ప్రభుత్వమే రాహుల్ ఆరోపణలను ఖండించినా ఆయన వెనక్కి తగ్గలేదు సరి కదా 'ప్రధాని మోదీ ఈ ఒప్పందం ద్వారా పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి రూ.30 వేల కోట్లు ప్రయోజనం చేకూర్చారు'ని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన చేసిన ఆరోపణలు, అసత్య ప్రచారం ఏవీ ప్రజాకోర్టులో నిలవలేదు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరసగా రెండవసారి చేదు అనుభవం చవిచూసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేసిన 'పెద్దమనుషుల'కు సర్వోన్నత న్యాయస్థానం మొట్టికాయలు కూడా వేసింది.




అదానీ

ఫ్రాన్స్‌కు చెందిన దసోల్ట్ కంపెనీ నుంచి 36 యుద్ధ విమానాల కొనుగోలుకు భారత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంలో అవకతవకలు జరిగాయని, ఆ ఒప్పందంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరుతూ ప్రశాంత్‌భూషణ్ సహా మరికొందరు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థకు మేలు చేసేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుందని, దీనికి సంబంధించి నిజానిజాలు వెల్లడించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలంటూ ప్రశాంత్ భూషణ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, సర్వోన్నత న్యాయస్థానం ఈ పిటిషన్లను కొట్టివేసింది. వీటిపై విచారణ జరిపిన అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.కె. కౌల్, జస్టిస్ కె.ఎం. జోసెఫ్‌లతో కూడిన ధర్మాసనం రఫేల్ ఒప్పందంలో అనుమానించాల్సిందేమీ లేదని స్పష్టంచేసింది. అయినా రాహుల్ గాంధీ అసత్య ప్రచారాన్ని ఆపలేదు. సుప్రీంకోర్టు అనని మాటల్ని అన్నట్లుగా పేర్కొంటూ ప్రధాని నరేంద్ర మోదీ 'క్లీన్ ఇమేజ్'ని దెబ్బ తీసేందుకు 'చౌకీదార్ చోర్' నినాదంతో దేశం మీద పడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుని హోదాలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆ అంశాన్నే ప్రధాన నినాదం చేసుకున్నారు. అయినా ఓటమి తప్పలేదు. వీటన్నింటినీ మించి సుప్రీంకోర్టు చేయని వ్యాఖ్యలను చేసినట్లు పేర్కొంటూ, ప్రధాని గౌరవాన్ని దెబ్బతీసే విధంగా చేసిన 'చౌకీదార్' ఆరోపణకు సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పారు. అది కూడా ఒకసారి కాదు. రెండుసార్లు లిఖిత పూర్వక అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పారు. లెంపలేసుకున్నారు.

ఇంత జరిగినా కాంగ్రెస్ ఇంకా కళ్లు తెరవలేదు. ఇతర జాతీయ, ప్రాంతీయ పార్టీలు మరోమారు దాని వెంటే అడుగులేస్తున్నాయి. ఇందుకు అదానీ గ్రూప్ వ్యవహారంలో పార్లమెంట్ లోపల, వెలుపల కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు సాగిస్తున్న అరాచక రాజకీయమే నిదర్శనం. అసలు.. అదానీ గ్రూప్ వ్యవహారంలో ఏం జరిగింది? ఏం జరుగుతోంది? అనేది కొంత ఆందోళన కలిగించే విషయమే. కానీ ప్రతిపక్షాలు ఏదో జరగరానిది జరిగిందని గగ్గోలు పెట్టడం ఆ పార్టీల అనైతిక, అరాచక రాజకీయాలనే కాదు, హిడెన్ ఎజెండానూ బయట పెడుతోంది. అదానీ గ్రూప్ షేర్లలో అవకతవకలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పాక్షిక విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అదానీ వ్యవహారం వల్ల ఎల్ఐసీ, ప్రభుత్వరంగ బ్యాంకులు పెట్టిన పెట్టుబడులు ఒడిదొడుకులకు లోనయ్యాయని కాంగ్రెస్‌తో పాటు శివసేన, వామపక్షాలు, ఆప్, బీఆర్ఎస్ తదితర పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలు, ఆందోళనలకు ఆధారం ఏమిటి? ఊరూ పేరూ లేని ఓ అనామక సంస్థ 'హిండెన్‌బర్గ్ రిసెర్చ్' వండి వార్చిన నివేదిక. ఆ నివేదిక భారతీయ షేర్ మార్కెట్‌పై ముఖ్యంగా అదానీ గ్రూప్ షేర్లపై ప్రతికూల ప్రభావం చూపింది. కానీ, ఆ నివేదికలోని నిజానిజాలను నిర్ధారించవలసినది ఎవరు? పోనీ ఇంతలా రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్షాల వద్ద, ముఖ్యంగా అదానీ గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ప్రధాని మోదీ ఎల్ఐసీ, ఎస్‌బీఐ, ఇతర సంస్థలపై ఒత్తిడి తెచ్చారని తీవ్ర ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్ద, లేదా మరే ఇతర పార్టీ నాయకుల వద్ద ఇందుకు సంబంధించిన ఆధారాలు ఏవైనా ఉన్నాయా? లేవు. అందుకే బట్టకాల్చి ముఖానా వేసే పాట.. పాత వ్యూహాన్నే మళ్లీ పాటిస్తున్నాయి. కాబట్టి అంతిమ ఫలితాలు కూడా (2019) అలాగే ఉంటాయి. అది వేరే విషయం.

రాజకీయాలు, ఎన్నికలు, వాటి ఫలితాల విషయాన్ని పక్కన పెడితే.. అసలు పట్టుమని పది మంది ఉద్యోగులు కూడా లేని ఈ 'హిండెన్‌బర్గ్ రిసెర్చ్' సంస్థ నిజంగా రిసెర్చ్ సంస్థేనా? అంటే కాదు. షార్ట్ సెల్లింగ్ బిజినెస్ చేస్తున్న స్టాక్ బ్రోకరింగ్



# హస్య ఎజెండా అదేనా?




రాజనాల బాలకృష్ణ


సంస్థ. ఇది ఎవరో, ఎప్పుడో చెప్పిన విషయం కాదు. ఆ సంస్థ యజమాని నాథన్ అండర్సన్ స్వయంగా చెప్పిన సత్యం. మరి అలాంటప్పుడు 'షార్ట్ సెల్లింగ్ బిజినెస్' అంటే ఏమిటో తెలిసిన ప్రతిపక్షాలు ఆ నివేదిక ఎంతవరకు నిజమనే విషయంలో ఎలాంటి అనుమానం లేకుండా దూకుడును ఎలా ప్రదర్శిస్తున్నాయి! హిడెన్ (రహస్య) ఎజెండా ఏమిటి? అనే కోణంలో ఎందుకు ఆలోచించడం లేదు. ఎందుకంటే, ఆ రహస్య ఎజెండాలో మన విపక్షాలు కూడా భాగస్వాములు కాబట్టి ఇలా వీరంగం వేస్తున్నాయని అనుకోవచ్చు.

భారతదేశాన్ని ఆర్థికంగానే కాదు, అన్ని విధాలా అస్థిరపరచేందుకు అంతర్జాతీయ స్థాయిలో కుట్రలు జరుగుతున్నాయి. ఇదేమీ రహస్యం కాదు. ప్రస్తుత అదానీ వ్యవహారమే తీసుకుంటే 'హిండెన్‌బర్గ్ రిసెర్చ్' నివేదిక తమ వ్యాపార సామ్రాజ్యంపై చేసిన దాడిని దేశంపై చేసిన దాడిగా అదానీ పేర్కొనడాన్ని జాతీయవాద ముసుగులో ఉన్న కొందరు తప్పుపడితే పట్టవచ్చు గానీ జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అందులో నిజం లేకపోలేదనిపిస్తుంది. నిజానికి, భారతదేశ ఆర్థిక మూలాలను దెబ్బతీసే కుట్రలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. అందులో భాగంగా అదానీ గ్రూప్ చాలా కాలంగా అనేక రకాల దాడులను ఎదుర్కొంటోంది. ఆస్ట్రేలియాకు చెందిన బాబ్‌బ్రౌన్ ఫౌండేషన్ సంస్థ నడుపుతున్న వెబ్‌సైట్.. ఇంచుమించుగా ఆరేడు సంవత్సరాలకు ముందు నుంచే పర్యావరణ పరిరక్షణ ముసుగులో అదానీపై వ్యతిరేక కథనాలను ప్రచురిస్తోంది. ఆస్ట్రేలియాలో అదానీ బొగ్గుగనులపై వ్యతిరేకంగా కథలు, కథనాలు ప్రచురించేందుకే ఈ వెబ్‌సైట్ ప్రారంభమైంది. అప్పటి నుంచి అదానీ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసేందుకు ఇది అహరహం శ్రమిస్తోంది. అదానీ ప్రతి అడుగును అనుమానిస్తూ, ఆటంక పరుస్తూ కథనాలు ప్రచురిస్తోంది. ఈ కథనాలకు దేశ వ్యతిరేక భారతీయ 'మేధావులు' కూడా వంత పాడుతున్నారు. అలాగే ఇప్పుడు స్టాక్ మార్కెట్‌ను చెదర కొట్టి, సొమ్ము చేసుకునే షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ అనే ముసుగు సంస్థ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రతిపక్షాలు పార్లమెంట్ లోపల అరాచక రాజకీయం చేస్తుంటే, జాతీయవాద వ్యతిరేక వామపక్ష, ఉగ్రవాద భావజాల మేధావులు పార్లమెంట్ వెలుపల మీడియాలో, వెబ్‌సైట్‌లలో విషప్రచారం సాగిస్తున్నారు. ఇది పేరుకు అదానీ మీద జరుగుతున్న దాడే అయినా, భారత ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీసే కుట్రలో ఇది భాగం. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

అదానీ వ్యాపార సామ్రాజ్య విస్తరణలో ఏ లోపం లేదా? అంతా బాగుందా అంటే.. లేకపోవచ్చు! అయితే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నట్లుగా అలాంటి అవకతవకలు జరిగి ఉంటే ఆ విషయాన్ని మనదేశ స్వతంత్ర ఆర్థికరంగ నియంత్రణ సంస్థలు పరిశీలిస్తాయి, విచారిస్తాయి. 'అదానీ గ్రూప్ వ్యవహారం వల్ల మనదేశ స్థూల ఆర్థిక వ్యవస్థ మౌలికాంశాలు కానీ, మన ఆర్థిక వ్యవస్థ భావచిత్రం కానీ ఏ విధంగానూ ప్రభావితం కాలేదు' అని కూడా నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రతి మార్కెట్లోనూ హెచ్చుతగ్గులు, ఒడుదొడుకులు ఉంటాయి. అంత మాత్రాన దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలి పోయినట్లు కాదని ఆమె పేర్కొన్నారు. మార్కెట్లు స్థిరంగా ఉండేలా చూడగలిగే అధికారం, వనరులు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ఉంటాయి. ప్రైమ్ కండిషన్‌లో మార్కెట్లను నియంత్రించడానికి తీసుకోవలసిన చర్యలు అవి తీసుకుంటాయని ఆర్థికమంత్రి చెప్పారు. అదానీ గ్రూప్ ఎదుర్కొంటున్న ఒడుదొడుకుల గురించి భారతీయ రిజర్వు బ్యాంకు ఇప్పటికే స్పందించింది.

అదానీ గ్రూప్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఆ సంస్థలో పెట్టిన పెట్టుబడులపై ఉందని బ్యాంకులు, ఎల్ఐసీ అధికారికంగా ప్రకటించాయి. అయినా, తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లు ప్రతిపక్షాలు 'హిండెన్‌బర్గ్ రిసెర్చ్' బోర్డు తగిలించుకున్న అనామక సంస్థ నివేదికే సత్యం అనుకుంటే, అందుకు తగ్గట్టుగా రాజకీయ అరాచకం సృష్టిస్తే.. ఏం జరుగుతుందో 2019లో ఒకసారి చూశాం. 2024లో మరోమారు చూస్తాం. అంతే.


వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



భారతదేశాన్ని ఆర్థికంగానే కాదు, అన్ని విధాలా అస్థిరపరచేందుకు అంతర్జాతీయ స్థాయిలో కుట్రలు జరుగుతున్నాయి. ఇదేమీ రహస్యం కాదు. ప్రస్తుత అదానీ వ్యవహారమే తీసుకుంటే 'హిండెన్‌బర్గ్ రిసెర్చ్' నివేదిక తమ వ్యాపార సామ్రాజ్యంపై చేసిన దాడిని దేశంపై చేసిన దాడిగా అదానీ పేర్కొనడాన్ని జాతీయవాద ముసుగులో ఉన్న కొందరు తప్పుపడితే పట్టవచ్చు గానీ జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అందులో నిజం లేకపోలేదనిపిస్తుంది.



# పాక్ స్వయంకృ

**రెండు రొట్టె ముక్కలు చేసుకోవటానికి గోధుమ పిండి కూడా లేక పాకిస్తాన్ ప్రజలు అల్లాడుతుంటే, అదుపు తప్పిన శాంతి భద్రతలు వారిని మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. అసలే ఆర్థిక సంక్షోభం, ఆ పైన రాజకీయ అస్థిరతల మధ్య నలిగి పోతున్న పాక్ దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది. పెషావర్‌లో దాదాపు వంద మందిని బలిగొన్న ఆత్మాహుతి దాడి ఎన్నో ప్రశ్నలను ముందుకు తెస్తోంది. 'పెరట్లో పాములు పెంచుతున్నప్పుడు అవి పొరుగువారిని మాత్రమే కాటేయాలని ఆశించకూడదు. చివరికి అవి వారిని కూడా కాటేస్తాయి' అని దశాబ్దం క్రితం హిల్లరీ క్లింటన్ పాకిస్తాన్‌లో పర్యటించిన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితికి సరిగ్గా సరిపోతాయి. 'జిహాదీ' అనే విషపు మొక్కను నాటి తీవ్రవాదాన్ని అభివృద్ధి సాధనంగా ఎంచుకున్న పాక్ ఇప్పుడు అనుభవిస్తోంది. తను స్వయంగా చేసిన తప్పులే ఉరితాడులా బిగుసుకుంటున్నాయి. ఎటూ తప్పించుకోలేక అది ఉక్కిరిబిక్కిరవుతోంది.**

నిన్న మొన్నటి వరకూ ప్రశాంతంగా ఉన్న పాకిస్తాన్ పెషావర్ ఆత్మాహుతి దాడితో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వాయువ్య పాకిస్తాన్‌లోని పెషావర్‌లో ఒక మసీదులో సంభవించిన ఈ దాడిలో 101 మంది కన్నుమూశారు. 200 మందికి పైగా గాయపడ్డారు. మరణించిన వారిలో దాదాపు 97 మంది భద్రతా సిబ్బందే. రీజినల్ సెక్రటేరియట్ పక్కన ఇంటెలిజెన్స్, కౌంటర్ ఇంటెలిజెన్స్ బ్యూరోలు ఉండే అత్యంత భద్రత ఉన్న ప్రదేశంలో సంభవించిన ఈ దాడి భద్రతా వైఫల్యాలను ఎత్తి చూపింది. పోలీసు దుస్తులతో ఉన్న నిందితుడు హెల్మెట్ ధరించి మోటారు సైకిలుపై వచ్చాడు. భద్రతా వలయాలను దాటుకుంటూ మసీదులోకి ప్రవేశించాడు. ప్రార్థనల సమయంలో ముందు వరసలో నిలుచుకుని తనను తాను పేల్చేసుకున్నాడు. ఇటువంటి భయానక సంఘటనలకు కాలం చెల్లిందని భావించిన పాకిస్తాన్ వాసులు ఇప్పుడు భయాందోళనకు లోనవుతున్నారు.

పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడులు కొత్త కావు. కాకపోతే ఇంత తీవ్రమైన, భయానకమైన సంఘటనలను చూసి దశాబ్దం దాటింది. దీని వెనక పాకిస్తాన్ తాలిబాన్.. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) ఉండి ఉంటుందని అంతా భావించారు. కానీ చివరికి అది తమ పనేనంటూ టీటీపీలో ఒక భాగమైన జమాత్-ఉల్-అహర్ ప్రకటించుకుంది. టీటీపీ అధినేత ఒమర్ ఖలీద్ ఖొరాస్సనీ హత్యకు ప్రతీకారంగా ఈ సంఘటనకు పాల్పడినట్టు చెప్పుకుంది. పాకిస్తాన్ ప్రభుత్వం చురుగ్గా దర్యాప్తు చేస్తోంది. నిందితుడి డీఎన్ఏ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

పాక్‌లో నానాటికి క్షీణిస్తున్న శాంతిభద్రతల సమస్య టీటీపీ బలోపేతం కావటానికి పరోక్షంగా కారణమైంది. దాంతో పాటు పక్కనే ఉన్న ఆఫ్ఘానిస్తాన్‌లో ఆగస్టు, 2021లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడటం పరిస్థితిని తీవ్రతరం చేసింది. రష్యా.. ఆఫ్ఘానిస్తాన్‌ను ఆక్రమించుకున్నప్పుడు అమెరికా ప్రకటించిన యుద్ధంలో పాక్ దాని వెన్నంటి ఉంది. జనరల్ జియా ఆధ్వర్యంలో సాగిన ఒప్పందం ఎనిమిది, తొమ్మిదేళ్లపాటు అమలులో ఉంది. అప్పట్లో పాక్ కోవర్ట్ ఆపరేషన్‌లు చేస్తూ తాలిబన్లకు మద్దతు ఇచ్చేది. ఎప్పుడయితే కాబూల్లో తాలిబన్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారో పరిస్థితి అంతా మారిపోయింది. జైళ్లలో ఉన్న వేలాది మంది తీవ్రవాదులను విడుదల చేసింది. దాంతో టీటీపీ బలాన్ని కూడగట్టుకుంది. అది ఆఫ్ఘన్‌తో మరింత సన్నిహితంగా మెలగటం మొదలుపెట్టింది.



గత ఏడాది పాకిస్తాన్‌కు, టీటీపీ నేతలకు మధ్య ఆఫ్ఘన్ తాలిబన్ ప్రభుత్వం సంధి కుదిర్చింది. ఇందులో భాగంగా టీటీపీ దాడులను తగ్గించింది. తాము చేసుకున్న ఒప్పందాలపైన పాకిస్తాన్ నిలబడలేదని, టీటీపీ ముఖ్య నేతలకు జైలు నుంచి విముక్తి కలిగించలేదని ఆరోపించింది. ఐదు నెలల తర్వాత ఒప్పందం నుంచి బయటకొచ్చింది. దీని ఫలితం నెమ్మదిగానైనా తీవ్రంగా మారింది. అది తీవ్రవాద దాడుల రూపంలో పాక్ చవి చూడగలిగింది. రికార్డుల పరంగా చూస్తే పాకిస్తాన్‌లో 2013లో అత్యధికంగా 3,923 దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనల్లో దాదాపు రెండు వేల మంది మరణిం



# తాపరాధం!



డాక్టర్ పార్థసారథి చిరువోలు

చారు. 2021 వచ్చేనాటికి అది 267కి తగ్గింది. కానీ గత ఏడాది హఠాత్తుగా అది 365కి చేరింది.

2021లో పాకిస్తాన్‌లో నాలుగు ఆత్మాహుతి దాడులు జరిగాయి. గత ఏడాది నవంబర్ 30న క్వెట్టా సమీపంలో పోలియో వర్కర్లకు రక్షణగా వెళుతున్న పోలీసు అధికారుల వాహనంలో సూసైడ్ బాంబర్ తనను తాను పేల్చేసుకున్నాడు. ఇందులో ముగ్గురు వ్యక్తులు మరణించారు. అటువంటి సంఘటనలు మొత్తం 13 చోటుచేసు కున్నాయి. ఈ దాడుల వెనక ఉన్నది తామేనని టీటీపీ ప్రకటించుకుంది. అంతేకాదు, పెషావర్ ఆత్మాహుతి దాడిని మరిచిపోక ముందే క్వెట్టాలో పేలుళ్లకు పాల్పడింది. ఇందులో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. క్రికెట్ పోటీ జరుగుతున్న మైదానానికి సమీపంలోనే ఈ పేలుడు సంభవించింది.

**తీవ్రవాదంతో ఉక్కిరిబిక్కిరి**

పాకిస్తాన్ గత 15 ఏళ్లుగా టెర్రరిజంతో పోరాటం చేస్తోంది. 2009లో ఆ దేశం చేపట్టిన 'రహ్–ఇ–రస్త్' మిలటరీ ఆపరేషన్, 2014లో చేపట్టిన 'జర్బ్–ఇ–అజాబ్' ఆపరేషన్ ప్రాధాన్యం గలవిగా చెప్పుకోవాలి. 2014లో పాక్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా పెషావర్‌లో ఆర్మీ స్కూలుపైన తీవ్రవాదులు దాడి చేశారు. ఇందులో దాదాపు 130 మంది చిన్నారులు మరణించారు. దీంతో పాకిస్తాన్ ప్రభుత్వం తన చర్యలను ఉధృతం చేసింది. 2017 నాటికి టీటీపీని చాలా వరకు అణచివేయగలిగింది. అనేక మంది తీవ్రవాదుల్ని ఆఫ్ఘన్ సరిహద్దుల్లోకి నెట్టేసింది. ఈ చర్యల వల్ల తీవ్రవాదుల దాడులయితే తగ్గుముఖం పట్టాయి గానీ, సమస్య పూర్తిగా తొలగిపోలేదు. పైగా 2014 నాటి కౌంటర్ టెర్రరిజం బ్లూప్రింటు (నేషనల్ యాక్షన్ ప్లాన్)కే పరిమితమైంది. ఇది మొత్తం తీవ్రవాద సమస్యపైన దృష్టి పెట్టకుండా కేవలం ఎంపిక చేసిన టీటీపీ లాంటి ఒకటి రెండు పెద్ద సంస్థల మీదనే దృష్టి పెట్టడం వల్ల పూర్తి స్థాయి ఫలాలను అందించలేదు. పాకిస్తాన్‌లో మొత్తం 78 తీవ్రవాద సంస్థలు పని చేస్తున్నట్టు నేషనల్ కౌంటర్ టెర్రరిజం సంస్థ పేర్కొన్నా, వాటన్నింటికి సంబంధించిన కార్యాచరణ స్పష్టంగా లేదు. అంతేకాదు, తీవ్రవాద నిర్మూలనకు క్షేత్రస్థాయి చర్యలపైన కూడా ఎలాంటి నిర్దేశిత లక్ష్యాలు లేకపోవటం కూడా ఇందుకు కారణం.

వందలాది ఇస్లాం మేధావులను సంప్రదించి 'పైగమ్–ఇ– పాకిస్తాన్' అనే తీవ్రవాద వ్యతిరేక భావజాలానికి పాక్ రూపకల్పన చేసింది. దీనిపైన ఎక్కువ దృష్టి పెట్టి తీవ్రవాద సమస్యకు పరిష్కారం కనుగొనాలనే డిమాండ్లు అధికమవుతున్నాయి. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కూడా ఈ తరహా డిమాండ్లు చేయటం విశేషంగా చెప్పాలి. ప్రభుత్వం స్థానికుల సాంఘిక, ఆర్థిక సమస్యలను పట్టించుకుంటే, యువత తీవ్రవాదంలోకి మళ్లటం తగ్గుతుందని ఈ మధ్య పాక్ ప్రణాళిక శాఖ మంత్రి అహ్సన్ ఇక్బల్ కూడా వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సరిహద్దుల్లోని అనేక గిరిజన గ్రామాల్లో లక్షలాది మంది సతమతమవుతున్నారు. పాకిస్తాన్‌లోని కొన్ని గిరిజన ప్రాంతాలు, బెలూచిస్తాన్ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిలోనూ అభద్రత ఎక్కువగా కనిపిస్తోంది. ఇక్కడ ఉన్న కొన్ని గిరిజన ప్రాంతాలలో 2018 వరకూ వలసవాద పద్ధతులు (ఫ్రంటియర్ క్రైమ్స్ రెగ్యులేషన్) అమలులో ఉండేవి. పాకిస్తాన్ చట్టాలు అక్కడ అమలయ్యేవి కావు. అక్కడ రాజకీయ పార్టీలు గానీ, స్థానిక కోర్టులు గానీ ఉండేవి కావు. దాంతో తీవ్రవాద కార్యకలాపాలకు అది నెలవుగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత 2019లో మొట్టమొదటిసారి వాళ్లు ఎన్నికల క్రతువులో భాగస్వాములయ్యారు. ఈ గ్రామీణ ప్రాంతాలను సమీపంలోని ప్రావిన్స్‌లలో కలిపితే తమ జీవితాలు బాగుపడతాయని వారంతా మురిసిపోయారు. కానీ అది టీటీపీ వృద్ధికి కారణమవుతుందని, తమ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఊహించలేదు. ఇక బెలూచిస్తాన్‌లో చైనా పెట్టుబడుల ప్రభావం ఎక్కువ. దీనిని బెలూచ్ లిబరేషన్ ఆర్మీ వ్యతిరేకిస్తోంది. అందుకే చైనా ప్రజలను లక్ష్యంగా చేసుకుని అది దాడులకు దిగేది. పాక్ ప్రభుత్వం స్థానిక వనరులను పెద్దఎత్తున వినియోగించుకుని ప్రజల్ని నిర్లక్ష్యం చేస్తోందన్న భావనలో ఆ సంస్థ ఉండేది.

**చర్చలతో పరిష్కారం దొరుకుతుందా?**

తాజాగా ఆఫ్ఘన్‌తో చర్చల ద్వారా తీవ్రవాద సమస్యను పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ యోచిస్తోంది. తమ భూభాగాన్ని ఉపయోగించుకోకుండా చూసేందుకు టెహ్రాన్, కాబూల్‌లకు ప్రతినిధి బృందాలను పంపాలని భావిస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సలహాదారు ఫైజల్ కరీంకుండి ఈ అంశాన్ని ప్రకటించారు. ఈ ప్రకటనపై ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీ తీవ్రంగా స్పందించారు. 'ఇతరుల మీద ఆరోపణలు మానుకుని, ముందు మీ దేశంలో పరిస్థితులను చక్కదిద్దుకోండి' అని గట్టి హెచ్చరికలు చేశారు.

> ఒక్క టీటీపీనే కాకుండా తీవ్రవాద సంస్థ లన్నింటిని తుడిచి పెట్టేయాలన్న పెద్ద లక్ష్యాన్ని పాక్ ప్రభుత్వం తలకెత్తుకోవాలి. సరిహద్దు గిరిజన గ్రామాలు, బెలూచిస్తాన్లలో పరిస్థితులను చక్కదిద్ద టానికి ముందుగానే 'హౌస్'లో ఒక స్పష్టత, పరి పూర్ణమైన అవగాహన రావాలి. కొన్ని ప్రాంతాలలో తీవ్రవాద కార్యకలాపాల పైన దృష్టిపెట్టటం ఇక ఏమాత్రం ప్రభుత్వానికి సాధ్యం కాదు.

ఒక్క టీటీపీనే కాకుండా తీవ్రవాద సంస్థలన్నింటిని తుడిచి పెట్టేయాలన్న పెద్ద లక్ష్యాన్ని పాక్ ప్రభుత్వం తలకెత్తుకోవాలి. సరిహద్దు గిరిజన గ్రామాలు, బెలూచిస్తాన్లలో పరిస్థితులను చక్కదిద్దటానికి ముందుగానే 'హౌస్'లో ఒక స్పష్టత, పరిపూర్ణమైన అవగాహన రావాలి. కొన్ని ప్రాంతాలలో తీవ్రవాద కార్యకలాపాల పైన దృష్టిపెట్టటం ఇక ఏ మాత్రం ప్రభుత్వానికి సాధ్యం కాదు. తీవ్రవాదం దేశమంతా అల్లుకుంటూ, బాధితులు పెరుగుతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సమస్య పరిష్కారానికి 'హోలిస్టిక్ అప్రోచ్' అనేది అవసరం అవుతుంది. అలాగే తీవ్రవాదం పుట్టుకకు కారణమైన నిర్మాణాత్మక అంశాలపైన కూడా దృష్టి పెట్టాలి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# ఇదే అసలు

**భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా దురదృష్టవశాత్తు బ్రిటిష్‌వారు, మార్క్సిస్టులు రాసిన, చెప్పిన చరిత్ర పాఠాలే ఇంకా చదువు కుంటున్నారు మన పిల్లలు. ఈ వక్రభాష్యాల కారణంగా కొన్ని తరాలకు చారిత్రక వాస్తవాలు తెలియకుండా పోయాయి. దీన్ని సరిదిద్దే క్రమంలో భాగంగా మరుగున పడిన భారతీయ రాజుల చరిత్రలను వెలుగులోకి తెచ్చేందుకు ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమం యావత్ దేశ ప్రజల దృష్టిని ఎంతగానో ఆకర్షించింది. దేశవ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరుపుకుంటున్న వేళ నిర్వహించిన వినూత్న కార్యక్రమం ఇది.**

కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (ఐసీహెచ్ఆర్) ఢిల్లీలోని లలితకళా అకాడమీలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 6 వరకూ నిర్వహించిన ఈ ప్రదర్శన దేశంలోని మేధావులు, చరిత్రకారులు, ప్రముఖుల దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించింది. 'ద గ్లోరీ ఆఫ్ మెడీవల్ ఇండియా: మానిఫెస్టేషన్ ఆఫ్ ది అన్ ఎక్స్‌ప్లోర్డ్ – ఇండియన్ డైనాస్టీస్, 8–18వ శతాబ్దాలు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ రాజ్‌కుమార్ రంజన్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, మధ్యయుగంలో మనదేశంపై క్రీ.శ. 712లో మహ్మద్‌బిన్ ఖాసిం దాడితో ప్రారంభమైన విదేశీ దురాక్రమణదారుల పాలనా కాలం నుంచి 18వ శతాబ్దంలో మొగలుల పాలన అంతమై బ్రిటిష్‌వారి (ఈస్టిండియా) పాలన మొదలయ్యే వరకూ కొనసాగిన స్వదేశీ రాజులు, వారి పాలనా వైభవాన్ని వెలుగులోకి తీసుకురావడం. 50 మంది భారతీయ రాజుల చరిత్రను ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు.

ఈ ప్రదర్శనలో గజనీ, ఘోరీ, ఖిల్జీ, బహమనీలు, మొగలులు, కుతుబ్‌షాహీ, అసఫ్‌జాహీ తదితర రాజులు, వంశాల ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. ఇందుకు కారణం ఏమిటి? ఈ ప్రదర్శన గురించి ఐసీహెచ్ఆర్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ ఉమేష్ అశోక్ కదమ్ చాలా స్పష్టంగా చెప్పారు. ఇది భారతీయ రాజవంశాలను పరిచయం చేయడానికి ఏర్పాటు చేసినది మాత్రమే. ఇస్లామిక్ రాజవంశాలు నిస్సందేహంగా భారతీయ చరిత్రలో భాగమే. కానీ మొఘల్, బహమనీ, ఆదిల్షా తదితర ముస్లిం రాజవంశాలు భారతదేశానికి చెందినవి కాదు. ఇవన్నీ విదేశాల (మధ్య ప్రాచ్యం) నుంచి వచ్చిన దురాక్రమణదారులవి. కాబట్టి వారిని భారతీయ రాజవంశాలుగా పరిగణించలేం. మధ్యయుగంలో మనదేశంపై దండెత్తిన ముస్లిం, క్రైస్తవ పాలకులకు భారతీయ సంస్కృతితో సంబంధం లేదు. ఈ దురాక్రమణదారులు ఇక్కడి నాగరికతను, విజ్ఞానాన్ని నాశనం చేశారని కదమ్ వ్యాఖ్యానించారు.

కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ మాట్లాడుతూ వలసవాద దృక్పథాన్ని తొలగించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును గుర్తుచేశారు. 'ఆజాదీ (స్వేచ్ఛ) నుంచి స్వరాజ్యం (స్వపరిపాలన) వరకు ప్రయాణంలో మనం చరిత్రను శుద్ధి చేయాలి' అని రంజన్ సింగ్ తెలిపారు. ఈయన మణిపూర్‌కు చెందినవారు. ఈ ప్రదర్శనలో ఆ రాష్ట్రానికి చెందిన నింగ్ థై రాజవంశ చరిత్ర కూడా కనిపించడంపై ఆయన ఆనందం వ్యక్తంచేశారు. తమ రాష్ట్రంలోని వారికి





# సిసలు చరిత్ర!




మాత్రమే తెలిసిన ఈ వంశ చరిత్ర దేశ ప్రజలంతా తెలుసుకునే అవకాశం దక్కిందన్నారు.

ఈ ప్రదర్శనలో మరాఠా, సిక్కులు, మైసూర్, చేర, చోళ, పాండ్య, అహోం, రాథోర్, యాదవ, కాకతీయ తదితర రాజవంశాల పాలన, ఈ వంశాల వ్యవస్థాపకులు, రాజధానులు, పాలించిన రాజులు, వారి పాలనా కాలాన్ని ప్రస్తావించారు. వారి పాలనా కాలంలో భారతీయ సంస్కృతి, వాస్తుశిల్పం, కళ ఏ విధంగా వైభవోపేత స్థితిని అందుకున్నాయో తెలుసుకునే అవకాశం లభించింది.

**దేశవ్యాప్తంగా ప్రదర్శనలు**

ఈ ప్రదర్శనలను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో, విశ్వవిద్యాలయాలు, విద్యాలయాల్లో ఏర్పాటు చేస్తామని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ వర్గాలు తెలిపాయి. రాబోయే ప్రదర్శనల్లో ముస్లిం రాజవంశాలను చేర్చాలనే ప్రతిపాదనను ఐసీహెచ్ఆర్ తిరస్కరించింది. దీనిని హిందూ రాజవంశాలు, హిందూ సాంస్కృతిక వారసత్వానికి పరిమితం చేయాలని నిర్ణయించింది. అయితే, ప్రదర్శన నుంచి ముస్లిం రాజవంశాలను మినహాయించాలనే నిర్ణయం విమర్శలు, వివాదాలకు దారితీసింది. భారతదేశ చరిత్రపై హిందూ దృక్పథాన్ని ఐసీహెచ్ఆర్ ప్రోత్సహిస్తోందని కొన్ని వర్గాలు ఆరోపించాయి. ఇది హిందూ భారతదేశం మాత్రమే అనే భావనను శాశ్వతం చేస్తుందని విమర్శకులు అంటున్నారు. అయితే చరిత్రలో జరిగిన పొరపాట్లను సరిచేసే క్రమంలో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన నాగరికతల్లో భారతదేశం ప్రధానమైనది. పాశ్చాత్యులు ప్రామాణికంగా తీసుకున్న క్రీస్తు పూర్వానికి ముందే ఎన్నో రాజవంశాలు మన దేశాన్ని పాలించాయి. యూరప్‌లో ఆధునిక ప్రజాస్వామ్యానికి నాందిగా మాగ్నాకార్టా గురించి గొప్పగా చెప్పుకుంటారు. మన దేశంలో గణతంత్ర రాజ్య వ్యవస్థ అంతకన్నా గొప్పది. కౌటిల్యుని అర్థశాస్త్రం చదివితే దీన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవచ్చు. మనదేశంపై లెక్కలేనన్ని విదేశీ దండయాత్రలు జరిగాయి. అయినప్పటికీ మన ధర్మం, సంస్కృతిని కాపాడుకుంటూ వస్తున్నాం. ఎన్నో విదేశీ నాగరికతలు, సంస్కృతులు మనలో కలిసిపోయాయి.

ఎప్పుడైతే మన దేశంపై మత ఆధారిత దండయాత్రలు మొదలయ్యాయో, అప్పటి నుంచే మన ధర్మానికి సవాళ్లు మొదలయ్యాయి. గజనీ మహ్మద్, మహ్మద్ ఘోరీ తదితర ఇస్లాం దురాక్రమణదారులు మనదేశ సిరిసంపదలను కొల్లగొట్టుకు పోవడంతో పాటు ఎన్నో ఆలయాలు, దేవతా విగ్రహాలను ధ్వంసం చేశారు. దేశంలో ఇస్లాం సామ్రాజ్యాన్ని వ్యాపింపజేశారు. మొగల్ వంశపాలన వీటన్నింటికీ పరాకాష్ట. ఈ దురాక్రమణలను తట్టుకొని ఎన్నో హిందూ రాజ వంశాలు మనదేశాన్ని పాలించాయి. అయితే ఇవేవీ పెద్దగా మన చరిత్రలో కనిపించవు. గజనీ, ఘోరీ, ఖిల్జీ, మొగల్ పాలన గురించి మన పాఠ్యపుస్తకాల్లో గొప్పగా చెబుతారు. అక్బరు, ఔరంగజేబు గురించి చదువుకున్నంత గొప్పగా శివాజీ, రాణాప్రతాప్, లాచిత్ బర్ఫుకన్ (అస్సాం), రాజరాజ చోళుడు, కర్నీదేవి (హిమాచల్), రాజామార్తండవర్మ (కేరళ), రాణి దుర్గావతి (మధ్యప్రదేశ్) చరిత్రలు కనిపించవు.

బ్రిటిష్‌వారి పాలనా కాలం నుంచే మనదేశ చరిత్ర వక్రీకరణకు గురైంది. విభజించు–పాలించు అనే కుటిల నీతిలో భాగంగా భారతదేశం ఏనాడూ ఐక్యంగా లేదని, చిన్న చిన్న రాజ్యాలుగా ఉన్న భూభాగాన్ని వారే ఏకంచేశారని చెప్పుకొచ్చారు. ఆర్య–ద్రవిడ అనే కల్పిత సిద్ధాంతాన్ని మన చరిత్ర మీద రుద్దారు. ఎందరో విదేశీ పాలకులు మనదేశానికి వచ్చి మనకు నాగరికతను నేర్పించారని, ఐక్యంగా నిలిపారని కట్టుకథలు అల్లారు. విదేశీ దురాక్రమణదారులైన రాజులు, రాజవంశాలు, వారి పాలనా విశేషాల గురించి చరిత్రలో గొప్పలు చెప్పారు. కానీ స్వదేశీ రాజవంశాలు, రాజులు, యోధుల గురించి అంతగా రాయలేదు. ముఖ్యంగా మొగల్ సామ్రాజ్యం గురించి గోరంతను కొండంతగా చూపిస్తారు. అక్బర్ 'ది గ్రేట్' అని చెబుతారు. ఔరంగజేబును కూడా చాలా గొప్ప చక్రవర్తిగా అభివర్ణించారు. కానీ మొగలుల కాలంలో హిందువులు ఎదుర్కొన్న కష్టాలను గురించి చెప్పలేదు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతైనా చరిత్రను మనదైన జాతీయ దృష్టికోణంలో రాసుకోవాల్సింది. కానీ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుణ్యమా అని మన విద్యారంగం, చరిత్ర అధ్యయనం మీద మార్క్సిస్టు మేధావుల పెత్తనం మొదలైంది. వీరు చరిత్రను పూర్తిగా వక్రీకరించి మసిపూసి మారేడు కాయను చేశారు.

కేంద్రంలో అటల్ బిహారి వాజపేయి నేతృత్వంలో తొలిసారి జాతీయవాద ప్రభుత్వం ఏర్పడినప్పుడు విద్యారంగంలో సంస్కరణలు తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే విద్యను కాషాయీకరిస్తున్నారంటూ కమ్యూనిస్టులు, కాంగ్రెస్ గగ్గోలు పెట్టారు. తర్వాత కాలంలో బీజేపీ అధికారంలో లేకపోవడంతో ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉంది. దీంతో ధైర్యంగా ప్రక్షాళన మొదలు పెట్టింది. నిజమైన చరిత్రను దేశ ప్రజల ముందుకు తీసుకువచ్చే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించారు.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**

## కథ

"ఏమండోయ్.... వారం రోజుల్లో శ్రీరామనవమి వస్తోంది... మనం భద్రాచలం వెళ్లాలంటే రేపే మంచిది... ఆ తరువాత వెళితే భక్తుల రద్దీ పెరిగి దర్శనం కష్టం అవుతుంది" నా శ్రీమతి సుశీల ఉదయాన్నే నాకు కాఫీ అందిస్తూ చెప్పింది.

నేను చదువుతున్న పేపర్ని పక్కన పెట్టి కాఫీ అందుకొని "సరే రేపే బయలుదేరుదాం... డ్రైవర్ అప్పన్నకి స్కార్పియో రెడీ చెయ్యమని చెబుతాను" అన్నాను.

సుశీల భద్రాచలం వెళదామనీ చాలా రోజుల నుంచి నన్ను పోరుపెడుతున్నా నేనే ఉద్యోగంతో తీరిక లేక వాయిదా వేస్తూ వచ్చాను.

నేను రాష్ట్ర ప్రభుత్వంలోని నీటిపారుదల విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పని చేస్తున్నాను. మా పిల్లలిద్దరికీ వివాహాలై విదేశాల్లో ఉంటున్నారు.

ప్రస్తుతం ఇంట్లో నేనూ, సుశీల ఉంటున్నాము. నా తల్లితండ్రులు మా పల్లెలో ఉంటారు. నేనే సంవత్సరానికి రెండుసార్లు వెళ్లి వాళ్లని చూసి వస్తుంటాను. వాళ్లిద్దరూ డెబ్భై ఏళ్లు పైబడినవారే. వారిని మా ఇంటికి తీసుకురావాలని చాలా ప్రయత్నాలు చేశాను కానీ 'వాళ్లకు నేను సేవ చెయ్యలేను... అంతగా ఇబ్బందైతే వృద్ధాశ్రమంలో చేర్పించండి" అని సుశీల ఒక ఉచిత సలహా పారేసింది.

ఆమెని ఎదిరించి వాళ్లనిక్కడికి తెచ్చే పరిస్థితి లేదు. సుశీలని ఏదైనా అంటే మా పిల్లలిద్దరూ ఫోన్లో "అమ్మని ఎందుకంటావు?" అంటూ నాకు క్లాసు తీసుకుంటారు. అప్పటికే ఒకసారి "మీ అమ్మంటే మీకంత ప్రేమ ఉంటే మా అమ్మానాన్నా మీద నాకుండదా? ఇదేం న్యాయం" అనీ ఇద్దరితో చెప్పినా, బధిర శంఖారావమే... వాళ్లకి తాత, మామ్మల అనుబంధాలు తెలియవు. 5వ తరగతి నుంచీ వాళ్లని దూరంగా పబ్లిక్ స్కూళ్లలో చదివించి తప్పు చేశాను. దాని ఫలితం ఇప్పుడనుభవిస్తున్నాను...

అందుకే వాళ్లకి ఒక వంటావిడను, పనిమనిషి కుదిర్చి ఏ సమస్యా లేకుండా చేశాను. వాళ్ల బాధ్యతని మా రైతు సీతన్నకప్పచెప్పాను. నా చిన్నప్పుడు మా తాత మంచం పట్టేసినప్పుడు మా అమ్మ కోడలిగా రెండు సంవత్సరాల పాటు ఎంతో సేవ చెయ్యడం నాకింకా గుర్తు... కానీ ఇప్పటి స్త్రీలు విద్య, నాగరికత, సమానత్వం పేరిట వృద్ధులకు సేవ చెయ్యటం లేదు.

అనుకున్నట్లుగానే వారం రోజుల తరువాత భద్రాచలం స్కార్పియోలో బయలుదేరాము. ఈ ప్రయాణం గురించి నా స్నేహితుడు రమణతో ప్రస్తావించి నపుడు భద్రాచలం ఎలా వెళ్తే దగ్గరో వివరంగా చెప్పాడు.

విశాఖపట్నం నుంచి బయలుదేరి జగ్గంపేట దగ్గర కుడి వైపు టర్న్ తీసుకొని రాజమండ్రి భద్రాచలం రోడ్డుకి అరగంటలో చేరుకున్నాము.

పచ్చటి చేల మధ్య జీపు ప్రయాణం ఆహ్లాదకరంగా ఉంది. ఎప్పుడూ ఇంతటి పచ్చదనాన్ని నేను చూడలేదు. కాలుష్యం లేని వాతావరణం.

గంట తరువాత రంపచోడవరం చేరుకున్నాం. అది ఓ మోస్తరు చిన్న పట్నం. ఆ ఊరు దాటితే ఇంక భద్రాచలం వెళ్లే దాకా భోజనం దొరకటం కష్టం అనీ డ్రైవర్ చెప్పటంతో అక్కడ ఉన్న ఓ హోటల్లో భోజనం చేసాము. సుశీలకు ఆ భోజనం పెద్దగా నచ్చలేదు...

అరగంట తరువాత స్కార్పియో మళ్లీ బయలు దేరింది. గంట తరువాత మారేడుమల్లి చేరుకొంది. అది ఓ చిన్న ఊరు. అక్కడ నుంచి దట్టమైన అడవి ప్రారంభమైంది. ఎన్నోసార్లు మారేడు మల్లి అడవి గురించి విన్నా దాన్ని ఈ రోజు స్వయంగా చూస్తున్నాను.

ఆ ఊరు దాటగానే ఘాట్ రోడ్డు ప్రారంభమైంది. ఆకాశాన్నంటే కొండలు, పచ్చటి అడవి మధ్యగా స్కార్పియో దూసుకుపోతోంది.

మధ్యమధ్యలో కొండల మీద నుంచి దూకే జలపాతాలు, అడవిలోంచి మృదుమధుర సంగీతంలా వినిపిస్తున్న పక్షుల కిలకిల రావాలు, కొండ వాలుల్లోంచి కిందకు దిగుతున్న గిరిజనులు... ఆ దృశ్యాలు మనోహరంగా గోచరిస్తున్నాయి.

రెండు గంటల తరువాత చింతూరు చేరుకున్నాము. ఘాట్ రోడ్డు బాగా దెబ్బతిని ఉండటం వల్ల ప్రయాణం ఆలస్యం అయింది.

ఎలాగైతేనేం ఒంటిగంట ప్రాంతానికి భద్రాచలం చేరుకున్నాము.

చూడటానికి ఊరు జనసమ్మర్థంగా ఉంది. మా డ్రైవర్ని ముందుగా గోదావరి వంతెన మీదికి తీసుకెళ్లమని చెప్పాను.

వాడు మెయిన్ రోడ్డుకి అరకిలోమీటరు దూరంలో ఉన్న వంతెన మీదికి తీసికెళ్లాడు.

వంతెన కింద అమాయకంగా పారుతున్న నాకెంతో ఇష్టమైన గోదావరి... దాన్ని చూడగానే నా మనసు పులకించింది. పక్కనే కొత్త వంతెన కడుతున్నారు.

ఆ తరువాత గుడి ఉన్న ప్రదేశానికి దగ్గర్లోనే ముందుగా బుక్ చేసిన హోటల్కి వెళ్లాం. కింద గదిని మాకిచ్చారు.

శ్రీరామనవమి ఇంకా వారం రోజులుండటంతో దర్శనం కష్టం అవుతుందనుకున్నాను కానీ హోటల్ వాళ్లు దర్శనం పది నిమిషాల్లో అయిపోతుందని చెప్పటంతో నా మనసు స్థిమితపడింది.

ఏడు గంటల జీపు ప్రయాణంవల్ల బాగా బడలికగా ఉండటంతో ఇద్దరం వేడినీళ్లతో స్నానం చేసాము.

గది శుభ్రంగా ఉంది. విశాలమైన మంచం, తెల్లటి దుప్పట్లు, ఎదురుగా పెద్ద టీవీ...

నేను టీవీ చూస్తూ కూర్చున్నాను.

ఒక అరగంట తరువాత మా డ్రైవర్ మా ఇద్దరికీ భోజనాలు తెచ్చాడు. భోజనం వేడిగా ఉండటం, కడుపు ఆకలితో ఉండటంతో ఆవురావురుమంటూ ఇద్దరం సంతృప్తిగా భోజనం చేసాము.

4 గంటల దాకా పడుకొని ఆ తరువాత మేమిద్దరం కాలినడకన సీతారామ చంద్రస్వాముల గుడికి బయలుదేరాము.

వీధి సన్నగా ఉంది... దూరంగా ఎత్తులో గుడి గోపురం ఠీవిగా కనిపిస్తోంది... ఎన్నోసార్లు దాన్ని టీవీలో చూసినా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తుండడం వల్ల వింత అనుభూతి కలుగుతోంది. ఎత్తున మేము గుడికి చేరుకొనే సరికి



# ప్రయాణం

గన్నవరపు నరసింహమూర్తి



పెద్దగా భక్తులు లేరు. వెంటనే టికెట్స్ తీసుకొని సీతారాముల్ని దర్శనం చేసుకు న్నాము.

శ్రీరాముడి వామభాగాన సీతమ్మ తల్లి, పక్కన లక్ష్మణుడు ఉన్న ఆ గర్భగుడిని చూడగా నాలో భక్తి భావన పొంగి పొరలింది. ఇక సుశీలైతే తాదాత్మ్యంతో కళ్లు మూసుకుంది.

ఎన్నో వందల ఏళ్ల క్రితం పోకల దమ్మక్కకు దొరికిన ఈ విగ్రహాలకు రామభక్తుడైన రామదాసు ఇక్కడ గుడి కట్టి తన భక్తిని చాటుకున్నాడు. ఆ తరువాత అతను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా శ్రీరాముడు ఆ భక్తుణ్ణి రక్షించి తాను భక్తవల్లభుడని నిరూపించుకున్న సంగతి నాకు గుర్తుకొచ్చింది. సీతమ్మ మెడలోని చింతాకు పతకం చూడగానే నా కళ్లు చెమర్చాయి.

ఆ సమయంలో దూరంగా మైకులో "రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా, బోయనైనా కాకపోతిని పుణ్యచరితము రాయగా" అన్న పాట మధురంగా వీనులకు విందు చేస్తోంది.

అరగంట తరువాత దర్శనం పూర్తి చేసుకొని బయటకు వచ్చాము.

ఎదురుగుండా ఎత్తైనా కరకట్ట పక్కనే నిండు ముత్తైదువులా పావన గోదావరి, అప్పుడప్పుడు గోదావరి వరద రూపంలో రాముడి పాదాలను ముద్దాడుతుంటుంది.

ఆ రాత్రి అక్కడే బస చేసి మర్నాడు తెల్లవారు జామున ఆ దివ్యమూర్తిని మళ్లీ దర్శనం చేసుకొని అక్కడికి 20 కిలోమీటర్ల దూరంలోని పర్ణశాలకి వెళ్లాము...

గోదావరి ఒడ్డున ఉన్న పర్ణశాలని చూడగానే నేను చదివిన రామాయణం గుర్తుకు వచ్చింది. అందులోని దండకారణ్యం, రామునికి ఎంగిలి పళ్లిచ్చిన భక్తురాలు శబరి, లక్ష్మణ రేఖలు, హా లక్ష్మణా... అన్న మారీచుడు, మారువేషంలో వచ్చిన రావణుడు గుర్తుకొచ్చారు.

ఒక గంట తరువాత మళ్లీ భద్రాచలం వెళ్లి భోజనం చేసి హోటల్కి వచ్చి దాన్ని ఖాళీ చేసి విశాఖపట్నం బయలుదేరాము.

స్కార్పియో భద్రాచలం దాటగానే ఒక్కసారి భద్రాచలం వైపు చూసాను. ఎందుకో నాకు ఆ పవిత్రభూమిని వదలి వెళ్లాలనిపించలేదు...

కొద్ది సేపటి తరువాత చింతూరు వచ్చింది. ఆ ఊరి ముందరే శబరి నదిని చూడగానే మళ్లీ శబరి గుర్తుకొచ్చింది.

స్కార్పియో అరగంట తరువాత ఓ పల్లె చేరింది. డ్రైవర్ దాన్ని రోడ్డు పక్కన ఆపి బాయినెట్టుని ఎత్తి ఇంజన్ని చూసాడు.

"సార్... ఇంజను బాగా వేడెక్కి నీళ్లు పూర్తిగా ఆవిరైపోయాయి. నీళ్లు తెస్తాను" అంటూ ఓ బకెట్ తీసుకొని శబరి నదివైపు బయలుదేరాడు.

నేనూ, సుశీల జీపు దిగి దగ్గరలోని ఊళ్లోకి బయలుదేరాము. ఊరు ముందర 'శబరిపల్లి' అన్న బోర్డు కనిపించింది.

చూడటానికి అది గిరిజన పల్లెలా లేదు. అన్నీ శ్లాబు ఇళ్లు. రోడ్డు పక్కన పెద్ద పెద్ద దుకాణాలు...

ఎదురుగా గ్రామ సచివాలయం...

ఊళ్లోకి ప్రవేశించగానే నా దృష్టి ఒక దుకాణాన్ని ఆకర్షించింది. ఆ దుకాణం ఒక పెద్ద ఇంట్లోని వరండాలో ఉంది... కొన్ని సామాన్లు రోడ్డు మీద కూడా బల్లల మీద పెట్టి ఉన్నాయి. రోడ్డు మీద ఐదారు కార్లు ఆగి ఉన్నాయి.

నేనూ సుశీలా దుకాణం దగ్గరికి వెళ్లాము. అక్కడ ఒక నలభై ఏళ్ల స్త్రీ కూర్చొని ఉంది. అప్పటికే దుకాణంలో పదిమంది దాకా సామాన్లను కొంటున్నారు.

ఆమెను చూస్తే చదువుకున్న నాగరిక స్త్రీమూర్తిలా కనిపించింది. కస్టమర్లకి ఓపిగ్గా సమాధానం చెబుతూ వస్తువులను విక్రయిస్తోంది. ఆ పక్కనే ఆమె ఇల్లు. లోపల ఇద్దరు వృద్ధులు కనిపిస్తున్నారు.

ఇంతకీ ఆ సామానులు ఏంటంటే కంది పప్పు, పెసరపప్పు, మినపప్పు, చింతపండు, గసగసాలు, బొబ్బర్లు, అలసందలు, మిల్లెట్స్, కొర్రలు, సాములు, ఊదలు, కరక్కాయలు, కుంకుడు కాయలు, సీకాకాయలు, చీపుర్లు, ఉసిరి కాయలు...ఇలా గిరిజనులు పండించిన అన్ని అక్కడ ఉన్నాయి.

నేను దగ్గరికి వెళ్లి ఆమెతో "ఏవమ్మా! ఇవన్నీ అన్ని చోట్లా దొరికేవే కదా? ఏమిటి వీటి ప్రత్యేకత" అడిగాను...

"ఇవి అవీ ఒకటి కాదు సార్! ఇవి మేము పండిస్తున్న ఆర్గానిక్ పంటలు, దినుసులు. ఏ

ఎరువులు వెయ్యకుండా వీటిని పండిస్తాము. అందుకే ఇవి ఆరోగ్యానికి మంచివి. రోజూ వీటిని చాలా మంది మీలాంటి ప్రయాణీకులు కొంటూ ఉంటారు" ... చెప్పింది.

ఆమె మాటలు వినగానే నాకు చాలా ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది.

వెంటనే నేనూ, సుశీలా వాటిని చూడటం మొదలు పెట్టాము.

"ఏవమ్మా! మీది ఈ ఊరేనా? వీటిని మీరే పండిస్తారా? లేక ఎక్కడ నుంచైనా తెస్తారా?" అని అడిగాను.

"మాది ఈ ఊరే... నేనిక్కడే పుట్టాను. ఇక్కడే చదువుకున్నాను. ఒకప్పుడు రాష్ట్రం విడిపోక ముందు ఈ ప్రాంతం తెలంగాణాలో ఉండేది. విడిపోయిన తరువాత ఇప్పుడు ఏడు ముంపు మండలాలను ఆంధ్రాలో కలిపేసారు. ఈ పప్పులను, మిగతా దినుసుల్ని మా పొలాల్లోనే పండిస్తాం. మేమే కాదు ఈ చుట్టుపక్కల గిరిజన గ్రామాలన్నింటిలోనూ పండిస్తారు... ఎవ్వరూ ఎరువులు వెయ్యరు" అని చెప్పింది.

ఆమె మాటలు స్పష్టంగా సూటిగా ఉన్నాయి. ఉచ్చారణ కూడా మేము మాట్లాడినట్లే ఉంది...

ఆమె మాటలు విన్న తరువాత నాకు గురి కుదిరింది.

మేము కందిపప్పు, పెసర, చింతపండు, ఉలవలు, కుంకుడుకాయలు, కరక్కాయలు... ఇలా చాలా వస్తువుల్ని కొన్నాము. చాలా రోజుల్నించి సేంద్రియ దినుసుల్ని కొందామనుకొంటున్నాం కానీ మా పట్నాల్లో దొరకటం లేదు. ఒకవేళ దొరికినా అవి కల్తీవి...

కానీ ఇక్కడ ఉన్న వస్తువులన్నీ స్వచ్ఛమైనవి, కల్తీలేనివి.

ఆ సమయంలో లోపల్నించి దగ్గు వినిపించడంతో ఆ స్త్రీ లోపలికి పరుగున వెళ్లింది..

ఇంతలో ఆ దుకాణం ముందు మరో రెండు కార్లు వచ్చి ఆగాయి... అంటే చాలా మందికి ఈ దుకాణం చిరపరిచయంలా ఉంది.

కొద్ది సేపటికి ఆమె మళ్లీ వచ్చింది. 'ఎంత డబ్బు ఎంత ఇవ్వాల'ని ఆమెను అడిగాను.

ఆమె ఒక కాగితం మీద లెక్కవేసి "పదహారు వందలనీ చెప్పింది.

నేను ఆమెకి డబ్బులిస్తూ

"ఏమ్మా! నువ్వు చదువుకున్నావా?" అని అడిగాను.

"బియ్యే భద్రాచలంలో చదివాను సార్" చెప్పింది.

"నువ్వొక్కర్తివేనా! నీకెవరైనా సహాయకులున్నారా?"

ఆమె నా మాటలు వినీ కొద్దిసేపు మౌనం దాల్చింది.

"సార్! పదిహేనేళ్ల క్రితం నాకు పెళ్లయింది. నా భర్త నేను ఈ దుకాణాన్ని పెట్టాము. మా కిద్దరు పిల్లలు... మా అత్తా, మామలిద్దరూ మాతోనే ఉండేవారు. ఈ ప్రాంతంలో నక్సలైట్ల ఉనికి ఎక్కువ. ఒకసారి నక్సలైట్లు ఓ పోలీసు జీపుని పేల్చేసారు. అప్పుడు పోలీసులు ఓ రాత్రి మా ఇంటికొచ్చి నక్సలైట్లకు నా భర్త ఆశ్రయం ఇస్తున్నాడని చెప్పి తీసికెళ్ళిపోయారు. అంతే... వారం తరువాత అతని శవం తిరిగి వచ్చింది'' చెబుతూ ఆగింది...




నేను ఆమెవైపు చూసాను.

ఆమె కళ్లలో నీరు...

ఆమె సన్నగా ఏడుస్తోంది.

''అలా నా భర్త నన్ను ఒంటరిదాన్ని చేసి వెళ్లిపోయాడు. నేను కొన్నాళ్ల పాటు మనిషిని కాలేకపోయాను. కానీ పిల్లల్ని మా అత్తమామల్ని చూసి మనసు కుదుట పరచుకున్నాను.

''అప్పట్నుంచీ ఈ దుకాణాన్ని నేనొక్కర్తినే నడుపుతున్నాను. ఇప్పుడు మా పరిస్థితి బాగుంది. పిల్లలిద్దరూ చింతూరు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నారు" అపి తన కథ చెప్పింది.

"మీ అత్తామామల్ని ఏ వృద్ధాశ్రమంలోనో చేర్పించక నీతో ఎందుకు ఉంచుకున్నావు?" అడిగాను. పెళ్లయిన స్త్రీ "భర్త బాధ్యతలు, కష్టాలు, సుఖాలు అన్నీ పంచుకోవాలి. నా భర్త చనిపోయాడనీ వాళ్లని వదిలేస్తే నా కన్నా ద్రోహు లెవరూ ఉండరు. నా భర్తకు తల్లిదండ్రులంటే చాలా ప్రేమ. ఆయన ఉన్నా లేకపోయినా అతని బాధ్యతలు నేను నెరవేర్చక తప్పదు. నేను వాళ్లని ఈ ముసలి వయసులో వదిలేస్తే నా భర్త ఆత్మ బాధపడుతుంది. రేపొద్దున్న నా పిల్లలు కూడా నన్ను ఆ పనే చేస్తారు. అయినా ఇంట్లో పెద్దవాళ్లు ఉండాలి. అప్పుడే ఆ ఇంటికి శోభ, గౌరవం. మీరైతే మీ తల్లిదండ్రుల్ని అలాగే చేస్తారా?" అనీ నన్ను అమాయకంగా అడిగింది...

ఆమె కథ వినీ నేను చాలాసేపటి వరకు మనిషిని కాలేకపోయాను. ఒక గిరిజన అయినా ఎంతటి ఉదాత్త! కుటుంబం పట్ల, వృద్ధుల పట్ల ఎంతటి నిబద్ధత?

ఆమెని చూస్తుంటే నాకు సిగ్గు వేస్తోంది.

ఆమెకు ఏం సమాధానం చెప్పాలో నాకర్థం కాలేదు.

"నా తల్లితండ్రులను నా భార్య సుశీల కోరిక మీద వృద్ధాశ్రమంలో చేర్పించానని చెప్పడానికి సిగ్గుపడ్డాను."

ఆమె మాటలు విని సుశీల ముఖంలో రంగులు మారడం గమనించాను.

ఇంక అక్కడ ఒక్క క్షణం కూడా ఉండబుద్ధి కాలేదు.

నా అదృష్టం కొద్దీ స్కార్పియో వచ్చేసింది. డ్రైవర్తో చెప్పి కొన్న సామాన్లను జీపులో పెట్టించాను. తరువాత జీపు మెల్లగా కదిలింది. రానురాను ఆమె మాకు దూరం కాసాగింది.

కానీ చాలాసేపటి వరకు ఆమె మాటలు నా చెవుల్లో ప్రతిధ్వనిస్తూ నా అంతః చక్షువుల్ని తెరిపించాయి.

ఆ తండ్రిమాట జవదాటని శ్రీరాముణ్ణి చూడటానికి వచ్చిన నేను ఆ దాశరథి బాటలో నడవలేక పోయినందుకు చింతించాను. బహుశా ఆ రాముడే ఆమె రూపంలో నాకు కర్తవ్యాన్ని బోధించాడేమోనన్న ఊహ నా మనసులో మెదిలింది.

"గౌతముడి శాపంతో శిలగా మారిపోయిన అహల్యకు రామపాదం సోకే వరం" కలిగినట్లు నాకు ఈ ప్రయాణంలో చేసిన తప్పుని దిద్దుకునే అవకాశం ఓ వరం లా కలిగిందేమో అనిపించింది.

ఈ ఆలోచన రాగానే నా మనసులో ప్రశాంతత ఆవహించింది.

మా స్కార్పియో వేగం అందుకుంది... ★



# 'ఖో-ఖో'కు ఊతం!

భారత గ్రామీణ క్రీడలు ఒక్కొక్కటిగా లీగ్ బాట పడుతున్నాయి. ప్రపంచీకరణతో భారత ముఖచిత్రమే కాదు, భారత క్రీడారంగ రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. దేశంలోని గ్రామీణ ప్రాంతాలకే పరిమితమవుతూ వచ్చిన కబడ్డీ, ఖో-ఖో వంటి పక్కా గ్రామీణ క్రీడలు ప్రత్యక్ష ప్రసారాల పుణ్యమా అని ప్రొఫెషనల్ లీగ్‌లతో విశ్వవ్యాప్తమవుతున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా కబడ్డీ లీగ్ దేశ, విదేశాలలోని కోట్లాది మంది పట్టణ ప్రాంత క్రీడాభిమానులను ఓలలాడిస్తూ అత్యధిక జనాదరణ పొందుతున్న క్రీడల జాబితాలో చేరిపోయింది. అదే బాటలో మరో గ్రామీణ క్రీడ ఖో-ఖో సైతం అల్టిమేట్ ఖో-ఖో లీగ్ పేరుతో కలకలమే రేపింది.

ఖో-ఖో.. గ్రామీణ ప్రాంతాలలో పుట్టిపెరిగిన వారికి సుపరిచితమైన ఆట. క్రీడాపరికరాలు, భారీ ఖర్చు లేకుండా అందరూ ఆడుకోదగిన అతి నిరాడం బరమైన క్రీడ. పరుగుకు మెరుపువేగం, సమయస్ఫూర్తి జోడించి కోడెగిత్తల్లా దూసుకుపోయే సత్తా ఉంటే చాలు ఖో-ఖోలో రాణించడం ఏమంత కష్టం కాదు. గ్రామీణ బాలలను అత్యంత దృఢంగా తయారు చేయడంలో ఈ ఆట తర్వాతే ఏదైనా. ఖో-ఖో ప్రస్తావన మహాభారతంలోనే ఉంది. సంస్కృత భాషలో విరచితమైన మహాభారతంలో ఖో-ఖో వర్ణన విస్తృతంగా ఉన్నట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

32 అడుగుల పొడవు, 17 అడుగుల వెడల్పు కలిగిన ఎర్రమట్టి మైదానంలో ఆ చివర.. ఈ చివర రెండు కొయ్యస్తంభాలను పాతి ఖో-ఖో క్రీడను నిర్వహిస్తారు. ఒక్కో జట్టు తరపున 12 మంది సభ్యులు ఉంటారు. తొమ్మిదిమంది మాత్రమే బరిలోకి దిగుతారు. రెండు ఇన్నింగ్స్‌గా ఈ పోరు మెరుపువేగంతో సాగిపోతూ ఉంటుంది. రిలే తరహాలో చేజింగ్ జట్టు ముగ్గురు రన్నర్లను వెంటాడుతూ తాకి అవుట్ చేయటమే ఖో-ఖో.

**విజయవాడలోనే తొలి జాతీయ ఖో-ఖో టోర్నీ...**

ఖో-ఖోను లోకమాన్య బాలగంగాధర తిలక్ బాగా ప్రోత్సహించారు. 1914లో తొలిసారిగా ఖో-ఖో పోటీలు నిర్వహించారు. 1955లో జాతీయ ఖో-ఖో సమాఖ్యను ఏర్పాటు చేస్తే.. విజయవాడ వేదికగా 1959లో మొట్టమొదటి జాతీయ ఖో-ఖో టోర్నీని నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఖో-ఖో పోటీలు నిర్వహిస్తూ ఈ క్రీడకు ప్రచారం కల్పించారు. 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో ప్రదర్శన క్రీడగా, 1987 కోల్‌కతా శాఫ్ గేమ్స్‌లో ఖో-ఖోను ప్రపంచానికి పరిచయం చేశారు. ఆసియాఖండ స్థాయిలో ఖో-ఖో సమాఖ్యను ఏర్పాటు చేసిన తరువాత పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాలలో ప్రవేశపెట్టారు. తమిళనాడులో ఆధునిక ఖో-ఖో క్రీడ రూపుదిద్దుకొన్నట్లుగా భావిస్తున్నారు. అంతేకాదు, ఈ క్రీడకు నియమనిబంధనలను లోకమాన్య బాలగంగాధర్ తిలక్, భాయి నరోర్కర్ పుణే నగరంలో రూపొందించి అమలు చేశారు. 1923-24 సీజన్ నుంచి జాతీయ ఇంటర్ స్కూల్ ఖో-ఖో సంస్థను ఏర్పాటు చేసి పోటీలు నిర్వహిస్తూ వచ్చారు. 1949వ సంవత్సరంలో స్వీడన్, డెన్మార్క్ దేశాలలో సైతం ఖో-ఖో క్రీడను ప్రదర్శించారు. 1960-61లో మహారాష్ట్రలోని షోలాపూర్ వేదికగా మహిళలకు తొలిసారిగా పోటీలు నిర్వహించారు. పురుషుల విభాగంలో జాతీయ అత్యుత్తమ క్రీడాకారుడికి ఏకలవ్య, మహిళల విభాగంలో రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి అవార్డులు ఇచ్చి సత్కరిస్తూ వస్తున్నారు. జూనియర్, సబ్-జూనియర్ విభాగాలలో సైతం జాతీయ పోటీలు నిర్వహిస్తున్నారు. అర్జున పురస్కారాలు సైతం అందుకొన్న ఖో-ఖో క్రీడాకారులు ఉన్నారు. ఆసియా, ప్రపంచ ఖో-ఖో సమాఖ్యలను ఏర్పాటు చేసి ఈ క్రీడ అభివృద్ధికి పాటుపడుతున్నారు.

**ప్రొఫెషనల్ లీగ్...**

గడచిన ఏడాది అక్టోబర్ 14 నుంచి సెప్టెంబర్ 4 వరకూ తొలిసారిగా పుణే వేదికగా నిర్వహించిన ప్రారంభ.. అల్టిమేట్ ఖో-ఖో లీగ్ టోర్నీలో ఆరు జట్లు (చెన్నై క్విక్‌గన్స్, గుజరాత్ జెయింట్స్, ముంబై ఖిలాడీస్, ఒడిషా జగర్‌నాట్స్, రాజస్తాన్ వారియర్స్, తెలుగు యోధాస్) టైటిల్ పోరులో పాల్గొన్నాయి. టైటిల్ సమరంలో ఒడిశా జగర్ నాట్స్ చేతిలో తుది వరకూ పోరాడిన తెలుగు యోధాస్ జట్టు 45-46 పాయింట్ల తేడాతో ఓటమి చవిచూసి రన్నరప్ స్థానంతో సరిపెట్టుకొంది.

విజేత ఒడిశా జట్టుకు కోటి రూపాయలు, రన్నరప్ తెలుగు యోధాస్‌కు రూ. 50 లక్షలు ప్రైజ్ మనీగా ఇచ్చారు. ఈ లీగ్‌ను సోనీ టెన్-1, సోనీ టెన్-3, సోనీ టెన్-4 చానెల్స్‌లో, సోనీ లివ్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయటం ద్వారా అత్యధిక టీఆర్పీ రేటింగ్స్ సాధించాయి. ఈ లీగ్‌ను ప్రత్యక్ష ప్రసారాలు, డిజిటల్ వేదికల ద్వారా కోటి 64 మంది వీక్షించినట్లు, పట్టణ ప్రాంతాలకు చెందిన 50 శాతం మంది వీక్షించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక సోషల్ మీడియా వేదికల ద్వారా కోటీ 48 లక్షల మందికి ఖో-ఖో క్రీడ చేరువ కావడం ఓ రికార్డుగా మిగిలిపోతుంది. మొత్తం 5 వేల 825 గంటల పాటు ఖో-ఖో లీగ్‌ను ప్రసారం చేయటం ద్వారా చరిత్ర సృష్టించారు. వివిధ మాధ్యమాల ద్వారా 2 కోట్ల 48 లక్షల మంది అల్టిమేట్ ఖో-ఖో లీగ్‌ను వీక్షించడంతో దేశంలో మూడో అత్యంత జనాదరణ పొందిన క్రీడగా ఐపీఎల్, కబడ్డీ లీగ్‌ల తర్వాతి స్థానంలో ఖో-ఖో లీగ్ నిలిచింది. ఖో-ఖో లీగ్ ద్వారా ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారుల స్థితిగతులు మెరుగుపడాలని కోరుకుందాం. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్






# ఉస్మానియాలో జాతీయ

నిజాం కాలంలో తెలంగాణలోని హైస్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులు నెత్తిన టోపీ పెట్టుకోవడం తప్పనిసరి. తలపై ఏమీ లేకుండా బడికి రావడానికి వీలు లేదు. కనీసం తువ్వాలయినా చుట్టుకోవాలి. 1936లో కాలేజ్ విద్యార్థులకు యూనిఫాం తప్పనిసరి చేశారు. అవి మూడు రకాలు 1. పైజమా, షేర్వాణీ, టోపీ ధరించాలి. షేర్వాణీ ఊదా రంగులో లేదా నల్లగా ఉండాలి. పైజమా మామూలే. 2. సూటు వేసుకోవచ్చు. కానీ పైన చెప్పిన రంగుల్లోనే ఉండాలి. 3. ఓవర్ కోటు, ప్యాంటు వేసుకోవచ్చు. దీంతో విద్యార్థులు సమ్మె చేయాలనుకున్నారు. కాని పరీక్షల సమయం. వీలుకాలేదు.

అయినా, అధికారుల ఆదేశాలు పాటించకుండా విద్యార్థులు చొక్కా, పంచె వంటివే వేసుకొనే వారు. వీరిలో చాలా మందికి పరాయి దుస్తులంటే ఏవగింపు. స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహాలు జరుగుతున్న సమయమది. ఉస్మానియా యూనివర్సిటీలో ఏ, బీ, సీ అనే మూడు హాస్టళ్లుండేవి. ఈ హాస్టళ్లల్లో ఉండే 'హిందూ' విద్యార్థుల కోసం ప్రార్థనా గది ఒకటి ఉండేది. దానిలో రాముడు, కృష్ణుడి చిత్రపటాలుండేవి. రాత్రి 8 నుండి 9 మధ్య ప్రార్థనా సమయం. అక్కడ తమకు నచ్చిన



కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

భక్తిపాటలు పాడుకునేవారు. కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించేవారు. కొన్ని రోజుల తరువాత వందేమాతరం గేయాన్ని పాడటం ప్రారంభించారు (ఇది మాజీ ప్రధాని పీవీ నరసింహరావు ఉన్న బీ హాస్టల్‌లో ప్రారంభమైనట్లు కొందరు చెబుతున్నారు). అధికారులకు ఈ విషయం తెలిసింది. విద్యార్థులను పిలిచి 'వందేమాతరం పాడటం మానాల'ని చెప్పారు. అంతేకాదు, గేయాన్ని నిషేధిస్తూ నోటీసులు కూడా జారీ చేశారు. విద్యార్థుల్లో మరింత పట్టుదల పెరిగింది. వందేమాతరం పాడే విద్యార్థుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. గొంతెత్తి ఇంకా బిగ్గరగా పాడటం మొదలెట్టారు. దీంతో ఆగ్రహించిన అధికారులు ఉల్లంఘనలకు పాల్పడుతున్న విద్యార్థులు హాస్టల్ ఖాళీ చేయాలని నోటీసు బోర్డు పెట్టారు. పోలీసులు లారీల్లో వచ్చి విద్యార్థులను జైల మందిరానికి తరలించారు. కొందరు విద్యార్థులను యూనివర్సిటీ హాస్టల్ నుండి బహిష్కరించారు. మరికొందరిని యూనివర్సిటీ నుండి శాశ్వతంగా పంపించేశారు. వీరు సుమారు నూరుమంది ఉంటారు. విద్యార్థులు తమ కార్యాచరణలో భాగంగా సమ్మెకు పిలుపు నిచ్చారు. యూనివర్సిటీ కాలేజీ, సిటీ కాలేజీలోని హిందూ విద్యార్థులందరూ సమ్మెలో పాల్గొన్నారు.


బహిష్కరణకు గురైన ఉస్మానియా విద్యార్థుల ప్రతినిధి వర్గం దేశంలోని ఇతర యూనివర్సిటీలలో ప్రవేశం కోసం ప్రయత్నించగా నాగపూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కేదార్ సైన్స్ వారికి అవకాశం ఇచ్చారు. జబల్‌పూర్‌లో ఆర్ట్స్ విద్యార్థులకు అవకాశం దొరికింది. నాగపూర్‌లో ఉండగా విద్యార్థులంతా గాంధీజీ దర్శనార్థం సేవాగ్రామ్‌కి వెళ్లారు. ఆయన ఐదు నిమిషాలు వీరితో మాట్లాడారు. 'వందేమాతరం సమస్య మీద సమ్మె చేసి వచ్చాం. ఇది ఎలా పరిష్కారం అవుతుంది? ఎప్పుడు పరిష్కారం అవుతుంది? అని అడిగారు. 'బహుత్ కఠిన్ సమస్యా హై' అన్నారాయన.

'వందేమాతర ఉద్యమ నాయకులైన విద్యార్థులకూ, ప్రభుత్వానికీ మధ్య ఒడంబడికను కుదుర్చడానికి ఆ రోజులలో రాజా బహద్దూర్ వెంకట రామరెడ్డి విశేషంగా కృషి చేశారు. ఈ రాయబారం నిర్వహించేందుకు అప్పటి హైదరాబాద్ ప్రభుత్వం ఆయనను ప్రత్యేకంగా అర్థించింది కూడా' అని సురవరం ప్రతాపరెడ్డి రాశారు. మందుముల నరసింగరావు '50 సంవత్సరాల హైదరాబాద్' పుస్తకంలో కొన్నిరోజుల తరువాత విశ్వవిద్యాలయం నిషేధాజ్ఞలను రద్దు చేసి 'వందేమాతరం' పాడుకోవడానికి అంగీకరించింది' అని రాశారు. స్వామి రామానందతీర్థ 'తర్వాత దశలో అధికార పూర్వపు ఆర్డరును రద్దుచేసి వందేమాతరం పాడుకోనిచ్చార'ని రాశారు – 'Memories of Hyderabad freedom struggle' (పే. 99).

**రంగాచారి కుచ్చుటోపీల వ్యతిరేక ఉద్యమం!**

ఆర్యసమాజ్ నాయకుడైన పండిత కేశవదేవ్ వందేమాతరం ఉద్యమంపై ఉపన్యాసాలు చేసేవారు. తద్వారా ఆయన స్కూలు విద్యార్థుల్లోనూ దేశభక్తిని ప్రబోధించారు. ఆయన ఉపన్యాసాలకు దాశరథి కృష్ణమాచారి, దాశరథి రంగాచారి హాజరయ్యేవారు. ఆ ఉపన్యాసాలకు ప్రభావితమై ప్రత్యక్ష ఉద్యమంలో చేరి





రంగాచారి

# భావాలకు ఊపిరి

కృష్ణమాచారి అరెస్టు కూడా అయ్యారు.

అప్పటికి రంగాచారి వయస్సు 12 ఏళ్లు. తాను చదువుతున్న పాఠశాలలో తాబిశ్ ఖాలిక్ (ఉర్దూలో నిజాంను పొగిడే ప్రార్థన) చేసే సమయంలో రంగాచారి వందేమాతరం గొణిగేవారు. కొన్నాళ్లకు ముద్రిసులు (టీచర్లు) ఈ విషయం కనిపెట్టారు. అది సదర్ ముద్రిస్ (హెడ్ మాస్టర్)కు తెలిసింది. మరుసటి రోజు సదర్ ముద్రిస్ తన ఇజ్లాస్ (ఆఫీసు)కు రంగాచారిని పిలిపించి తుమ్ గద్దార్ హో (నీవు రాజద్రోహివి) అంటూ బెత్తంతో విపరీతంగా కొట్టాడు. 'తొలి నేరం కాబట్టి క్షమిస్తున్నాను. మళ్లీ జరిగితే బహిష్కరిస్తా'ను అని ఉర్దూలో బెదిరించాడు.

1940లో నిజాం నవాబు జారీ చేసిన ఒక ఫర్మానా ప్రకారం విద్యార్థులందరూ విధిగా చుడీదార్, పైజమా, నీలం లేక నలుపు షేర్వాణీ, కుచ్చుటోపీ ధరించాలి. ఇది పూర్తిగా ముస్లిం వేషం. దీనిని వ్యతిరేకించాలని రంగాచారి నిర్ణయించుకున్నారు. ఈ విషయం బయటకు పొక్కనీయరాదని, ప్రచారం చేయరాదని తోటి విద్యార్థులకు చెప్పారు. గుంటి మల్లన్న గుడిలో ఓసారి, నరసింహస్వామి గట్టు మీద ఒకసారి సమావేశాలు అయ్యాయి. చివరకు సమ్మె చేయాలని నిర్ణయించారు. చుడీదార్, పైజమా, షేర్వాణీ సరే గాని కుచ్చుటోపీ బదులు వేరే టోపీ అనుమతించే దాకా ఉద్యమం చేయాలనుకున్నారు. సమ్మె తేదీ కూడా నిర్ణయించారు. తెల్లవారితే సమ్మె అనగా ఆ రాత్రి ఈ విషయాలన్నీ బ్లాక్ బోర్డు మీద రాసి పెట్టారు. సమ్మె రోజు దూరదూరంగా నుంచొని చూస్తున్నారు. ఒకరిద్దరు తప్ప స్కూలుకు ఎవరూ రాలేదు. క్లాసులు ఖాళీ. గంటలు మాత్రం కొడుతున్నారు. సదర్, ముద్రిసులు గడగడ లాడారు సర్కారు ఏమంటుందోనని. సాయంత్రం మామిళ్లగూడెంలోని క్రీడా ప్రాంగణంలో మరొక సమావేశం జరిగింది. అలా మూడు రోజులు సమ్మె జరిగింది. మూడు రోజులు సమావేశాలు జరిగాయి. ఊరంతా ఉడికి పోయింది. అందరి నోట సమ్మె తప్ప వేరే మాట లేదు. నాలుగో నాడు స్కూలు ముందు బ్లాక్ బోర్డు మీద విద్యార్థుల కోరిక మన్నించినట్లు రాసి, హెడ్ మాస్టరు సంతకం చేసి ఉంది. గాంధీ టోపీ తప్ప ఏ టోపీ అయినా పెట్టుకోవచ్చు అని ఉంది. ఆ బ్లాక్ బోర్డుపై నోటీసు చూశాక విద్యార్థుల ఆనందానికి అంతు లేదు. ఆ సాయంకాలం సభ జరిగింది. సమ్మె ముగిసినట్లు ప్రకటించారు. దీంతో రంగాచారి హీరో అయి పోయారు.

మరుసటి రోజు నుంచి పాఠశాల కళకళ లాడింది. తరగతులు నడిచాయి. వారం రోజుల తర్వాత ఒకనాడు హెడ్ మాస్టర్ రంగాచారిని పిలిచి ఒక కాగితం ఇచ్చాడు. అది తనను స్కూలు నుండి తొలగించినట్లు తెలిపే కాగితం. హెడ్ మాస్టర్ ఆయనకు గద్దారీ కీ సజా (రాజద్రోహపు శిక్ష) వేశాడు. దీంతో రంగాచారి స్కూలు విద్యార్థులు తనకు సాయంగా వస్తారని, తన కోసం సమ్మె చేస్తారని ఆశించారు. కాని టీచర్ల పట్ల భయంతో విద్యార్థులు ఎవరూ రాలేదు. వాళ్ల నాన్న కూడా ఆగ్రహించి 'నువ్వు రాజద్రోహివి. నా ఇంట్లో స్థానం లేదు.' అని దభాల్న తలుపులు వేశారు. ఏడ్చుకుంటూ ఓ శ్మశానంలో కూర్చున్న రంగాచారిని లింగయ్య అనే ఓ హమాలి దగ్గరికి తీసుకున్నాడు. ★



# బాల జాగృతి

## తెలుసుకుందాం

## సోమేశ్వరస్వామి ఆలయం - భద్రాద్రి కొత్తగూడెం



దక్షిణ కాశీగా వెలుగొందుతున్న ఈ ఆలయం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం కేంద్రంలో ఉంది. దీనిని 360 ఏళ్ల క్రితం తేరాల వంశస్తుడు సోమశేఖర గుప్త నిర్మించాడు. ఇక్కడి శివలింగం భూమిలో వెలసినందున స్వయంభువుగా కొలుస్తున్నారు. ఈ ఆలయానికి తూర్పున ఉన్న ఎదుళ్ల వాగు కాశీలో మాదిరిగా ఉత్తరం నుండి దక్షిణం వైపునకు ప్రవహిస్తోంది. కార్తికమాసంలో భక్తులు ఇక్కడ పుణ్యస్నానాలు ఆచరిస్తారు. మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

## కథ | బావిలో దాచిన డబ్బు!



వెంకటయ్య ధనికుడేగాని పరమలోభి. ఒకరోజు ఆయన తీర్థయాత్రలకు వెళుతూ ఇంటి బాధ్యతను కొడుకు శీనయ్య మీద పెట్టాడు.

ఆ ఇంటికి బావి లేదు. ఊరబావి నుంచి నీళ్లు తెచ్చుకోవాలి.

కొడుకు బావి తవ్వించుకుందామని ఎన్నిసార్లు చెప్పినా 'చూద్దాం లే!' అని వెంకటయ్య వాయిదా వేస్తూ వచ్చాడు. ఎందుకంటే అతనికి ఖర్చు పెట్టడం ఇష్టం ఉండేది కాదు.

తండ్రి వచ్చేలోగా బావి తవ్వించి, మంచిపేరు సంపాదిద్దామని శీనయ్య అనుకున్నాడు. తమ పెరట్లో బావి తవ్వించసాగాడు.

రెండడుగుల లోతున ఒక ఇనప్పెట్టె దొరికింది. దాని నిండా డబ్బూ, బంగారు నగలూ ఉన్నాయి.

అవి ఎక్కడివో శీనయ్యకు అర్థంకాలేదు.

'బాబూ అవి మీ పూర్వీకులవి అయి ఉంటాయి. ధర్మాత్ములు! ఆ డబ్బు మాబోటి

## పద్యము

**చేయకుము కాని కార్యము**
**పాయకుము మతిన్ శుభం; బవని భోజనమున్**
**జేయకుము రిపు గృహంబునఁ**
**గూయకు మొరుమనసు నొచ్చుఁ గూఁత**
**కుమారా!**

**భావం :** ఓ కుమారా! సాధ్యం కాని పనిని చేయుటకు ప్రయత్నించవద్దు, మంచిదానిని వదలవద్దు. పగవాని ఇంట భుజించవద్దు. ఇతరులకు నొప్పి కలుగునట్లు మాట్లాడవద్దు.

## సూక్తిరత్నం

**ధర్మో రక్షతి రక్షితః**

**ధర్మ ఏవ హతో హన్తి ధర్మోరక్షతి రక్షితః**
**తస్మాద్ధర్మో న హన్తవ్యః మానో ధర్మో హతోవధీత్'**

**భావం :** మనం ధర్మాన్ని నశింపచేస్తే అది మనలను నాశనం చేస్తుంది. ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనలను కాపాడుతుంది. ధర్మ నాశనం ద్వారా తమను తాము నశింప చేసుకోవాలని ఎవ్వరూ అనుకోరు కదా!

## జత పరచండి


ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| కాకినాడ | కొయ్యబొమ్మలు |
| బందర్ | పూతరేకులు |
| నిర్మల్ | ఇత్తడి వస్తువులు |
| పెంబర్తి | లడ్డు |
| ఆత్రేయపురం | కాజా |

జవాబులు : కాకినాడ–కాజా; బందర్–లడ్డు; నిర్మల్–కొయ్యబొమ్మలు; పెంబర్తి–ఇత్తడి వస్తువులు; ఆత్రేయపురం–పూతరేకులు.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### నబకృష్ణ చౌదరి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త. ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రిగానూ పనిచేశారు. నబకృష్ణ నవంబర్ 23, 1901న జగత్ సింగ్‌పూర్ జిల్లా ఖేరసా గ్రామంలో జన్మించారు. కళాశాల విద్యను విడిచిపెట్టి తోటి విద్యార్థులు నిత్యానంద కనుంగో, లోకనాథ్ పట్నాయక్, జాదుమణి మంగరాజ్, హరేకృష్ణ మహతాబ్‌లతో కలిసి సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. శాసనోల్లంఘన ఉద్యమం, ఉప్పుసత్యాగ్రహంలోనూ చురుగ్గా పాల్గొని అనేకసార్లు జైలు శిక్షలు కూడా అనుభవించారు. జూన్ 24, 1984న తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. పసుపుపంట ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో ఎన్నో స్థానంలో ఉంది?
2. ఇటీవల సౌత్ ఆఫ్రికా వేదికగా జరిగిన 2023-అండర్ 19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ విజేత ఎవరు?
3. జాతీయ విజ్ఞాన దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?

జవాబులు : 1. ప్రథమ; 2. ఇంగ్లండ్; 3. ఫిబ్రవరి 28.



పేదవాళ్లకు పంచేసి పుణ్యం సంపాదించుకోండి" అన్నారు కూలీలు.

అనుకోకుండా దొరికిన డబ్బు! పైగా శీనయ్య ధర్మబుద్ధి గలవాడు. అందుచేత డబ్బూ, బంగారమూ పేదవాళ్లకు పంచేశాడు.

వెంకటయ్య తిరిగి వచ్చి బావిని చూసి కంగుతిన్నాడు. తాను పాతిన ఇనప్పెట్టె ఏమైందని కొడుకుని అడిగాడు.

శీనయ్య జరిగిందంతా చెప్పాడు. లోభి ప్రాణం కడబట్టినట్టైంది.

తాను అక్కడ డబ్బు దాచిన విషయం కనీసం తన భార్య, కుమారుడికైనా చెపితే బాగుండేదని బాధ పడ్డాడు. ★

## మెదడుకు మేత

అందరినీ పైకి తీసుకెళ్తుంది.. అది మాత్రం కిందే ఉంటుంది?

జవాబు : నిచ్చెన

## మంచిమాట

స్నేహం చేయడానికి ఒకటికి పదిసార్లు ఆలోచించాలి.. ఆ స్నేహాన్ని వదులుకోవాల్సి వస్తే వందసార్లు ఆలోచించాలి..



# వారఫలాలు

13-19 ఫిబ్రవరి 2023




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

కష్టసాధ్యమైనా ఇచ్చినమాటను నిలుపుకుంటారు. బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ఆలోచనలు అంతగా కలసిరావు. మీ ప్రమేయం లేకుండానే కుటుంబ సభ్యులు నిర్ణయాలు తీసుకుంటారు. నిరుద్యోగులకు శ్రమ. ఉద్యోగులకు పని ఒత్తిడులు పెరుగుతాయి. రాజకీయవర్గాలకు నిరాశాజనకంగా ఉంటుంది. 5,16 తేదీల్లో ఖర్చులు అధికం. పంచాక్షరి పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొన్ని కార్యక్రమాలు నెమ్మదించినా ఎట్టకేలకు పూర్తి కాగలవు. మీలోని దాతృత్వాన్ని అందరూ గుర్తిస్తారు. నిర్మాణయత్నాలు కలసివస్తాయి. ముఖ్య సమావేశాలలో పాల్గొంటారు. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు సమకూరి ఉత్సాహంగా సాగుతారు. ఉద్యోగులకు పరిస్థితులు అనుకూలిస్తాయి. కళారంగం వారి ఆశలు ఫలిస్తాయి పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. క్రీడాకారులు, వైద్యుల యత్నాలు ముందుకు సాగవు.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కొన్ని సమస్యలను చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. ఎంతటి వారినైనా మీదారికి తెచ్చుకుంటారు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారుల విస్తరణలో ఆటంకాలు అధిగమిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి దక్కవచ్చు. పారిశ్రామికవర్గాలకు మరింత ఉత్సాహం. ఆరోగ్యభంగం. గణేశ్ సోత్రం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆదాయం మునుపటి కంటే మెరుగుపడుతుంది. కొత్త వ్యక్తుల పరిచయం. చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేస్తారు. ఆత్మీయులతో ఆనందాన్ని పంచుకుంటారు. వివాహ,ఉద్యోగయత్నాలు కలసి వస్తాయి. స్థిరాస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. సోదరులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. క్రీడాకారులు, రచయితలకు అన్నింటా విజయం. 13,14 తేదీల్లో అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. గణేశాష్టకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

అనుకున్న కార్యక్రమాలు సకాలంలోనే పూర్తి చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మనస్పర్థలు తొలగి ఆప్తులు దగ్గరవు తారు. వాహనాలు, భూములు కొంటారు. విద్యార్థులు మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతారు. రాజకీయ వర్గాలకు కొత్త పదవులుదక్కుతాయి. క్రీడాకారులు, వ్యవసాయదారుల కృషి ఫలిస్తుంది. 16,17 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక ఆందోళన. విష్ణుధ్యానం చేయండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

నెమ్మదించినా కార్యక్రమాలు పూర్తవుతాయి. ఆలోచనలు అమలు చేస్తారు. చిరకాల స్వప్నం నెరవేరుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కుతాయి. ఆధ్యాత్మికకార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు మరింత లాభిస్తాయి. కళారంగంవారికి నూతన అవకాశాలు. శాస్త్రవేత్తలు, వైద్యులకు మరింత అనుకూలం. 18,19 తేదీల్లో బంధువులతో తగాదాలు. చోరభయం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఆశించిన రాబడి దక్కి అవసరాలు తీరతాయి. ఆప్తులు, శ్రేయోభిలాషుల నుంచి సహాయసహకారాలు అందుతాయి. కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. ప్రముఖుల నుంచి ఆహ్వానాలు. కొత్త ఇంటి నిర్మాణ యత్నాలు అనుకూలిస్తాయి. పారిశ్రామికవేత్తలకు నూతనోత్సాహం. 17,18 తేదీల్లో బంధువులతో విభేదాలు. మనోవేదన. ఆదిత్య హృదయం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆదాయం క్రమేపీ మెరుగుపడుతుంది. సన్నిహితులు, కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు. ఆస్తివ్యవహారాలలో ఒప్పందాలు చేసు కుంటారు. ఆరోగ్యం కొంత మెరుగుపడుతుంది. ఇంటి నిర్మాణాలు చేపడతారు. వ్యాపారులకు క్రమేపీ లాభిస్తాయి. ఉద్యోగులకు ఆశించిన హోదాలు దక్కవచ్చు. 13,14 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఒప్పందాలు వాయిదా. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

కొత్త వ్యక్తులు పరిచయం. బంధువుల నుంచి శుభవార్తలు వింటారు. విలువైన వస్తువులు కొనుగోలు. విద్యార్థులకు విజయవంతమైన కాలం. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. తీర్థ యాత్రలు చేస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు కార్య రూపం దాలుస్తాయి. ఉద్యోగులకు పనిభారం కొంత తగ్గే సూచనలు. 15,16 తేదీలలో వ్యయప్రయాసలు. అనారోగ్యం. కనకధార స్తోత్రం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఏ కార్యక్రమమైనా పూర్తి చేసే వరకూ విశ్రమించరు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. భూముల వివాదాలు కొలిక్కి వస్తాయి. సన్నిహితులతో ముఖ్యవిషయాలు చర్చిస్తారు. చాక చక్యంగా వ్యవహరించి కొన్ని విజయాలు సాధిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. రాజకీయవేత్తలకు ప్రయత్నాలు సఫలం. 16,17 తేదీల్లో మానసిక ఆందోళన. ఆస్తి వివాదాలు. నృసింహస్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

అనుకున్న ఆదాయం లభించి ముందుకు సాగుతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. తెలివిగా వ్యవహరించి కొన్ని వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం మరింత మెరుగుపడే అవకాశం. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు మరింత లాభిస్తాయి.రాజకీయ వేత్తలకు కొత్త ఆశలు చిగురిస్తాయి. రచయితలు, పరిశోధకులకు కీలక సమాచారం. దేవీస్తుతి మంచిది.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

అనుకున్న ఆదాయం సమకూరుతుంది. రెట్టించిన ఉత్సాహంతో కార్యక్రమాలు చక్కదిద్దుతారు. విద్యార్థులకు ఆశించిన అవకాశాలు లభిస్తాయి. నేర్పుగా కొన్ని సమస్యల నుంచి గట్టెక్కుతారు. సోదరులతో ఆస్తుల విషయంలో ఒక అంగీకారానికి వస్తారు. వ్యాపారుల శ్రమ కొలిక్కి వస్తుంది. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. పారిశ్రామికవేత్తలకు విశేష యోగవంతంగా ఉంటుంది. రుణాలు చేస్తారు. హనుమాన్ చాలీసా పఠించండి. ★

# పదరసం-403

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | 2 | | 3 | ✠ | 4 | 5 | | 6 |
| 7 | ✠ | | ✠ | | ✠ | ✠ | | ✠ | |
| 8 | | ✠ | 9 | | | 10 | ✠ | 11 | |
| | ✠ | 12 | ✠ | | ✠ | 13 | | ✠ | |
| 14 | 15 | | ✠ | ✠ | ✠ | | ✠ | 16 | ✠ |
| ✠ | 17 | | | ✠ | 18 | | ✠ | 19 | 20 |
| 21 | ✠ | | ✠ | ✠ | ✠ | 22 | | ✠ | |
| 23 | | ✠ | 24 | | 25 | ✠ | ✠ | 26 | |
| | ✠ | 27 | ✠ | ✠ | | ✠ | 28 | ✠ | |
| 29 | | | | ✠ | 30 | | | | ✠ |

**పదరసం – 403**

పేరు : ..........................................................................

చిరునామా:..........................................................................

..........................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

## ఆధారాలు

**అడ్డం**

1. శ్రీశైల క్షేత్ర మహాపర్వం (4)
4. సరిగ (4)
8. బిచ్చము (2)
9. స్నేహితురాలు (4)
11. పావురం దీనికి చిహ్నం (2)
13. మజ్జిగ చిలికేది (2)
14. మన్మథుడు (3)
17. నేర్పరి (3)
18. సముద్ర రవాణా సాధనం (2)
19. వేణి (2)
22. ఆడ తాబేలు (2)
23. నృత్యము (2)
24. శివసతి (3)
26. నఖము (2)
29. తమిళనాట సుబ్రహ్మణేశ్వరుడు (4)
30. పుర్రె- శివుని భిక్షాపాత్ర (4)

**నిలువు :**

2. బలహీనుడు, బక్కవాడు (2)
3. ముక్కంటి అనే! (4)
5. బ్రహ్మది సృష్టి మరి శివునిది? (2)
6. శివలింగంపై అభిషేక పాత్ర (4)
7. శివునికి ప్రీతిపాత్రమైనది (4)
10. పార్టీలో విభేదాలు తలెత్తడాన్ని సూచించే పదం
12. వస్త్రములు, దుస్తులు (4)
15. తమలపాకులకు ఈ పట్టణం ప్రసిద్ధి (2)
16. ఓ జానపద వాద్యం (2)
20. శివుని వాద్యపరికరం (4)
21. శివపార్వతుల ఆవాసము (4)
25. బొట్టు
27. శివుని తలపై పార్వతి సవతి!?
28. సమయము.

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

**సమాధానాలను** పైగడులను పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 ఫిబ్రవరి 27 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 399 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 వ | శ్రీ | 2 క | ✠ | 3 సా | క్షి | ✠ | 4 జా | గృ | 5 తి |
| తా | ✠ | 6 ర | న | ము | ✠ | 7 పా | గా | ✠ | ర్య |
| కం | ✠ | వా | ✠ | 8 ద్ర | 9 వ | ము | ✠ | ✠ | క్మ |
| ✠ | 10 రే | లం | 11 గి | ✠ | ధు | ✠ | 12 బం | 13 టీ | ✠ |
| 14 మూ | క | ✠ | 15 రి | 16 జ్ఞా | వా | 17 లా | ✠ | 18 పం | 19 ది |
| 20 ర | ణ | 21 ము | ✠ | మం | ✠ | వా | ✠ | ✠ | వి |
| ✠ | 22 ము | న | 23 గ | ✠ | ✠ | ✠ | 24 పాం | 25 శు | ✠ |
| 26 త | ✠ | 27 క | రి | ✠ | 28 రే | 29 డు | ✠ | 30 భం | 31 గి |
| 32 వ | 33 తి | ✠ | 34 క | 35 వి | ✠ | 36 మూ | 37 పి | ✠ | డు |
| 38 ము | ల | హ | ✠ | 39 రి | క్క | ✠ | 40 మ | డు | గు |

**విజేతలు:** మత్స్యరాజ విజయలక్ష్మి, కుసుమ నర్సింహ్మ, ఎం.పి.ఎన్.విఠల్, బి. ఇందుశేఖర్, పులికంటి రాజేశ్వర రావు, ఎ.ప్రదీప్‌కుమార్, సి.రాజేశ్వరి, కె.సత్యనారాయణ, గట్టుపలి హేమ, గండ్లూరు అభిరామ్, కె.వి.ఎస్.ఎన్.గణేశ్ – హైదరాబాద్. రామలింగాచారి, యాదగిరిగుట్ట, డా. ధన్వంతరి, మచిలీపట్నం, జి.యశోదాప్రీతి, ఒంగోలు, యస్.రాజు, కర్నూల్, ఆర్.అంజనీదేవి, విజయవాడ, టి.సుబ్రహ్మణ్యం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, పి.సీతామహాలక్ష్మి, తిరుపతి, కొపులూరు శ్రీనివాస్, నెల్లూరు, వారణాసి సరస్వతి, కాకినాడ, రాయవరపు శేశ, పిఠాపురం, వి.భాస్కరయ్య- చెన్నై, కె.ఎన్.స్వామి- భువనేశ్వర్.

**బహుమతి పొందిన విజేత : నాగుల రాజేందర్, ఇందూరు**

అరుణ

# గృహిణి మనోభావాలు గుర్తించాలని చెప్పే




**ఇటీవలి తెలుగు చిత్రాలలో హాస్యపాత్రలు పోషించి నటుడిగా చక్కని గుర్తింపు తెచ్చుకున్నాడు సుహాస్. దీనికి ముందు షార్ట్ ఫిల్మ్స్‌లోనూ నటించిన అనుభవం ఉంది. అక్కడి స్నేహితుల సహకారంతో మరో మెట్టు ఎక్కాలనే ప్రయత్నం సుహాస్ గత కొంతకాలంగా చేస్తున్నాడు. అందులో భాగంగానే 'కలర్ ఫోటో', 'ఫ్యామిలీ డ్రామా' వంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలు చేశాడు. గత యేడాది వచ్చిన 'హిట్-2'లో ప్రతినాయకుడిగా నటించాడు. 'అల్లరి' నరేశ్ వంటి వాళ్లు సీరియస్ మూవీస్ వైపు అడుగులు వేస్తున్న తరుణంలో హాస్యచిత్రాల కథానాయకుల కొరత కొంత మనకు ఏర్పడింది. దానిని ఓ మేరకు సుహాస్ భర్తీ చేయగలడనే నమ్మకాన్ని అతని తాజా చిత్రం 'రైటర్ పద్మభూషణ్' కలిగించింది. విశేషం ఏమంటే కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా మధ్యతరగతి మగువల మనోభావాలను గుర్తించి, గౌరవించాలనే విన్నపాన్ని ఈ సినిమా ద్వారా దర్శక, నిర్మాతలు చేశారు.**

కథ వివరాల్లోకి వెళితే, బెజవాడకు చెందిన పద్మభూషణ్ (సుహాస్)కు రచయిత కావాలనే కోరిక బలంగా ఉంటుంది. పెద్ద పెద్ద రచయితల పక్కన తన ఫోటోను పెట్టుకుని మురిసిపోతుంటాడు. అంతేకాదు, ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా 'తొలి అడుగు' పేరుతో ఓ పుస్తకాన్ని అప్పు చేసి మరీ పబ్లిష్ చేసేస్తాడు. కానీ దానిని కొనే నాథుడే ఉండడు. ఓ వైపు ఆ పుస్తకాన్ని జనంలోకి పంపటం కోసం నానా తంటాలు పడుతూనే, చేసిన అప్పుపై వడ్డీ కట్టడం కోసం అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా పనిచేస్తుంటాడు. అలాంటి పద్మభూషణ్ జీవితంలోకి చాలా కాలం తర్వాత అతని మావయ్య (గోపరాజు రమణ) ఎంట్రీ ఇస్తాడు. మంచి రచయితగా గుర్తింపు పొందుతున్న అతన్ని అల్లుడుగా చేసుకుంటానని చెబుతాడు. కూతురు సారిక (టీనా శిల్పరాజ్)తో నిశ్చితార్థం జరిగే రోజుకు ఓ నవల రాయాలని కోరతాడు. అతని బ్లాగ్‌లోని సీరియల్ బాగుందని అభినందిస్తాడు. కొత్త నవల గురించి తెగ పొగిడేస్తాడు. ఇదంతా పద్మభూషణ్‌ను అయోమయానికి గురిచేస్తుంది. అసలేం జరిగిందని ఆరా తీస్తే.. తన పేరుతోనే ఎవరో నవల రాశారని, బ్లాగ్‌ను కూడా నిర్వహిస్తున్నారని బోధపడుతుంది. ఆ ఘోస్ట్ రైటర్ కారణంగా రాబోయే రోజుల్లో తాను ఇబ్బందులు పడటం ఖాయమని తెలిసి, అతని కోసం అన్వేషణ ప్రారంభిస్తాడు. మరి పద్మభూషణ్ ప్రయత్నం ఫలించిందా? అతని పేరుతో రచనలు చేస్తున్న వ్యక్తి ఎవరు? అతని కారణంగా ఇతని ప్రేమకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడ్డాయి? వాటిని ఎలా అధిగమించాడు? అనేది మిగతా కథ.

'రైటర్ పద్మభూషణ్' సినిమా ప్రారంభం బాగుంది. రచనలు చేసినంత తేలికగా వాటిని పుస్తకాలుగా వేసుకుని, అమ్ముకోలేమన్నది అందరికీ తెలిసిందే. అందువల్ల పద్మభూషణ్ ఇక్కట్లను చూస్తుంటే రచయితలు తమని తాము తెరమీద చూసుకున్నట్టే అనిపిస్తుంది. కానీ కొన్ని సన్నివేశాలు మాత్రం అతిగా, సినిమాటిక్‌గా ఉన్నాయి. అలానే ప్రేమగోల కూడా యువతను ఆకట్టుకోవడానికి పెట్టినట్టుగా ఉంది. కాకపోతే, మోతాదుకు మించకుండా ఆ సన్నివేశాలను చిత్రీకరించారు. ప్రథమార్ధం రచయితల కష్టాలను చూపించిన దర్శకుడు ద్వితీయార్థంలో ఘోస్ట్ రైటర్ మిస్టరీని ఛేదించే అంశాన్ని ఎంచుకోవడం బాగుంది. అక్కడ నుండి కథ రకరకాల మలుపులు తిరుగుతుంది. కానీ ఒకానొక దశకు చేరుకునే సరికీ ఆ ఘోస్ట్ రైటర్ ఎవరై ఉంటారో ప్రేక్షకుడికి అర్థమైపోతుంది. అయినా కూడా దానిని క్లయిమాక్స్‌లో రివీల్ చేసిన తీరు బాగుంది.

మన ఇంట్లోని మహిళల మనోభావాలను మనం ఏ మేరకు గుర్తిస్తున్నాం? గౌరవిస్తున్నాం? అనే ప్రశ్న ప్రతిఒక్కరి మదిలో కలిగేలా దర్శకుడు చేశాడు. అయితే ఇక్కడ రెండు విషయాలు గమనించాలి. ఒకటి గృహిణి అనే స్థానం చాలా గొప్పది, గౌరవప్రదమైనది. దానిని తక్కువ చేయాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. ఒక మహిళ ఆఫీస్‌కు వెళ్లి ఉద్యోగం చేయడం కంటే కూడా గృహిణిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడమనేది చాలా కఠినమైనది. కుటుంబ సభ్యులను కలుపుకుంటూ ముందుకు సాగడం అనేది సామాన్య విషయం కాదు. రెండవది.. సాధారణ గృహిణిగా మసలే మగువల మనసులోని కోరికలను గుర్తించి, వారు ఏ రంగంలోకి అడుగుపెట్టాలని అనుకుంటున్నారో గ్రహించి, ప్రోత్సహించడం! ముందుతరంలో ఆ రకమైన ప్రోత్సాహం కొంత కొరవడి ఉండొచ్చు కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కాబట్టి ఈ సినిమా క్లయిమాక్స్‌లో దర్శకుడు మహిళల పట్ల చూపించే ఉదారతను ఎక్కువమంది ఓన్ చేసుకునే ఛాన్స్ లేదు. అయితే ఇలా కూడా కొన్ని సందర్భాలలో జరుగుతోంది అని మాత్రం అనుకుంటారు. ఏదేమైనా దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ తాను చెప్పాలనుకున్న అంశాన్ని సున్నితంగా, హృదయానికి హత్తుకునేలా చెప్పాడు. అందుకు అభినందించాలి. గత యేడాది 'మేజర్' చిత్రాన్ని నిర్మించిన చాయ్ బిస్కెట్ సంస్థ అధినేతలు శరత్‌చంద్ర, అనురాగ్ రెడ్డితో కలిసి లహరి ఆడియోస్‌కు చెందిన మనోహర్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

సుహాస్ నటుడిగా ఈ మూవీతో మరో మెట్టు ఎక్కాడు. తొలి చిత్రమే అయినా టీనా శిల్పరాజ్ చక్కగా నటించింది. హీరో తల్లి పాత్రలో రోహిణి చక్కగా ఒదిగిపోయింది. తండ్రిగా ఆశిష్ విద్యార్థి, మామగా గోపరాజు రమణ, లైబ్రేరియన్‌గా అశోక్ కుమార్ నటించారు. మరో కీలక పాత్రను గౌరి ప్రియ చేసింది. సాంకేతిక నిపుణుల పనితనం కూడా చెప్పుకోదగ్గది. ఒకవేళ థియేటర్‌లో ఈ సినిమాను మిస్ అయినా, ఓటీటీలో వచ్చినప్పుడు తప్పక చూడండి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్




బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బీజేపీ అధ్యక్షులు
జె. రామకృష్ణ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్
ఎస్.రాజు
బీజేపీ దళిత మోర్చా మహంకాళి
సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు
రాష్ట్ర ప్రజలకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
మహాశివరాత్రి
శుభాకాంక్షలు
శ్రీమతి బి.రజని
ఎమ్.ఏ. (పొలిటికల్ సైన్స్) ఎం.బి.ఏ. (హెచ్.ఆర్.)
బీజేపీ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ మాజీ సభ్యురాలు
బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షురాలు, కంటోన్మెంట్ అసెంబ్లీ,
వార్డ్ 5, ప్లాట్ నెం.18, రవి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026


From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 17



# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.200/-





వెల : ₹.200/-




వెల : ₹.390/-




వెల : ₹.300/-




వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.250/-





వెల : ₹.250/-





వెల : ₹.599/-





వెల : ₹.695/-




వెల :₹.799/-




వెల : ₹.799/-




వెల : ₹.549/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244